Crime News

# ది క్రైమ్ న్యూస్

తెలుగు దినపత్రిక

ఆదివారం, మే 17, 2026 | సంపుటి - 20 | సంచిక 239 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## బండి భగీరథ్‌పై లుకౌట్ నోటీసులు

### బండి సంజయ్ నివాసాల్లో సోదాలు

### ఐదు బృందాలు ముమ్మర గాలింపు



హైదరాబాద్ : బండి భగీరథ్ పై పేట్ బషీరాబాద్ పోలీసులు లుక్ ఔట్ నోటీసులు జారీ చేశారు. హైదరాబాద్‌లోని బండి సంజయ్ నివాసంలో తనిఖీలు చేపట్టిన సైబరాబాద్ పోలీసులు.. ఢిల్లీ, కరీంనగర్, హైదరాబాద్‌లో పోలీస్ బృందాలుగా గాలింపు కొనసాగిస్తున్నారు. అతని కోసం 5 బృందాలు గాలిస్తున్నాయని 2లో



### నెదర్లాండ్స్ పర్యనటలో
## ప్రధాని మోడీ

**మోడీకి ప్రవాసభారతీయులు ఘన స్వాగతం**

**సెమి కండక్టర్ల విషయలంఓ భారత్ దూసుకెళ్తోందని వెల్లడి**

**యూనికార్న్ సంస్థలు వందకు చేరాయని ప్రకటన**


**మన సంస్కృతీసంప్రదాయాలు చిరస్మరణీయమని కితాబు**

న్యూఢిల్లీ : సెమికండక్టర్ల విషయంలో భారత్ కీలక ముందడుగు వేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారతదేశం అభివృద్ధిలో దూసుకెళ్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో ఉందని చెప్పారు. దేశంలో ప్రస్తుతం నెలకు 20 బిలియన్ డాలర్ల డిజిటల్ ట్రాన్సాక్షన్లు జరుగుతున్నాయని తెలిపారు. భారత్‌లో ఒకప్పుడు కేవలం 4 యూనికార్న్ సంస్థలే ఉండేవని.. ప్రస్తుతం అవి 100కు చేరాయన్నారు. సెమికండక్టర్ల అంశంలోనూ భారత్ ముందడుగు వేసిందని.. ఆ దిశగా పనులు కూడా జరుగుతున్నాయని పేర్కొన్నారు. 2లో

### ఉగ్రవాదులను ఉసికొల్పితే
## అంతే సంగతులు

### భూమ్మీద ప్రపంచ పటంలో పాక్ ఉండదు

### పాక్‌ను నేరుగా హెచ్చరించిన ఆర్మీ చీఫ్ ద్వివేదీ



న్యూఢిల్లీ : ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తూ భారత్‌పై దాడులు కొనసాగిస్తే ప్రపంచపటంలో పాకిస్థాన్ అస్తిత్వమే ప్రమాదంలో పడుతుందని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది హెచ్చరించారు. తరువాయి 2లో

## తైవాన్‌పై మాట మార్చిన ట్రంప్

**చైనా పర్యటన తరవాత వైఖరిలో మార్పు**



వాషింగ్టన్ : తైవాన్ అంశంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. అది తమకు కష్టమైన సమస్యేనని వెల్లడించారు. భౌగోళికంగా ఆ ప్రాంతం తమకు చాలా దూరంలో ఉందని వ్యాఖ్యానించారు. తైవాన్ అంశం క్లిష్టమైన సమస్యే. తరువాయి 2లో

### పెట్రో ధరల పెంపు..
# ప్రజలనెత్తినపిడుగు

### ఈ నిర్ణయంతో అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం

### ధరల పెంపు దారుణం అంటూ ఎక్స్‌లో సిఎం రేవంత్ పోస్ట్



హైదరాబాద్ : పెట్రో ధరల పెంపు వల్ల నిత్యావసరాల ధరలు పెరిగి సామాన్యుల పాలిట పిడుగుపాటు అవుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై స్పందించారు. నరేంద్ర మోదీ సారథ్యం లోని కేంద్ర ప్రభుత్వం తాజాగా తీసుకున్న పెట్రోల్, డీజిల్ ధరల పెంపు నిర్ణయం ఏ మాత్రం సమర్థనీయం కాదని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం చూపుతుందని తెలిపారు. మోదీ ప్రభుత్వ అసమర్థ పాలన, అనాలోచిత విధానాల కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైందని సీఎం విమర్శించారు. ఆత్మనిర్భర్ కేవలం ఓట్లు రాల్చే నినాదమే తప్ప.. ఫలితాలు తెచ్చిన పాలసీ కాదన్నది తేలిపోయిందని సీఎం అన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు దెబ్బతిన్నాయని... యువత ఉపాధికి గ్యారెంటీ లేని పరిస్థితి దాపురించిందని వ్యాఖ్యానించారు. రైతుల ఆదాయాలు రెట్టింపు చేస్తామన్న 2లో



### దేశ వ్యాప్తంగా
## సర్ పక్రియ

**ఇంటింటికి వెళ్లి బిఎల్‌వోల పరిశీలన**

**సీఈవో సుదర్శన్ రెడ్డి వెల్లడి**

హైదరాబాద్ : దేశ వ్యాప్తంగా సర్ పక్రియ ప్రారంభ మైందని.. తెలంగాణలో జూన్ 25 నుంచి ఈ పక్రియ మొదలవుతుందని సీఈవో సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఇంటింటికీ వెళ్లి బీఎల్‌వో లు ప్రత్యేక సర్వే చేస్తారని అన్నారు. ప్రతి ఓటరుకూ ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తారని.. ప్రతి ఇంటినీ కనీసం తరువాయి 2లో

### ధర్మేంద్ర ప్రధాన్‌ను
# తొలగించండి

### నీట్ పేపర్ లీక్ వ్యవహారం

### మోడీని డిమాండ్ చేసిన రాహుల్



న్యూఢిల్లీ : సంచలనం సృష్టించిన 'నీట్' ప్రశ్నాపత్రం లీక్‌కు సంబంధించి కేంద్రంపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ శనివారంనాడు విమర్శలు కొనసాగించారు. తక్షణం కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. ప్రశ్నాపత్రాల లీకేజీతో 22 లక్షల మంది నీట్ విద్యార్థులు నష్టపోయారని, అయినప్పటికీ ప్రధాని దీనిపై పెదవి విప్పడం లేదని విమర్శించారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను తక్షణం తొలగిస్తారా? స్వయంగా ప్రధానమంత్రే ఇందుకు బాధ్యత వహిస్తారా? అని ప్రశ్నించారు. 'మోదీ జీ... ధర్మేంద్ర ప్రధాన్‌ను ఇప్పుడే తొలగించండి' అని ఆ ట్వీట్‌లో రాహుల్ పేర్కొన్నారు. వైద్యకళాశాలల్లో అడ్మిషన్ల కోసం మే 3న నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ-కమ్-ఎంట్రన్స్ పరీక్షలో అవకతవకలు 2లో

### మహిళల ఆర్థిక స్వావలంబనకు
# తోడ్పాటు




**నమ్మకమైన బ్యాంక్‌గా స్త్రీనిధి ఎదగాలి**

**మంత్రి సీతక్క సూచన**

హైదరాబాద్ : ఉద్యోగులు హక్కులతో పాటు విధులు కూడా గుర్తుంచుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. స్త్రీనిధి సంస్థను అందరం కాపాడుకోవాలన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు స్త్రీనిధి తోడ్పాటు అందిస్తోందని వెల్లడించారు. మైక్రో ఫైనాన్స్ బాధల నుంచి మహిళలకు విముక్తి కోసం స్త్రీనిధి ఏర్పాటయిందని తెలిపారు. ఇప్పటివరకు రూ.24 వేల కోట్ల రుణాలు పంపిణీ చేసిన స్త్రీనిధి అని చెప్పారు. 32 లక్షల మహిళలకు రుణాలు అందించిందని స్పష్టం చేశారు. తెలంగాణ మహిళలకు నమ్మకమైన బ్యాంక్‌గా స్త్రీనిధి ఎదగాలన్నారు. ఇతర రాష్ట్రాలు కూడా తెలంగాణ స్త్రీనిధి మోడల్‌ను అనుసరిస్తున్నాయని.. మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడుతున్న స్త్రీ నిధి 2లో




## పేదరికం లేని సమాజామే లక్ష్యం

### స్వచ్ఛత మన జీవితోల భాగం కావాలి

### ఎక్కువమంది పిల్లలే మనకు సంపద

### స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

శ్రీకాకుళం : పేదరికం లేని సమాజం చూడాలనేదే తన కోరిక అని సీఎం చంద్రబాబు అన్నారు. సమాజం మారితే స్వచ్ఛాంధ్ర సాకారమవుతుందని చెప్పారు. శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు.. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తలసరి ఆదాయం పెంచాలనేది తన ప్రధాన లక్ష్యమన్నారు. సంపద సృష్టించి పేదవాళ్లకు పంచాలి. ఆర్థిక అసమానతలు తగ్గించాలి. ప్రభుత్వానికి మంచిపేరు వచ్చిందంటే అది అధికారుల వల్లే వస్తుంది. స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్రతో స్వచ్ఛత వైపు అడుగులు వేస్తున్నాం. స్వచ్ఛమైన ఆలోచనలు చేయాలి. అదే మనకు మంచి చేస్తుంది. అలవాట్లు మారాలి.. తద్వారా సమాజం మారుతుంది. గత 16 నెలలుగా స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర నిర్వహిస్తున్నాం. వ్యర్థాల నుంచి కరెంట్ ఉత్పత్తి చేస్తున్నాం. ఒకప్పుడు నా పాదయాత్రల సమయంలో చెత్తే ఎక్కువ కనిపించేది. చెత్త నుంచి సంపద సృష్టించడానికి పార్కులు ఏర్పాటు చేశాం. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలి. గత 23 నెలల్లో రాష్ట్రానికి రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలతో మన పిల్లలకు 24 లక్షల ఉద్యోగాలు వస్తాయి. విశాఖకు గూగుల్ తీసుకొచ్చాం. పరిశ్రమలతో ఉత్తరాంధ్రకే తరువాయి 2లో

## కాకినాడ జిల్లాలో ఘోర ప్రమాదం

**రోడ్డు దాటుతున్న కూలీలపై దూసుకెళ్లిన టిప్పర్**

**ప్రమాదంలో నలుగురు మహిళా కూలీల దుర్మరణం**

**ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన డిప్యూటి సిఎం**

కాకినాడ : జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కోవూరు బ్రిడ్జి వద్ద శనివారం జరిగిన ఒక ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు ఉపాధి హామీ కూలీలు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. రోడ్డు దాటుతున్న కూలీలను.. టిప్పర్ లారీ బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం సంభవించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉపాధి హామీ పనుల నిమిత్తం కూలీలు రోడ్డు దాటుతున్నారు. అదే సమయంలో వేగంగా దూసుకొచ్చిన ఓ టిప్పర్ లారీ తరువాయి 2లో

## ప్లాస్టిక్ వాడకంతో అనర్థాలు

### ప్రజలు ప్లాస్టిక్‌కు దూరంగా ఉండాలి

### స్వాచ్ఛాంధ్ర కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం,మే16 : ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కంకణం కట్టుకున్నారని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. శనివారం మచిలీపట్నం రైతు బజార్ ప్రాంగణంలో జరిగిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని పక్కా ప్రణాళికతో నిర్వహించా లన్నారు. గ్రామ వార్డు, సచివాలయాల వారీగా ప్రతినెల మూడో శనివారం ఈ కార్యక్రమం తప్పనిసరిగా నిర్వహిం చాలని అధికారులను ఆదేశించారు.

# బండి భగీరథ్‌పై లుకౌట్ నోటీసులు

తెలిపిన పోలీసులు వెల్లడించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. పోక్సో కేసులో భగీరథ్‌కు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. దీంతో భగీరథ్‌ను పోలీసులు అరెస్ట్ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. బాలిక స్టేట్‌మెంట్ ఇప్పటికే పోలీసులు రికార్డు చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు మేజిస్ట్రేట్ ఎదుట బాధితురాలి స్టేట్‌మెంట్‌ను మరోసారి రికార్డు చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం భగీరథ్ పరారీలో ఉన్నట్టు పోలీసులు తెలిపారు. భగీరథ్‌పై పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో మే 8న పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. బాలిక ఫిర్యాదు మేరకు నమోదైన ఈ కేసులో లైంగిక వేధింపుల ఆరోపణలు ఉన్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు. ఈ కేసులో విచారణ నిమిత్తం రావాల్సిందిగా భగీరథ్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. అయితే పోలీసుల విచారణకు భగీరథ్ గైర్హాజరయ్యారు. అతని ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉందని, పరారీలో ఉన్నట్టు పోలీసులు తెలిపారు. భగీరథ్ కోసం పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు.

## పేదరికం లేని సమాజామే లక్ష్యం

వలసలు రావాలని చంద్రబాబు అన్నారు. ఒకప్పుడు కుటుంబ నియంత్రణ పాటించాలని చెప్పాం. పిల్లలే సంపద అని ఇవాళ చెబుతున్నా.మూడో బిడ్డ పుట్టిన వెంటనే రూ.30 వేలు ఇస్తాం. నాలుగో బిడ్డ పుడితే.. రూ.40 వేలు ఇస్తాం. పిల్లలు భారమనుకోకూడదు.. వాళ్లే సంపద అని గుర్తించాలి. తల్లికి వందనం కింద రూ.15 వేలు అందిస్తున్నాం. భగవంతుడు కరుణిస్తే.. ఈ మొత్తాన్ని పెంచుతాం అని అన్నారు. గత ఐదేళ్లు గొడ్డలి పార్టీ చేసిన అరాచకం చూశాం. ప్రజల ఆస్తులన్నీ మార్చేసి గందరగోళం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల భూముల జోలికి ఎవరూ రాకుండా చర్యలు చేపట్టాం. భూ తగాదాలు లేకుండా చేసే బాధ్యత కూటమి ప్రభుత్వానిది.

# కాకినాడ జిల్లాలో ఘోర ప్రమాదం

వారిపైకి దూసుకెళ్లింది. లారీ వేగాన్ని నియంత్రించలేకపోవడంతోనే ఈ ఘోర ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. చనిపోయిన కూలీలు.. సత్యవతి, కృష్ణమ్మ, చిట్టెమ్మ, అన్నవరంగా గుర్తించారు. వీరంతా స్థానిక చీడిగ ప్రాంతానికి చెందినవారని పోలీసులు తెలిపారు. క్షతగాత్రులను అత్యవసర చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (ఉఉఉ)కి తరలించారు. వీరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనతో మృతుల గ్రామాల్లో విషాద ఛాయలు అలముకున్నాయి. రోడ్డు ప్రమాదంపై రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి పొంగూరు నారాయణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పొట్టకూటి కోసం పనులకు వెళ్తున్న నలుగురు మహిళా కూలీలు ఈ ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందడం అత్యంత బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు మంత్రి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రమాద ఘటనపై సమాచారం అందిన వెంటనే మంత్రి నారాయణ స్థానిక అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి ఎలాంటి లోటు రాకుండా, తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా యంత్రాంగాన్ని, వైద్య అధికారులను ఆయన ఆదేశించారు. ప్రభుత్వం వారికి అన్ని విధాలా అండగా ఉంటుందని మంత్రి నారాయణ భరోసా ఇచ్చారు. ఘోర రోడ్డు ప్రమాదంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో నలుగురు మహిళా ఉపాధి హామీ శ్రామికులు మృతి చెందడం బాధాకరమని అన్నారు. చీడిగ గ్రామానికి చెందిన ఆరుగురు మహిళా శ్రామికులు రోడ్డు దాటుతుండగా టిప్పర్ ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్టు అధికారులు చెప్పారని డిప్యూటీ సీఎం తెలిపారు. పని ప్రదేశంలో ఇలాంటి విషాదకర ఘటన జరగడం తీవ్రంగా కలచివేసిందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కాకినాడ జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించినట్లు వెల్లడించారు. బాధితులు పూర్తిగా కోలుకునే వరకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని చెప్పారు. మృతి చెందిన శ్రామికుల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం పెంచిన పరిహారం రూ.4 లక్షలను త్వరితగతిన అందజేస్తామని తెలిపారు. లాగే రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.2 లక్షల సహాయంతో పాటు పీఎం సురక్ష యోజన, పీఎం జీవన్ జ్యోతి యోజన కింద లభించే బీమా మొత్తాన్ని కూడా అందిస్తామని పేర్కొన్నారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా రహదారుల పక్కన జరుగుతున్న ఉపాధి పనుల వద్ద భద్రతా చర్యలు కట్టుదిట్టం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా జాతీయ రహదారులు, బైపాస్ రోడ్లు, ట్రాఫిక్ అధికంగా ఉండే ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి వాహనాల వేగ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచించారు.

# బెంగాల్లో ఇక చట్టబద్ధమైన పాలన

### పోలీస్ సంక్షేమ బోర్డు రద్దు చేస్తున్నట్లు ప్రకటన

### బెంగాల్ సిఎం సువేందు అధికారి వెల్లడి

కోల్‌కతా,మే16 : పశ్చిమబెంగాల్ ను గత పాలకుల ఇష్టానుసారం పాలించే వారని , ఇప్పుడు ఆ స్థానే చట్టబద్ధ పాలనను రాష్ట్రంలో తీసుసు వచ్చామని ముఖ్యమంత్రి సువేందు అధికారి అన్నారు. సీఎంగా పగ్గాలు చేపట్టిన తర్వాత దక్షిణ 24 పరగణాల జిల్లాలోని డైమండ్ హార్బర్‌లో తొలిసారి పోలీస్ అడ్మినిస్ట్రేషన్ మీటింగ్‌లో శనివారంనాడు ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ సంక్షేమ బోర్డును రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. పోలీసు సంక్షేమ బోర్డు ఒక రాజకీయ పార్టీకి 'బ్రాంచ్ ఆర్గనైజేషన్'గా మారినందునే దీనిని రద్దు చేస్తున్నామని తెలిపారు. 'ఒక మంచి ఉద్దేశంతో పోలీసు సంక్షేమ బోర్డు ఏర్పాటయింది. అయితే చివరికి అది పార్టీ అనుబంధ సంస్థగా మారిపోయింది. అది పోలీసు సంక్షేమానికి ఉపయోగపడిందా లేదా అనేది నాకు తెలియదు. కానీ, అక్రమపద్ధతిలో ఉద్యోగాల ఎక్స్‌టెన్స్‌కు మార్గంగా మారింది. కొందరు వ్యక్తిగతంగా లబ్ధిపొందారు. అందుకే ఆ బోర్డును ఇవాళ రద్దుచేస్తున్నాం' అని సువేందు చెప్పారు. పోలీసు సంస్కరణలకు అవసరమైన కొత్త విధివిధానాలను మూడు నెలల్లో రూపొందించేందుకు చీఫ్ సెక్రటరీ సారథ్యంలో అత్యున్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. పోలీసులు వేధింపులకు పాల్పడితే సాధారణ పౌరుడు సైతం పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయవచ్చని, చట్టం అందరికీ సమానమని సువేందు అన్నారు. ఈ-రిక్షాలు, ఆటోరిక్షా డ్రైవర్లు, హాకర్ల నుంచి ఒక వర్గం పోలీసులు కానీ, స్థానిక గ్రూపులు కానీ డబ్బులు వసూలు చేస్తుంటే ఎలాంటి పరిస్థితుల్లోనూ సహించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. సుంకాల పేరుతో సొమ్ములు వసూలు చేయడం కానీ, రోడ్లపై వాహనాలు నిలిపివేయడం కానీ చేస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఇదే సమయంలో విధి నిర్వహణలో ఉన్న పోలీసు సిబ్బంది రక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని చెప్పారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఉన్న పోలీసు అధికారులపై దాడులు జరిగితే సహించేది లేదని, ఇందుకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వ ఆస్తుల విధ్వంసానికి ఎవరు పాల్పడినా వారి వ్యక్తిగత సేవింగ్స్‌ను నష్టపరిహారాన్ని చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# పెట్రో ధరల పెంపు.. ప్రజల నెత్తిన పిడుగు

హామీ ఒట్టి మాటగా మిగిలిందన్నారు. గత పదేళ్లుగా రూపాయి విలువ పతనమవుతూ వస్తోందని... ఇప్పుడు ఆ పతనం పరాకాష్ఠకు చేరిందని అన్నారు.ఈ పరిస్థితుల్లో ఇరాన్ - ఇజ్రాయిల్ యుద్ధాన్ని సాకుగా చూపి పెట్రోల్, డీజిల్ రేట్లను పెంచడం సామాన్యుల నడ్డి విరచడమే అంటూ విరుచుకుపడ్డారు. ప్రపంచంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపామని ఘనంగా ప్రకటించుకుంటున్న మోదీ ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఎలా సమర్థించుకుంటుందని రేవంత్ ప్రశ్నించారు. ఇటీవల జరిగిన నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంత ఎన్నికలకు ముందు మోదీ ప్రభుత్వం 'పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచం' అని పదే పదే ప్రకటించిందని గుర్తుచేశారు. ఫలితాలు వచ్చి పది రోజులు కూడా గడవకముందే రూ.3 కు పైగా ధరలు పెంచడం ప్రజల నమ్మకాన్ని వంచించడమే అని అన్నారు. కేవలం ఓట్ల కోసం, ఎన్నికల్లో విజయం కోసం మోదీ అబద్ధాలు చెబుతారని ప్రజలు భావిస్తున్నారని... ఇది విశ్వాస ఘాతుకం అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ రేవంత్ రెడ్డి ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## ఉగ్రవాదులను ఉసికొల్పితే అంతే సంగతులు

భౌగోళికంగా ఉండాలా లేక చరిత్రలో కలిసిపోవాలా అనేది పాకిస్థాన్ తేల్చుకోవాలని వార్నింగ్ ఇచ్చారు.భారత్‌పై దాడులు చేసే ఉగ్రవాద సంస్థలకు మద్దతు ఇవ్వడం ఆపాలని ఆయన పాక్‌ను హెచ్చరించారు. దేశ భద్రత విషయంలో భారత్ ఎలాంటి రాజీకీ వెళ్లదని, అవసరమైతే కఠిన చర్యలు తీసుకునేందుకు భారత సైన్యం సిద్ధంగా ఉందని ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు. ఉగ్రవాదులను, వారి మద్దతుదారులను భారత్ ఒకే విధంగా పరిగణిస్తుందని, అందరిపై కఠిన చర్యలు తీసుకుంటుందని పునరుద్ఘాటించారు. అలాగే గతేడాది పహల్గాం దాడికి ప్రతిస్పందనగా నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్' గురించి కూడా ద్వివేది మాట్లాడారు. పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాల ఉనికిని 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ప్రపంచానికి తెలియజేశాం. ఉగ్ర స్థావరాలకు సంబంధించిన ఆధారాలు అందజేశాం. పాకిస్థాన్ ఇప్పటికైనా తన తీరు మార్చుకోవాలి. ఆపరేషన్ సిందూర్ రెండో వెర్షన్ మరింత తీవ్ర స్థాయిలో ఉంటుంది. భారత ప్రభుత్వం ఎప్పుడూ దేశ పౌరుల రక్షణ, శ్రేయస్సు విషయంలో రాజీ పడదు. తన మార్గంలో ఎవరైనా అడ్డంకులు సృష్టిస్తే దీటుగా స్పందిస్తుంది' అని ద్వివేది తేల్చి చెప్పారు. ఒకవేళ పాకిస్థాన్ ఉగ్రవాదులను పోషించి, వాళ్లను ఇండియా మీదకు ఉసి గొల్పుతే, అప్పుడు ఆ దేశం ఈ భూమ్మీద ఉండాలా లేదా అన్న అంశాన్ని వాళ్లే నిర్ణయించు కోవాల్సి ఉంటుందన్నారు. చరిత్రలో ఆ దేశానికి స్థానం ఉండాలంటే ఉగ్రవాదులను పెంచి పోషించరాదన్నారు. మానేక్‌షా సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఒకవేళ ఆపరేషన్ సింధూర్ చేపట్టడానికి దారి తీసిన పరిస్థితులు మళ్లీ వస్తే ఏం చేస్తారని ఆయన్ను ప్రశ్నించారు. జనరల్ ద్వివేది తన వ్యాఖ్యల్లో పాకిస్తాన్‌కు నేరుగా వార్నింగ్ ఇచ్చారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఇండియా నిలుస్తుందన్నారు. గత ఏడాది మే 7వ తేదీన పాక్‌పై ఆపరేషన్ సింధూర్ చేపట్టిన విషయం తెలిసిందే. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్న ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశారు. ఆ తర్వాత పాక్ దాడులు చేసినా.. ఇండియా వాటిని తిప్పికొట్టింది. సుమారు 88 గంటల పాటు రెండు దేశాలు యుద్ధం కొనసాగించాయి. మే 10వ తేదీ రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ జరిగింది.

# నెదర్లాండ్స్ పర్యనటలో ప్రధాని మోడీ

నెదర్లాండ్స్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ.. ది హేగ్ నగరంలో ప్రవాస భారతీయులను కలిశారు. వారితో మాటామంతీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐలపై ప్రశంసలు కురిపించారు. లక్ష్యాలను అధిగమించి వారు పని చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రధానికి ఘనస్వాగతం లభించింది. ప్రవాస భారతీయులతో కరచాలనం, మాటామంతీ నిర్వహించారు. నెదర్లాండ్స్ నాయకత్వంతో ఎప్పుడు మాట్లాడినా ప్రవాస భారతీయులను ఎంతో ప్రశంసించేవారని ప్రధాని గుర్తు చేసుకున్నారు. హేగ్ నగరం భారతీయ స్నేహానికి సజీవ చిహ్నంగా మారిందన్నారు. కాలం మారినా.. భారతీయ సంస్కృతి మారలేదని కొనియాడారు. ఈ సందర్భంగా ఈయూ దేశాలనుద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. డిజిటల్ చెల్లింపుల్లో భారత్ అగ్రస్థానంలో ఉంది. నెలకు 20 బిలియన్ డాలర్ల విలువైన డిజిటల్ చెల్లింపులు జరుగుతున్నాయి. భారత్‌లో ఒకప్పుడు కేవలం 4 యూనికార్న్ సంస్థలే ఉండేవి. ఇప్పుడు 100కిపైగా ఉన్నాయి. భారత్‌లో సెమీ కండక్టర్ ప్లాంట్ల పనులు జరుగుతున్నాయి. మేడిన్ ఇండియా చిప్‌లు తయారవుతున్నాయి. ఏఐ సమ్మిట్, జీ20 సమావేశాలను విజయవంతంగా నిర్వహించగలిగాం. భారత్‌లో 90 కోట్ల మంది ఓటర్లుగా నమోదయ్యారు. 2024 లోక్ సభ ఎన్నికల్లో 64 కోట్ల మంది ఓటు వేశారు. ఈయూ దేశాల జనాభా మొత్తం కలిపినా 64 కోట్ల మంది కూడా లేరని మోదీ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. 'ఇంతటి ప్రేమ, ఉత్సాహాన్ని చూసి నెదర్లాండ్స్‌లో ఉన్నానన్న సంగతి ఒక్క క్షణం మర్చిపోయాను. భారతదేశంలోనే ఓ ఉత్సవానికి హాజరైనట్లు అనిపించింది. భారత స్నేహానికి ది హేగ్ సజీవ చిహ్నంగా మారిందని అనిపిస్తోంది. నేను నెదర్లాండ్స్ నాయకత్వంతో మాట్లాడిన ప్రతిసారీ వారు ప్రవాస భారతీయులను ప్రశంసిస్తూనే ఉంటారు. నెదర్లాండ్స్ సమాజానికి, ఆర్థిక వ్యవస్థకు మీరు చేసిన సేవకు ప్రతి భారతీయుడు గర్వపడుతున్నాడు. మీ పూర్వీకులు ఇక్కడికి వచ్చినప్పుడు ఎన్నో విషయాలను వదిలేశారు. కానీ కొన్ని విషయాలు ఎల్లప్పుడూ వారితోనే ఉండిపోయాయి. భారతదేశ మట్టి పరిమళం, పండుగల జ్ఞాపకాలు, భక్తి గీతాల రాగాలు, పూర్వీకులు అందించిన విలువలు వారితోనే ఉన్నాయి. కాలక్రమేణా ఎన్నో సంస్కృతులు కనుమరుగయ్యా యనే వాస్తవానికి మానవ చరిత్రే సాక్ష్యం. కానీ భారతదేశ విభిన్న సంస్కృతి ఇప్పటికీ మన ప్రజల హృదయాల్లో బలంగా ఉంది. తరాలు మారాయి, దేశాలు మారాయి, పరిసరాలు మారాయి, కానీ కుటుంబ విలువలు, మనం ఒక సమూహానికి చెందినవారమనే భావన ఎన్నడూ మారలేదు. సరిగ్గా 12 ఏళ్ల క్రితం ఇదే రోజున, 2014 మే 16న లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. దశాబ్దాల తర్వాత భారతదేశంలో సంపూర్ణ మెజారిటీతో స్థిరమైన ప్రభుత్వం ఏర్పడింది. అప్పటి నుంచి కోట్లాది మంది భారతీయుల నమ్మకం నన్ను ఆగనివ్వదు, అలసిపోనివ్వదు' అని చెప్పుకొచ్చారు.

# ప్లాస్టిక్ వాడకంతో అనర్థాలు

ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే అనర్ధాలను, ప్రజలకు జరిగే నష్టాలను వివరించాలని.. దీనిపై సమగ్ర అవగాహనతో ముందుకు వెళ్లాలని అధికారులకు మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు. రాష్ట్రంలో ఆర్టీసీ బస్సుల ప్రైవేటీకరణ ప్రస్తుత పరిస్థితుల్లో తప్పనిసరి అని ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు అన్నారు. ప్రభుత్వం ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలుకు సబ్సిడీ ఇస్తున్నప్పటికీ.. ఒక్కో బస్సు ధర సుమారు రూ.1.60 కోట్ల నుంచి రూ. 1.70 కోట్ల వరకు ఉందన్నారు. ?ఇంత పెద్ద మొత్తంలో నిధులు వెచ్చించి బస్సులను కొనుగోలు చేయడం ప్రస్తుతానికి ఆర్టీసీకి, ప్రభుత్వానికి సాధ్యం కాని పనిగా చెప్పుకొచ్చారు. దీనికి బదులుగా బస్సులను ప్రైవేట్ ఆపరేటర్లకు అప్పగిస్తే.. వారే పెట్టుబడులు పెట్టి బస్సులను నడుపుతారన్నారు. దీనివల్ల ఆర్టీసీపై అదనపు ఆర్థిక భారం తగ్గుతుందని తెలిపారు. ఃూష్ట్రంలో సుమారు 10 వేల బస్సులు నడుస్తున్నాయని ఆర్టీసీ ఛైర్మన్ తెలిపారు. వాటన్నింటి స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులను తీసుకురావాలంటే దాదాపు రూ.15 వేల కోట్లు అవసరమని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం వల్ల ఆర్టీసీపై ఇప్పటికే ఆర్థిక భారం పెరిగిందన్నారు. ప్రయాణికులకు ఛార్జీలు పెంచే ఆలోచన ఏదీ లేదని స్పష్టం చేశారు. డీజిల్ బస్సులతో పోలిస్తే ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణ ఖర్చు చాలా తక్కువన్నారు. ఎలక్ట్రిక్ బస్సుల వల్ల పర్యావరణ కాలుష్యం తగ్గడమే కాకుండా, నిర్వహణ వ్యయం తగ్గి.. ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే అవకాశం ఉంటుందని అన్నారు. రాబోయే రెండు నెలల్లో ఈ ఎలక్ట్రికల్ బస్సులు అందుబాటులోకి వస్తాయని కొనకళ్ల నారాయణ పేర్కొన్నారు.

# బంగారం ధరల్లో పతనం

### పదిగ్రాములపై రూ.980ల మేర తగ్గిన ధర

### రూపాయి మారకం కనిష్టానికి చేరిక

న్యూఢిల్లీ : భారత్‌లో శనివారం కూడా బంగారం, వెండి ధరల్లో పతనం కనిపించింది. అంతర్జాతీయ అనిశ్చితులకు తోడు యూఎస్ డెట్ సెక్యూరిటీలపై రాబడులు పెరగడం, డాలర్ బలపడుతున్న నేపథ్యంలో దేశంలో బంగారం, వెండి ధరలు మరోసారి తగ్గాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, శనివారం ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర శుక్రవారంతో పోలిస్తే రూ.980ల మేర తగ్గి రూ.1,56,930కు పడిపోయింది. 22 క్యారెట్ల ఆర్నమెంటల్ పసిడి ధర కూడా రూ.900ల మేర తగ్గి రూ.1,43,850కు చేరుకుంది. నగరంలో కిలో వెండి ధర రూ.15 వేల మేర తగ్గి రూ.2.9 లక్షలకు దిగింది. దేశవ్యాప్తంగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర సగటున రూ.950 మేర తగ్గింది. వెండి ధరలో రూ.10 వేల మేర కోత పడింది. చెన్నైలో ప్రస్తుతం 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,60,910కు చేరుకుంది. 22 క్యారెట్ల గోల్డ్ రూ.1,47,500 వద్ద ట్రేడవుతోంది. న్యూఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,57,080గా, 22 క్యారెట్ల పసిడి ధర రూ.1,44,000గా ఉంది. ముంబైలో 10 గ్రాముల పసిడి ధర రూ.1,56,930కు చేరుకోగా 22 క్యారెట్ల వెండి ధర 1,43,850కు చేరింది. దేశంలోని అన్ని ప్రధాన నగరాల్లో కిలో వెండి ధర రూ.3 లక్షల మార్కు దిగువకు చేరుకుంది. చెన్నైలో గరిష్ఠంగా కిలో వెండి రూ.2.9 లక్షల వద్ద ట్రేడవుతోంది. ఇదిలావుంటే భారత కరెన్సీ సరికొత్త జీవితకాల కనిష్ఠ స్థాయికి పతనమైంది. ఫారెక్స్ ట్రేడింగ్‌లో డాలర్‌తో రూపాయి మారకం విలువ శుక్రవారం ఒక దశలో 50 పైసలు క్షీణించి రూ.96.14కు చేరుకుంది. డాలర్-రూపీ ఎక్స్ఛేంజ్ రేటు రూ.96 మార్క్‌ను దాటడం ఇదే తొలిసారి. అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలతోపాటు అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు మళ్లీ పెరగడం, డాలర్ బలోపేతం, దేశీయంగా ధరలు మరింత ఎగబాకవచ్చన్న ఆందోళనలు ఇందుకు ప్రధాన కారణమయ్యాయి. అయితే, ఆర్‌బీఐ జోక్యంతో రూపాయి మళ్లీ కాస్త కోలుకుంది. దాంతో డాలర్‌తో మారకం రేటు 17 పైసల నష్టంతో రూ.95.81 వద్ద ముగిసింది. ఇది కనిష్ఠ ముగింపు స్థాయి కూడా. గురువారం సెషన్‌లో డాలర్‌తో రూపీ మారకం రేటు 2 పైసలు లాభపడి రూ.95.64 వద్ద క్లోజైంది. అంతర్జాతీయంగా ఆరు ప్రధాన కరెన్సీలతో పోలిస్తే డాలర్ ఇండెక్స్ 0.34 శాతం పెరిగి 99.15 స్థాయిలో ట్రేడైంది. బ్రెంట్ ముడి చమురు బ్యారల్ ధర ఒక దశ లో 3.14 శాతం పెరిగి 109.04 డాలర్లకు చేరుకుంది. 6 రోజుల్లో 2 శాతం డౌన్: గడిచిన 6 ట్రేడింగ్ సెషన్లలో డాలర్‌తో రూపాయి మారకం విలువ దాదాపు 2 శాతం క్షీణించింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 6 శాతానికి పైగా పతనమైంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, దాంతో చమురు ధరలు 100 డాలర్ల పైకి ఎగబాకడం, మన ఈక్విటీ మార్కెట్ నుంచి విదేశీ సంస్థాగత పెట్టుబడుల నిరవధిక ఉపసంహరణ, ద్రవ్యోల్బణ భయాలు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ) ప్రవాహం తగ్గడం వంటి అంశాలు మన కరెన్సీపై ఒత్తిడి పెంచాయని ఫారెక్స్ వర్గాలు పేర్కొన్నాయి. కాగా రూపాయిపై ఒత్తిడి కొనసాగనుందని మిరే అసెట్ షేర్‌ఖాన్ రీసెర్చ్ అనలిస్ట్ అనూజ్ చౌదరి అన్నారు. ముమ్మందు సెషన్లలో డాలర్-రూపీ ఎక్స్ఛేంజ్ రేటు రూ.95.60-96.20 శ్రేణిలో కదలాడవచ్చన్నారు.

# నాకూ ఓ మంత్రి పదవి ఇవ్వండి

### రాహుల్‌ను కోరిని పరిగి ఎమ్మెల్యే

న్యూఢిల్లీ,మే16 : లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీని కలిసినట్లు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ కేబినెట్‌లో తనకు అవకాశం కల్పించాలని కోరినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ మేరకు రాహుల్ గాంధీకి వినతిపత్రం అందించినట్లు పేర్కొన్నారు. తెలంగాణ కేబినెట్‌లో మూడు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయని.. రంగారెడ్డి జిల్లా నుంచి ప్రాతినిధ్యం లేదని రామ్మోహన్ రెడ్డి చెప్పారు. గతంలో రంగారెడ్డి జిల్లాకు ముగ్గురు నుంచి ఆరుగురు మంత్రులు ఉండేవారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. డీలిమిటేషన్‌లో భాగంగా జిల్లాలో 44 అసెంబ్లీ నియోజకవర్గాలు, 8 పార్లమెంట్ స్థానాలకు పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ కారణంగానే తాను మంత్రి పదవి ఆశిస్తున్నట్లు చెప్పారు.

## తైవాన్‌పై మాట మార్చిన ట్రంప్

ఈ ద్వీపం.. చైనాకు కేవలం 95 కిలోమీటర్ల దూరంలో ఉండగా, అమెరికాకు మాత్రం 15 వేల కి.మీ.కు పైగా దూరంలో ఉంది.సుదూర ప్రాంతం కారణంగా మేం వేగంగా స్పందించడం కష్టమే. చైనా చాలా శక్తిమంతమైన, పెద్ద దేశం కూడా. ఉద్రిక్తతల విషయంలో చైనా, తైవాన్‌లు సంయమనం పాటించాలి అని ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ ట్రంప్ చెప్పారు. వారి స్వాతంత్ర్య ఆకాంక్షల కోసం అంతదూరం ప్రయాణించి మేం యుద్ధం చేయాలని అనుకోవడం లేదన్నారు. చైనా పర్యటన అనంతరం ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. తైవాన్ సమస్యను సరిగ్గా పరిష్కరించకపోతే.. అమెరికా-చైనా మధ్య ఘర్షణ తలెత్తే ప్రమాదం ఉందని ట్రంప్‌నకు జిన్‌పింగ్ స్పష్టం చేసినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. తైవాన్ జలసంధిలో అంతటా శాంతి, స్థిరత్వాన్ని పరిరక్షించడమే ఇరుదేశాల మధ్య ఉన్న అతిపెద్ద విషయమన్నారు. అమెరికా- చైనాలు భాగస్వామ్య దేశాలుగా ఉండాలే తప్పా... ప్రత్యర్థులుగా కాదని అన్నారు. తైవాన్‌ను తనలో పూర్తిగా విలీనం చేసుకోవాలని చైనా కోరుకుంటోంది. తైవాన్ స్వాతంత్ర్యాన్ని అమెరికా బహిరంగంగా వ్యతిరేకించాలన్నది చైనా వాదన. 'తైవాన్ విషయంలో చైనా ఏకపక్ష చర్యలకు దిగరాదు' అని ఇంతకాలం అమెరికా స్పష్టం చేస్తూ వచ్చింది. దానికి భిన్నంగా ఇప్పుడు ట్రంప్ మాట్లాడుతున్నారు. తైవాన్‌కు ఆయుధాలు విక్రయించాలా, వద్దా అనే అంశంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెప్పడమూ ఆయన వైఖరిలో మార్పును వెల్లడిస్తోంది.

# ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించండి

వెలుగుచూడటంతో దీనిని రద్దు చేశారు. దీంతో దేశంలోని నలుమూలల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. జూన్ 21 తిరిగి పరీక్షలు నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దీనిపై రాహుల్ విమర్శలు గుప్పిస్తూ, నీట్ పరీక్షల కోసం రెండేళ్ల పాటు 22 లక్షల మంది విద్యార్థులు రేయింబవళ్లూ కష్టపడ్డారని, వారి కఠోర శ్రమ బూడిదలో పోసిన పన్నీరయిందని అన్నారు. పరీక్షలకు రెండ్రోజుల ముందే నీట్ పేపర్ వాట్సాప్‌లో డిస్ట్రిబ్యూట్ అయిన విషయం యావద్దేశానికి తెలుసునని చెప్పారు. దీనితో తనకెలాంటి సంబంధం లేదని ధర్మేంద్ర ప్రధాన్ చెబుతున్నారని అన్నారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ, యూనివర్శిటీ అధికారుల కుమ్మక్కు కావడం వల్లే విద్యావ్యవస్థకు తీవ్రనష్టం జరిగిందని ఆరోపించారు. ప్రతిభ ఆధారంగా కాకుండా సైద్ధాంతిక అనుబంధాల ఆధారంగానే వైస్ ఛాన్సలర్ల నియామకాలు జరుగుతున్నాయని అన్నారు. వైస్ ఛాన్సలర్ కావడానికి ఎలాంటి స్జబెక్ట్ నాలెడ్జ్ అవసరం లేదని, ఆర్ఎస్ఎస్‌కు చెందిన వారైతే చాలని, ఈ విషయం యావద్దేశానికి తెలుసునని అన్నారు. ఆర్ఎస్ఎస్ ఐడియాలజీ లేకుంటే ఎప్పటికీ వైస్ ఛాన్సలర్లు కాలేరని అన్నారు. దేశంలో 80 సార్లు పేపర్ లీక్‌లు జరిగాయని, రెండు కోట్ల మంది యువత భవిష్యత్తు నాశనమైందని లెక్కలు చెప్పారు. పేపర్ లీకేజీలకు బాధ్యలపై కఠిన చర్యలు తీసుకోవాలని, ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించాలని మరోసారి డిమాండ్ చేశారు.

# సిబిఎస్ఇ లాంగ్వేజీ విధానంలో మార్పులు

### త్రిభాషా సూత్రం తప్పనిసరి చేస్తూ ఆదేశాలు

### ఎన్‌సీఈఆర్‌టీ విడుదల చేసిన సిలబస్‌కు లోబడి మార్పు

న్యూఢిల్లీ,మే16 : దేశవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ స్కూళ్లలో లాంగ్వేజ్ విధానంలో విప్లవాత్మక మార్పులు రాబోతున్నాయి. రాబోయే 2026 జులై 1 నుంచి 9, 10 తరగతుల విద్యార్థులకు 'మూడు భాషల విధానాన్ని తప్పనిసరి చేస్తూ సీబీఎస్ఈ అధికారికంగా సర్క్యులర్ జారీ చేసింది. జాతీయ విద్యా విధానం, నేషనల్ కరిక్యులం ఫ్రేమ్‌వర్క్ ఫర్ స్కూల్ ఎడ్యుకేషన్ సూచనలకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు బోర్డు వెల్లడించింది. 2026-27 విద్యా సంవత్సరానికి గానూ ఎన్‌సీఈఆర్‌టీ విడుదల చేసిన నూతన సిలబస్‌ను సమీక్షించిన తర్వాతే ఈ మార్పులు చేసినట్లు బోర్డు స్పష్టం చేసింది. ఏప్రిల్‌లోనే విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటికీ.. విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా జులై నుంచి ఒక పరివర్తన ప్రక్రియ ద్వారా దీనిని అమలు చేయనున్నారు. కొత్త నిబంధన ప్రకారం విద్యార్థులు అభ్యసించే మూడు భాషల్లో కనీసం రెండు భాషలు కచ్చితంగా స్థానిక భారతీయ భాషలై ఉండాలి. ఒకవేళ విద్యార్థులు ఫ్రెంచ్, జర్మన్ వంటి విదేశీ భాషలను చదవాలనుకుంటే.. మిగిలిన రెండు భాషలు భారతీయ భాషలైనప్పుడు మాత్రమే దానికి అనుమతి ఉంటుంది. లేదా విదేశీ భాషను 4వ అదనపు భాషగానూ ఎంచుకోవచ్చు. విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకు గానూ ఈ నూతన విధానంలోని మూడో భాషకు 10వ తరగతిలో బోర్డు పరీక్ష ఉండదు. స్కూల్ స్థాయిలోనే ఇంటర్నల్ అసెస్‌మెంట్ ద్వారా దీనికి మార్కులు లేదా గ్రేడులు ఇస్తారు. అయితే ఇందులో పాస్ కావడం మాత్రం తప్పనిసరి. మిడిల్ స్టేజ్(మిడిల్ స్కూల్), సెకండరీ స్టేజ్ చదువుల మధ్య లాంగ్వేజ్ స్కిల్స్, గ్రామర్, రీడింగ్ కాంప్రహెన్షన్ వంటి అంశాలలో 75 నుంచి 80 శాతం వరకు పోలికలు ఉంటాయని బోర్డు పేర్కొంది. అందువల్ల ప్రస్తుతానికి 9వ తరగతి విద్యార్థుల కోసం ఎన్‌సీఈఆర్‌టీ రూపొందించిన 6వ తరగతి స్థాయి పాఠ్య పుస్తకాలనే ఉపయోగించనున్నారు. ఈ పుస్తకాలతో పాటు స్థానిక, రాష్ట్ర స్థాయి సాహిత్యానికి సంబంధించిన కథలు, కవితలను కూడా సిలబస్‌కు అదనంగా చేర్చాలని స్కూళ్లను ఆదేశించింది. దీనికి సంబంధించిన పూర్తి గైడ్‌లైన్స్‌ను 2026 జూన్ 15 నాటికి సీబీఎస్‌ఈ విడుదల చేయనుంది. జులై 1లోపు 19 అధికారిక భారతీయ భాషలకు సంబంధించిన 6వ తరగతి ఖీ3 పాఠ్య పుస్తకాలను బోర్డు అందుబాటులోకి తీసుకురానుంది. తాజా నిర్ణయంతో భారతీయ భాషలను ప్రవేశపెట్టడం వల్ల స్కూళ్లలో అర్హులైన ఉపాధ్యాయుల కొరత ఏర్పడే అవకాశం ఉందని బోర్డు గుర్తించింది. దీని కోసం పాఠశాలలకు కొన్ని కీలకమైన మినహాయింపులు, ప్రత్యామ్నాయ మార్గాలను సూచించింది.

# దేశ వ్యాప్తంగా సర్ పక్రియ

మూడు సార్లు బీఎల్‌వో సందర్శిస్తారని చెప్పారు. కొత్త ఓటర్ల వివరాలను ఫారం-6లో ప్రత్యేకంగా నమోదు చేస్తారన్నారు. వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లోనూ ఎన్యుమరేషన్ అవకాశం ఉందని తెలిపారు. హెల్ప్‌లైన్ 1950తో పాటు కాల్ యువర్ బిలెస్‌వో సదుపాయం కల్పించినట్లు చెప్పారు. ఎన్యుమరేషన్ దశలో ఫారం తప్ప అదనపు పత్రాలు అవసరం లేదని సీఈవో తెలిపారు. ఫారం ఇచ్చిన వారందరి పేర్లు డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో చేర్చుతారని, ఫారం ఇవ్వని ఓటర్ల జాబితా బూత్ వారీగా ప్రదర్శిస్తారని తెలిపారు. డ్రాఫ్ట్ రోల్స్ తర్వాత అభ్యంతరాలను స్వీకరిస్తామని చెప్పారు. పుట్టిన తేదీ ఆధారంగా పత్రాల సమర్పణకు నిబంధనలు వర్తిస్తాయన్నారు. 1987 జూలై 1కు ముందు పుట్టిన వారికి ఒకే పత్రం సరిపోతుందని.. 1987 - 2004 మధ్య పుట్టిన వారికి తల్లిదండ్రుల వివరాలు కూడా తప్పనిసరి అని చెప్పారు. 2004 తర్వాత జన్మించిన వారికి తల్లిదండ్రుల పత్రాలు తప్పనిసరన్నారు. 2002లో రాష్ట్రంలో సర్ చేశారని సీఈవో తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండాలన్నదే ఎస్ఐఆర్ ఉద్దేశమన్నారు. రాష్ట్రంలో 3.45 కోట్ల ఓటర్లు, 35 వేల పోలింగ్ స్టేషన్లు ఉన్నాయన్నారు. పొలిటికల్ పార్టీలకు కూడా దీనిపై సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఎన్యుమరేషన్ తర్వాత డ్రాఫ్ట్ విడుదల చేస్తామని.. అందులో చూసుకొని ఓటర్లు మార్పు, చేర్పులు చేసుకోవచ్చని సీఈవో సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటి సర్వే, జూలై 31న డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా విడుదల ఉంటుందని అన్నారు. జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాల స్వీకరణ ఉంటుంది. అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితా విడుదల విడుదల చేస్తారు.

## విదేశీ పర్యటనలపై పన్ను అంటూ కథనాలు

### ఓ టీవీ ఛానల్ కథనంపై మోడీ స్పందన

### అలాంటిదేమీ లేదంటూ ఎక్స్‌లో పోస్ట్

న్యూఢిల్లీ,మే16 : విదేశీ పర్యటనలపై కూడా కేంద్ర ప్రభుత్వం పన్ను లేదా సర్‌చార్జ్ విధించేందుకు యోచిస్తోందంటూ వచ్చిన వార్తలపై ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. ఆ కథనంలో నిజమనేదే లేదని తేల్చి చెప్పారు. పశ్చిమాసియా ఘర్షణలతో ముడిచమురు ధరలు పెరగడం, రూపాయి మారకం విలువ అంతకంతకూ పతనం అవుతున్న నేపథ్యంలో ఆర్థిక రంగంపై ఒత్తిడి తగ్గించేందుకు ప్రభుత్వం విదేశీ పర్యటనలపై తాత్కాలికంగా పన్ను విధించేందుకు యోచిస్తోందని సీఎన్‌బీసీఒక కథనాన్ని ప్రసారం చేసింది. ఈ కథనంపై ప్రధాని ఘాటుగా స్పందించారు. 'ఇది పూర్తిగా అసత్యం. ఈ కథనంలో వాస్తవమనేదే లేదు. విదేశీ పర్యటనలపై ఆంక్షలు విధించే ప్రశ్నే లేదు. వ్యాపార నిర్వహణ, ప్రజల జీవనాన్ని మరింత సౌకర్యవంతంగా మార్చేందుకు మేము కట్టుబడి ఉన్నాము' అని ప్రధాని ఎక్స్ వేదికగా స్పష్టతనిచ్చారు. ప్రధాని పోస్టు తరువాత ఆ వార్తా ఛానల్ కూడా తన కథనాన్ని ఉపసంహరించుకుంది. తమ కథనంలో కచ్చితత్వం లోపించిందని అంగీకరించింది. ఈ తప్పిదానికి విచారం వ్యక్తం చేస్తున్నామంటూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టింది. దేశంలో ఇంధన రంగంలో గడ్డు పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ప్రధాని శుక్రవారం యూఏఈలో పర్యటించారు. భారత్‌లో వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలకు సంబంధించి యూఏఈతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. దేశీయ ఇంధన రంగ భద్రత, ధరల హెచ్చుతగ్గుల నుంచి రక్షణ దిశగా ఈ ఒప్పందం కుదిరింది.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

### 18నుండి 23వరకు క్రీడా పర్యాటక వారోత్సవాలు

### జిల్లా కలెక్టర్లతో సిఎస్ టెలికాన్ఫరెన్స్

హైదరాబాద్,మే16 : ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 18 తేదీ నుండి 23వ తేదీ వరకు నిర్వహించే యువజన, క్రీడా, పర్యాటక వారోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మే 18 నుండి 23 వ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమాల నిర్వహణపై స్పెషల్ సిఎస్ లు జయేష్ రంజన్, వాణి ప్రసాద్ లతో కలసి శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువతలో క్రీడా స్ఫూర్తి, దేహదారుఢ్యం, సామాజిక చైతన్యం, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకై ఈ కార్యక్రమాలను చేపట్టినట్టు తెలిపారు. అదేవిధంగా పర్యాటక ప్రాంతాలపై ప్రజల్లో పెద్ద ఎత్తున చైతన్యం కల్పించాలని, పర్యాటక ప్రాంతాలను ప్రజలు సందర్శించేలా తగు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రధానంగా స్పోర్ట్స్ కార్యక్రమాలను రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో నిర్వహించాలన్నారు. ప్రతీ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, యువజన సంఘాలను భాగస్వామ్యం చేయాలన్నారు. ఈనెల 18న నిర్వహించే 'ఫిట్- తెలంగాణా థీమ్ తో రాష్ట్ర , జిల్లా కేంద్రాలలో 5ఐ రన్, అదేవిధంగా అన్ని మండల కేంద్రాలలో వ్యాకథాన్, యోగ తదితర కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. తెలంగాణలో పర్యాటక రంగానికి ఉన్న అపారమైన అవకాశాలను ప్రపంచానికి చాటి చెప్పేందుకు ఈ వారోత్సవాలు దోహదపడతాయని, దీనిలో భాగంగా ఈ వారం రోజులు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని అన్ని మ్యూజియంలలో ఉచిత ప్రవేశం కల్పించనున్నట్టు వెల్లడించారు. అదేవిధంగా జిల్లాల్లో కొనసాగుతున్న ధాన్యం కొనుగోళ్లపై కూడా జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోళ్లలో ఎక్కడ జాప్యం లేకుండా, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

# ఐసిసి టెర్రరిస్ట్ అబూ బిలాల్ అల్ మినుకీ హతం

### నైజీరియాతో కలసి అంతమొందించిన అమెరికా

### మోస్ట్‌వాంటెడ్ ఉగ్రవాదిని అంతమొందించినట్లు ట్రంప్ ప్రకటన



వాషింగ్టన్ : ఉగ్రసంస్థ ఐసిస్‌కు చెందిన మరో మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టును మట్టుపెట్టామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ప్రకటించారు. నైజీరియా దళాలతో కలిసి అమెరికా దళాలు ఐసిస్ టెర్రరిస్టు అబూ బిలాల్ అల్ మినుకీని అంతం చేశాయని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఐసిస్ కార్యకలాపాలను పర్యవేక్షించే అతడు సంస్థలో నెం.2 నాయకుడిగా ఉండేవాడని ట్రంప్ చెప్పారు. ఆఫ్రికాలో దాక్కుంటే తనను ఎవరు ఏమీ చేయలేరని అతడు భావించాడని అన్నారు. కానీ అతడి సమాచారం తమకు నిత్యం అందుతూనే ఉందన్న విషయాన్ని మాత్రం పసిగట్టలేకపోయాడని ఎద్దేవా చేశారు. ఆఫ్రికా ప్రజలకు అతడి పీడ విరగడయ్యిందని కూడా ట్రంప్ వ్యాఖ్యానించారు. అతడి ఉగ్రనీడ తొలగిపోయిందని చెప్పారు. అబూ బిలాల్ అంతంతో ఐసిస్ గ్లోబల్ కార్యకలాపాలకు కూడా పెద్ద దెబ్బతగిలిందని చెప్పారు. ఈ మిషన్‌లో అమెరికా దళాలకు సహకరించిన నైజీరియా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అమెరికా, నైజీరియా సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించాయి. అతడి మృతితో ప్రపంచవ్యాప్తంగా ఐసిస్ కార్యకలాపాలు మరింత బలహీనమవుతాయని ట్రూత్‌లో ట్రంప్ పోస్టు పెట్టారు. నా ఆదేశాల మేరకు అమెరికా బలగాలు, నైజీరియా భద్రతా బలగాలు ఐసిస్ అగ్ర కమాండర్ అబు-బిలాల్ అల్-మినూకిని మట్టుబెట్టాయి. ఐసిస్‌లో రెండో అత్యున్నత హోదాలో ఉన్న మినూకి ఆఫ్రికాలో దాక్కోగలనని భావించాడు. కానీ మా గూఢచార వర్గాలు అక్కడా ఉన్నాయనే విషయం తెలుసుకోలేక పోయాడు. ఇక అతడు ఆఫ్రికా ప్రజలను భయభ్రాంతులకు గురిచేయలేడు. అమెరికన్లు లక్ష్యంగా ఆపరేషన్లకు ప్లాన్ చేయడంలో సహకరించలేడు. అమెరికాతో కలిసి పనిచేసిన నైజీరియా ప్రభుత్వానికి థాంక్స్' అని ట్రంప్ రాసుకొచ్చారు. నైజీరియాలో జన్మించిన మినూకి ఇస్లామిక్ స్టేట్ వెస్ట్ ఆఫ్రికా ప్రావిన్స్ సీనియర్ కమాండర్. ఇస్లామిక్ స్టేట్ తరఫున టెర్రర్ సెల్స్‌కు సూచనలు ఇవ్వడం, అంతర్జాతీయ నిధులను దారి మళ్లించడం వంటి కార్యకలాపాల్లో పాల్గొనేవాడు. ఆ ఆరోపణలతో 2023లో అమెరికా అతడిని ఉగ్రవాదిగా గుర్తించింది.

## తన అభిప్రాయాలను వక్రీకకరించిన ఓ వర్గం మీడియా

### బొద్దింక వ్యాఖ్యలపై సుప్రీం సిజెఐ వివరణ

న్యూఢిల్లీ,మే16 : ఎలాంటి ఉద్యోగాలు లభించని, ఏ వృత్తిని చేపట్టని కొందరు యువత బొద్దింకల్లా తయారవుతున్నారని, వ్యవస్థపై దాడి చేస్తున్నారంటూ తాను చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ వివరణ ఇచ్చారు. తన నోటి మాటలను ఒక వర్గం మీడియా వక్రీకరించిందని, దేశంలోని యువతను విమర్శించినట్టుగా తప్పుగా చిత్రీకరించిందని అన్నారు. తాను దేశ యువతను విమర్శించాననడం పూర్తిగా నిరాధారమని అన్నారు.'ఏ మాత్రం హేతుబద్ధత లేని ఒక కేసు శుక్రవారంనాడు విచారణకు వచ్చినప్పుడు నేను వ్యక్తం చేసిన అభిప్రాయాలను ఒక వర్గం మీడియా తప్పుగా ప్రచారం చేసింది. కొందరు బోగస్ డిగ్రీలతో లీగల్ వృత్తిలోకి వస్తున్న వారిని ఉద్దేశించి మాత్రమే నేను విమర్శించాను. అలాంటి వ్యక్తులు మీడియాలోకి, సామాజిక మాధ్యమాల్లోకి, ఇతర నోబెల్ ప్రొపెషనల్‌లో చొరబడుతున్నారు. అలాంటి వారిని పరాన్నజీవులుగా అభివర్ణించారు. అంతే కానీ దేశంలోని యువతను విమర్శించినట్టు మీడియాలో కథనాలు రావడం పూర్తిగా నిరాధారం. ఆ వార్తలు నాకు బాధ కలిగించాయి' అని సీజేఐ సూర్యకాంత్ వివరణ ఇచ్చారు. దేశంలోని యువతను చూసి తాను గర్విస్తుంటానని, అభివృద్ధి చెందిన భారతదేశానికి యువత మూలస్తంభాలని సీజేఐ ప్రశంసించారు. ÷ఖనియర్ అడ్వకేట్ హోదా కోరుతూ ఒక న్యాయవాది వేసిన పిటిషన్ సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి ధర్మాసనం ముందుకు శుక్రవారంనాడు విచారణకు వచ్చిన సందర్భంగా పిటిషనర్‌పై సీజేఐ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే కొంతమంది పరాన్నజీవులు సమాజంలో ఉన్నారని, వారితో మీరు చేతులు కలుపుతారా అని ప్రశ్నించారు. ఫేస్‌బుక్‌లో పిటిషన్ వాడిన భాషను కూడా సీజేఐ ప్రస్తావించారు. ప్రపంచంలో అందరికీ సీనియర్ అడ్వకేట్ హోదా లభించినా, మీకు మాత్రం ఆ అర్హత దక్కదన్నారు. ఢిల్లీ హైకోర్టు మీకు ఆ హోదా ఇచ్చినా, వృత్తిపరమైన ప్రవర్తనచూసి తాము దానిని రద్దు చేస్తామన్నారు. చాలామంది న్యాయవాదుల డిగ్రీల ప్రామాణికతపై తమకు అనుమానాలవు కూడా ఉన్నాయని చెప్పారు. ఈ విషయంలో సీబీఐ విచారణ కోరాలని భావిస్తున్నట్టు చెప్పారు. దీంతో పిటిషనర్ క్షమాపణ చెప్పుకున్నారు. కేసు ఉపసంహరించుకునేందుకు అనుమతించాలని కోరారు. అందుకు న్యాయస్థానం అనుమతించింది.

## జవహర్ నగర్ చోరీ కేసును ఛేదించిన పోలీసులు

### నేపాలీ దంపతులతో పాటు మరొకిరి అరెస్ట్

### నిందితుల నుంచి నగదు, బంగారం స్వాధీనం

### వివరాలు వెల్లడించిన డిసిపి సుమతి

హైదరాబాద్,మే16 : సికింద్రాబాద్‌లోని జవహర్‌నగర్‌లో జరిగిన చోరీ కేసును పోలీసులు ఛేదించారు. వృద్ధ దంపతులను కట్టేసి ఇంట్లో చోరీ చేసిన నేపాలీ ముఠాలో కీలక నిందితులను అరెస్ట్ చేశారు. ఈ నెల 12న జరిగిన చోరీలో నేపాలీ దంపతులు మమత, రమేశ్‌తోపాటు సబీనాను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి బంగారం, వెండి, నగదును స్వాధీనం చేసుకున్నారు. 8 మంది నేపాలీ ముఠా సభ్యులు చోరీ చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసు వివరాలను మల్కాజ్‌గిరి సీపీ సుమతి మీడియాకు వెల్లడించారు. ఈ చోరీ కేసును 250కి పైగా సీసీటీవీ ఫుటేజీలను విశ్లేషించడంతో లభించిన క్లూస్ ఆధారంగా 72 గంటల్లో ఈ కేసును ఛేదించినట్లు మల్కాజ్‌గిరి సీపీ సుమతి వెల్లడించారు. పక్కా ఎ÷-లాన్‌తో ఇంట్లోకి ప్రవేశించి చోరీకి తెగబడిన ఈ ముఠాలో నలుగురిని అరెస్టు చేశామని, మిగతా వారి కోసం గాలిస్తున్నట్లు చెప్పారు. మీనా అలియాస్ మమత పుట్టిన రోజు వేడుకల కోసం మిగతా వారు వచ్చారని యజమానులను నమ్మించి.. వృద్ధ దంపతులను కట్టేసి ఈ ముఠా చోరీకి పాల్పడిందని వివరించారు. ఇకపై ఇంటి యజమానులు ఎవరైనా పనిలో పెట్టుకొనేవారి వివరాలను తాము రూపొందించిన యాప్‌లో నిక్షిప్తం చేయాలని సుమతి సూచించారు. జవహర్‌నగర్‌లోని కౌకూర్ గోల్ఫ్ ఎన్‌క్లేవ్‌లో విశ్రాంత ప్రొఫెసర్ మురళీధర్ మోహన్ (68), భార్య డాక్టర్ విజయలక్ష్మి (58) నివాసం ఉంటున్నారు. నమ్మకంగా పనికి కుదిరిన నేపాలీ దంపతులు పుట్టిన రోజు వేడుకలు చేసుకుంటామని చెప్పారు. యజమాని ఇంట్లో చోరీ చేసేందుకే నేపాలీ వాళ్లను మమత, రమేశ్ రప్పించారు. అర్ధరాత్రి దాటాక ఇంటి యజమానులు మురళీధర్, విజయలక్ష్మి దంపతులను కట్టేసి చోరీకి పాల్పడ్డారు. దాదాపు 75 తులాల బంగారం, 20 కిలోల వెండి, రూ. 30వేల నగదు, 3 వేల డాలర్లతో నేపాలీ ముఠా పరారైంది.

## నీట్ పేపర్ లీక్ కేసు

### పుణెకు చెందిన బాటనీ టీచర్ మనీషా అరెస్ట్

పుణె,మే16 : దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీక్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో మరో కీలక సూత్రధారి, పుణెకు చెందిన బోటనీ టీచర్ మనీషా మందారేను సీబీఐ అరెస్ట్ చేసింది. ఆమె నీట్ బయాలజీ ప్రశ్నాపత్రం లీక్ కావడంలో కీలక పాత్ర పోషించినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. పుణెకు చెందిన మనీషా బోటనీ విభాగంలో సీనియర్ అధ్యాపకురాలు మనీషాను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నీట్ పక్రియలో స్జబెక్ట్ ఎక్స్‌పర్ట్‌గా నియమించింది. ఏప్రిల్ నుంచి ఆమె కొందరు నీట్ అభ్యర్థులకు తన ఇంటి వద్దే శిక్షణా తరగతులను నిర్వహించారు. ఆ సమయంలోనే ఆమె వారికి నీట్ పరీక్షకు సంబంధించిన బోటనీ, జువాలజీ పేపర్లలోని ప్రశ్నలను లీక్ చేశారు. ఆ ప్రశ్నలను నోట్ బుక్‌లో రాసుకోవాలని, టెక్ట్స్ బుక్‌లో మార్క్ చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఆమె లీక్ చేసిన ప్రశ్నలు మే 3వ తేదీన జరిగిన నీట్ పరీక్షలోని ప్రశ్నలతో సరిపోలినట్టు సీబీఐ అధికారులు వెల్లడించారు . ఇప్పటికే ఈ కేసులో పుణెకు చెందిన కెమిస్ట్రీ లెక్చరర్ పీవీ కులకర్ణిని కూడా సీబీఐ అరెస్ట్ చేసింది. కులకర్ణి గత కొన్నేళ్లుగా నీట్ ప్రశ్నాపత్రం రూపొందించే అధికారిక నిపుణుల కమిటీలో సభ్యుడిగా ఉన్నారు. కాగా, నీట్ ప్రశ్నాప్రతం లీకేజీ వ్యవహారంలో ఇప్పటివరకు ఢిల్లీ, జైపూర్, నాసిక్, పుణె, గురుగ్రామ్, అహిల్యానగర్ నుంచి తొమ్మిది మందిని సీబీఐ అరెస్ట్ చేసింది.

## వెండి దిగుమతులపై ఆంక్షలు

న్యూఢిల్లీ,మే16 : పశ్చిమాసియాలో సంక్షోభం వేళ ఇటీవల బంగారం, వెండి దిగుమతులపై సుంకాన్ని పెంచిన కేంద్ర ప్రభుత్వం, తాజాగా మరిన్ని చర్యలు తీసుకుంది. వెండి దిగుమతులపై ఆంక్షలు విధించింది. స్వేచ్ఛా విధానం నుంచి పరిమిత విధానానికి సవరించింది. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని విదేశీ వాణిజ్య విభాగ డైరెక్టరేట్ జనరల్ ఓ నోటిఫికేషన్‌లో తెలిపింది. ఆంక్షల విభాగంలో ఉండే వస్తువులను దిగుమతి చేసుకోవాలంటే తప్పనిసరిగా ప్రభుత్వ లైసెన్స్ పొందాల్సి ఉంటుంది. విదేశీ మారకపు ద్రవ్యాన్ని జాగ్రత్తగా వాడుకునేందుకు వీలుగా బంగారం కొనడాన్ని ఏడాదిపాటు ఆపేయాలని ప్రధాని మోదీ ఇటీవల పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే బంగారం, వెండి దిగుమతులను నియంత్రించేందుకు చర్యలు చేపట్టిన ప్రభుత్వం.. ఈ రెండు లోహాల దిగుమతులపై సుంకాన్ని 6 నుంచి 15 శాతానికి పెంచిన విషయం తెలిసిందే. తాజాగా వెండి దిగుమతిపై ఆంక్షలు విధించడం గమనార్హం.

## ఉపాధ్యాయ వృత్తికే కళంకం

### లైంగికంగా విద్యార్థిని లోబర్చుకునే యత్నం

### వెలుగులోకి అసిస్టెంట్ ప్రొఫెసర్ నిర్వాకం

లక్నో,మే16 : కొందరు ఉపాధ్యాయ వృతికి అపకీర్తి తెస్తున్నారు. బిడ్డలాంటి తమ విద్యార్థులపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారు. ఇలాంటి కీచక గురువులకు పోలీసులు బుద్ధి చెప్తున్నా.. ఇంకా పుట్టుకొస్తున్నారు. తాజాగా లఖ్‌నవూ యూనివర్సిటీ ప్రొఫెసర్ కీచక బుద్ధి వెలుగులోకి వచ్చింది. లఖ్‌నవూ యూనివర్సిటీలో పరీక్ష ప్రశ్నపత్రాలను లీక్ చేస్తానని ఆశ చూపిస్తూ, ఒక విద్యార్థిని పట్ల జువాలజీ విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ పరంజీత్ సింగ్ అసభ్యంగా ప్రవర్తించాడు. యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ఇచ్చిన లిఖితపూర్వక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన హసన్‌గంజ్ పోలీసులు సదరు వ్యక్తిని అరెస్ట్ చేశారు. ఈ ఘటనకు సంబంధించిన ఆడియో క్లిప్‌లు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో యూనివర్సిటీ క్యాంపస్‌లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. నిందితుడైన ప్రొఫెసర్ పరంజీత్ సింగ్ ఒక విద్యార్థినితో అత్యంత అసభ్యకరంగా మాట్లాడినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. సదరు విద్యార్థినికి అకడమిక్ బెనిఫిట్స్ కల్పిస్తానని నమ్మిస్తూ ఆమెను లొంగదీసుకోవడానికి ప్రయత్నించాడు. దీనికి సంబంధించిన మూడు ఆడియో రికార్డింగ్‌లను ఆ బాధితురాలు యూనివర్సిటీ యాజమాన్యానికి సమర్పించింది. ఆ ఆడియో క్లిప్‌లలో ప్రొఫెసర్ పరంజీత్ సదరు విద్యార్థినిని.. డార్లింగ్ అంటూ సంబోధిస్తూ తన ఆఫీస్ రూమ్‌కు రమ్మని పిలవడం, పరీక్షల ప్రశ్నపత్రాలను ముందే ఇస్తానని ఆశ చూపడం స్పష్టంగా వినిపిస్తోంది. వారానికి ఒకసారి తనను కలవాలని, అలా చేస్తే పరీక్షల్లో పూర్తి సహాయం చేస్తానని అతను ఒత్తిడి తెచ్చినట్లు పోలీసులకు ఆధారాలు లభించాయి. ప్రస్తుతం ప్రొఫెసర్ ఆడియో, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రొఫెసర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ కార్యకర్తలు యూనివర్సిటీ ప్రాంగణంలో నిరసన చేపట్టారు. యూపీ ప్రభుత్వం పరీక్షల సమగ్రత, లైంగిక వేధింపులకు సంబంధించిన కఠిన నిబంధనలను అమలు చేసి, నిందితుడైన ప్రొఫెసర్‌ను అరెస్టు చేయాలని ఏబీవీపీ లఖ్‌నవూ విశ్వవిద్యాలయ యూనిట్ అధ్యక్షుడు జై శ్రీవాస్తవ అన్నారు. సంస్థ ప్రతిష్టకు భంగం కలిగించే ఏ కార్యకలాపాన్నైనా అత్యంత తీవ్రంగా పరిగణిస్తామని యూనివర్సిటీ పరిపాలన విభాగం స్పష్టం చేసింది. 24 గంటల్లోగా తన విచారణ నివేదికను సమర్పించాలని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ జెపి సైని అంతర్గత ఫిర్యాదుల కమిటీని ఆదేశించారు.

## రాబర్ట్ వాద్రాకు ఢిల్లీ కోర్టులో ఊరట

### ఇడి స్వతంత్రంగా పనిచేయడం లేదన్న వాద్రా

న్యూఢిల్లీ,మే16 : షికోపూర్ భూ ఒప్పందానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ప్రముఖ వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రాకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో ఊరట లభించింది. ఈ కేసు విచారణలో భాగంగా కోర్టు ఆయనకు ఒక ష్యూరిటీతో బెయిల్ మంజూరు చేసింది. ఈ సందర్భంగా రాబర్ట్ వాద్రా మీడియాతో మాట్లాడుతూ దేశ న్యాయ వ్యవస్థపై తనకు పూర్తి నమ్మకం ఉందని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తీరుపై వాద్రా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. 'ఈడీ స్వతంత్రంగా పనిచేయడం లేదు. ఆ సంస్థను కేంద్ర ప్రభుత్వమే వెనుక ఉండి నడిపిస్తోంది. ప్రభుత్వ ఆదేశాల మేరకే అది ముందుకు సాగుతోంది. ఈడీ వైపు నుంచి జరుగుతున్నది ఎంతమాత్రం న్యాయం కాదు. కేసు దర్యాప్తునకు నేను ఎప్పుడూ సహకరిస్తూనే ఉంటా. నేను ఎక్కడికీ పారిపోలేదు, ఇక్కడే ఉన్నాను. నా వద్ద దాచడానికి ఏమీ లేదు. దర్యాప్తు సంస్థలు అడిగే అన్ని ప్రశ్నలకూ సమాధానమిచ్చేందుకు సిద్ధంగా ఉన్నా. ఎలాంటి పరిస్థితులనైనా, చట్టపరమైన సవాళ్లనైనా ఎదుర్కొనే పూర్తి సామర్థ్యం నాకు ఉంది'.. అని రాబర్ట్ వాద్రా అన్నారు.

## పెట్రో, డీజిల్ ధరల పెంపుపై సిపిఐ ఆందోళన

### ఆటో ట్రాలీని తాడుతో లాగి నిరసన

నిజామాబాద్,మే16 : పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడం దారుణమని, వెంటనే పెంచిన ధరలను తగ్గించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పీ సుధాకర్, కోటగిరి మండల కార్యదర్శి విఠల్ గౌడ్ డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలో పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలకు నిరసనగా అంబేద్కర్ చౌరస్తా వద్ద శనివారం ట్రాలీ ఆటోకు తాడు కట్టి లాగుతూ ప్రభుత్వ తీరుపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్, మండల కార్యదర్శి విఠల్ గౌడ్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలు, సామాన్యులు, చిరు ఉద్యోగులపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. సామాన్యుల నడ్డి విరిచేలా పెట్రోల్, డీజిల్ ధరలు పెంచారని మండిపడ్డారు. ధరల నియంత్రణలో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఇంకా పొదుపు మంత్రం చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగియడంతోనే పెట్రోల్, డీజిల్ ధరలు పెంచారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాని మోడీ 12 ఏళ్ల పాలనలో అన్నింటి విఫలమయ్యారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో రూ.300 ఉన్న గ్యాస్ ధర బీజేపీ హాయంలో రూ.1000కి పైగా చేరుకోవడంతో పాటు ప్రజలకు 45 రోజుల గ్యాస్ దొరికే పరిస్థితి లేదని మండిపడ్డారు. చిరు వ్యాపారులకు కమర్షియల్ గ్యాస్ దొరకక హోటల్లు మూతపడడే పరిస్థితి ఏర్పడిందన్నారు. దేశంలో కార్పొరేట్ సంస్థలకు సబ్సిడీలు పెంచి ప్రజలపై ప్రత్యక్ష భారాలు మోపడం సరికాదని ధ్వజమెత్తారు. బీజేపీ హయాంలోనే పెట్రోల్ డీజిల్ గ్యాస్ పై జీఎస్టీ తెచ్చిందని పెట్రోల్, డీజిల్ పై జీఎస్టీ ఎత్తివేస్తే ధరలు తగ్గుతాయని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా పెంచిన డీజిల్, పెట్రోల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ప్రజల పక్షాన ఆందోళన, నిరసన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నల్ల గంగాధర్, నీలి శంకర్, రాజు, రాములు, హనుమండ్లు, అన్సార్, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## పెట్రో ధరల పెంపుతో సామాన్యులపై భారం

### హైదరాబాద్‌లో సిపిఎం నిరసన ప్రదర్శన

హైదరాబాద్,మే16 : పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో సామాన్యులపై నేరుగా ప్రభావం పడుతుందని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు అన్నారు. పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై శనివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. మోదీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు నశించాలి. పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని ఆపేలా కృషిచేయాలని డిమాండ్ చేశారు. మోదీ చెబుతున్న పొదుపు మంత్రంతో దేశాభివృద్ధి ఎలా సాధ్యమని ప్రశ్నించారు. గ్యాస్ ధరల పెంపుతో ఇప్పటికే అనేక పరిశ్రమలు మూతపడి కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.దేశం నేడు తీవ్రమైన దుర్భర పరిస్థిలో ఉందని చెప్పారు. నేరం చేసేవాడు ఒకడైతే ప్రజలకు శిక్ష వేసే పరిస్థితి నేడు నెలకొందని ఆరోపించారు. అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధం ఆగితే ఈ ధరలు పెంచాల్సిన అవసరం ఉండదన్నారు. అయితే, ప్రధాన మంత్రి మోడీ యుద్ధ నివారణ చర్యలు తీసుకోకుండా, అమెరికాకు దాసోహం అయిపోయి ట్రంప్‌నకు సాష్టాంగ నమస్కారం చేస్తూ ప్రజలు ధరలను భరించాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, కేంద్ర కమిటీ సభ్యులు జ్యోతి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగయ్య, పాలడుగు భాస్కర్, మల్లు లక్ష్మి, బండారు రవికుమార్, సీనియర్ నేత డీజీ.నర్సింహారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఆర్థిక కార్యాచరణ

# అత్యావసరం !

నాలుగు రాష్ట్రాలఅసెంబ్లీ ఎన్నికలు ముగిశాక బిజెపిలో కనిపించినంత ఆనందం మిగతా పార్టీల్లో కనిపించలేదు. కేరళలో అధికారం దక్కించుకున్నా కూడా కాంగ్రెస్ లో అంతటి ఆనందం కనిపించలేదు. బెంగాల్ దక్కడంతో బిజెపిలో ఎక్కడలేని ఆనందం, ఉత్సాహం కనిపించింది. ఆ ఆనందాన్ని ప్రజలతో పంచుకునేందుకు బిజెపి సిద్దంగా లేదు. ఎందుకంటే పెట్రో,డీజిల్ ధరలు పెంచడం, ఆర్థిక వ్యవస్త రోజురోజుకూ కుదేలవ్వడంతో ప్రజల్లో ఒకింత నిరాసక్తి కనిపిస్తోంది. కొత్తగా రెండు రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలోకి వచ్చింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ ఆనందంలో ఉండగానే దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర కష్టనష్టాల నెదుర్కొంటున్న వాస్తవాన్ని గుర్తించారు. హైదరాబాద్ పర్యటనలో ఆయన చేసిన వ్యాఖ్యలు రానున్న ముప్పును ముందే గమనించి చేసిన హెచ్చరికగా గుర్తించాలి. ఈ క్రమంలో ఒక్క బంగారం దిగుమతులే కాకుండా దేశీయ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీస్తున్న ఆహార దిగుమతులను కూడా నిలిపి వేయడం మంచిదని ప్రధాని ఎంత త్వరగా గుర్తిస్తే అంత మంచిది. ఆర్థిక వ్యవస్థ రానున్న రోజుల్లో మరింత బలహీనం కానుందన్న కఠోర సత్యాన్ని మోడీ ఒప్పుకున్నారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు చేసిన తప్పులకు ప్రజలు త్యాగాలు చేయాలని ప్రధానమంత్రి పిలుసపునిస్తున్నట్లుగా ఉంది. అందువల్ల రాజకీయ నాయకులకు సంబంధించి విప్లవాత్మక మార్పులు తీసుకుని వస్తే తప్ప సంక్షోభాన్ని గట్టెక్కలేమని ప్రధాని మోడీ గుర్తించడం లేదు. ఇరాన్‌పై అమెరికా,ఇజ్రాయెల్ సంయుక్త దాడులతో మొదలు పెట్టిన యుద్ధం ప్రారంభమై ఈ నెలాఖరుకు మూడు నెలలు పూర్తవుతాయి. ఫిబ్రవరి 28న మొదలైన ఈ యుద్ధం ఇప్పట్లో ముగస్తుందనడానికి లేదు. ట్రంప్ రోజుకో మాట మాట్లాడుతున్నారు. ఆయన తీరు చూస్తుంటే యుద్ధం ఆగిపోయే సూచనలు కానరావడం లేదు. పశ్చిమాసియాలోని దేశాలన్నీ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఆ యుద్ధంలో పాల్గొంటూనే ఉన్నాయి. ఈ క్రమంలో చమురు సరఫరా నిలిచి పోయింది. హోర్మ్యూజ్ జలసంధి వద్ద అమెరికా ,ఇరాన్‌లు పట్టుబిగించాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 107 డాలర్లుగా ఉన్నది; రూపాయి మారకం విలువ డాలర్‌కు రూ.96కు చేరువలో ఉన్నది. రూపాయి విలువ ఎన్నడూ ఇంతగా పతనం కాలేదు. నిత్యం దాని ధర పతనం అవుతూనే ఉంది. దీనికి కారణం ఇబబడిముబ్బడిగా దిగుమతులే కారణమని చెప్పనక్కరలేదు. విదేశీ మారక నిల్వలు తగ్గిపోతున్నాయి. అధికారికంగా వినియోగ ధరల సూచీ ద్రవ్యోల్బణం 3.5శాతం కాగా ఆహార ద్రవ్యోల్బణం 4.33శాతంగా ఉంది. గృహావసరాల ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ.913 కాగా కమర్షియల్ సిలిండర్ ధర రూ.3077 నుంచి రూ.3237 దాకా ఉంటోంది; డబ్ల్యూపీఐ ద్రవ్యోల్బణం 8.3శాతంగా ఉంది. ఇవన్నీ కూడా మన ఆర్థిక దౌర్బల్యాన్ని సూచిస్తున్నాయి. నేరుగా ఇవన్నీ ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతున్నవని గుర్తించాలి. దీనిని తట్టుకుని నిలబడేందుకు ధరలు పెంచడం మార్గం కాదు. ప్రజల్లో కొనుగోలు శక్తి పెరగడానికి చర్యలు తీసుకోవడం లేదు. దేశీయంగా ఆహార వస్తువులను ప్రజలకు నేరుగా, చౌకగా అందించే ప్రణాళికలు చేయడం లేదు. తెలుగు రాష్ట్రాలను తీసుకుంటే ఇక్కడ వరి, మిర్చి, శనగ,మక్కజొన్న తదితర పంటలు విపరీతంగా పండుతున్నాయి. ఇవి పండిస్తున్న రైతులకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. అలాగే కొనుగోలుదారులకు సరసమైన ధరలకు వస్తువులు దక్కడం లేదు. ఈ వ్యత్యాసాన్ని ప్రభుత్వాలు గుర్తించడం లేదు. బంగారం దిగుమతులను నిలిపివేయడంతో పాటే ఇతర నిత్యావసరాల దిగుమతులను కూడా నిలిపివేయాలి. దేశీయంగా పండుతున్న పంటలకు పోటీగా వస్తున్న ఆహారా ధాన్యాల దగుమతులపై ఆంక్షలు విధించాలి. అలాగే మనవద్ద గోదాముల్లో మూలుగుతున్న ఆహార ధాన్యాలను ఉచితంగా కాకుండా ప్రజలకు సరసమైన ధరలకు అందించాలి. అలాగే అన్ని విషయాలలోను పొదుపు పాటించి తీరాలి. ఇంధన వినియోగం, వంటనూనెలు, ఎరువులు మొదలైన వాటి వినియోగంలో పొదుపు అవసరమే. అందుకోసం అనవసర దిగుమతులను పూర్తిగా నిరోధించాలి. అనన్నింటికి మించి ప్రజాప్రతినిధుల దుబారాలపై ఆంక్షలు విధించాలి. జీతభత్యాలు, ఉచిత పథకాలపైనా కొంతకాలం ఆంక్షలు విధించాలి. ఈ విషయంలో పాలకులు ముఖ్యంగా ప్రధాని మోడీ ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది. అడ్డూ అదుపూ లేకుండా ఇంధన వినియోగానికి కారణ మవుతున్న కాన్వాయ్‌లను రద్దు చేయాలి. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు విదేశీ మారకద్రవ్యం నిల్వలను మళ్లీ సమృద్ధం చేయడానికి కఠిన చర్యలు అవలంబిం చాల్సిందే. ఇవన్నీకూడా ఎమర్జెన్సీ కింద అమలు కావాలి. రూపాయి మారకం రేటును స్థిరీకరించకుంటే మన విదేశీమారక నిల్వలు హరించకు పోతాయి. అందుకోసం రూపాయి మారకం రేటు స్థిరపరచేందుకు అసవరమైన చర్యలను తక్షణం అమలు చేయాలి. దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సమిష్టి నిర్ణయాలు అవసరం. ఆర్థిక నిపుణులతో చర్చించాలి. క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి సూచనలు సలహాలు తీసుకోవాలి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కఠిన చర్యలకు ఉపక్రమించాలి. తక్షణ ప్రాతిపదికన చేపట్టవలసిన చర్యలపై సలహాలు ఇచ్చేందుకు తలపండిన ఆర్థికవేత్త నేతృత్వంలో ఒక నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేయాలి. ఇలా గ్రామాల నుంచి పట్టణాల వరకు నిరంతరంగా అభిప్రాయాలను సేకరించి, క్రోడీకరించాలి. మన దేశ వనరులు, వినియోగం, దిగుమతులను విశ్లేషించాలి. ఎక్కడ ఖర్చులు తగ్గించవచ్చో అన్నది ప్రజలతో పాటు, మేధావుల నుంచి సూచనలు స్వీకరించాలి. అప్పుడే మనకు ఒక పరిష్కారం దొరుకుతుంది. అంతే తప్ప కాన్వాయ్‌లలో ఒకటి రెండు కార్లను తగ్గించడం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ చక్కబడదని ప్రధాని మోడీ త్వరగా గుర్తిస్తే మంచిది.

# నేరచరితులకేదీ అడ్డుకట్ట?



ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా పేరొందిన ఇండియాలో ఎన్నికలు రానురాను ప్రహసనంగా మారుతున్నాయి. అంగబలం, అర్థబలం ఉన్నవారే తప్ప పేదలు ఎన్నికల్లో పోటీ చేసి గెలిచే పరిస్థితి మృగ్యమైపోతోంది. సమాజంలో గౌరవ ప్రతిష్ఠలు, మంచితనం, మానవత్వం, పదుగురికీ సాయం చేసే ఉన్నతగుణం.. ఇత్యాది మంచి లక్షణాలు ఉంటే చాలు, ఒకప్పుడు ఇట్టే గెలిచేవారు. కానీ, ఇప్పుడా పరిస్థితి లేదు. మంచిగుణాలు ఉన్నా లేకున్నా, ధారాళంగా ఖర్చుచేసే స్థోమత, ఎప్పుడూ వెన్నంటి ఉండే అనుచరగణం ఎన్నికల్లో పోటీ చేయడానికి అర్హతలుగా మారాయి. చట్టసభలకు ఎన్నికయ్యే వ్యక్తి సకల గుణాభిరాముడై ఉండాలనీ, పదిమందికీ మార్గదర్శకుడిగా నిలవాలనీ ఒకప్పుడు భావించేవారు. ఇప్పుడు దీనికీ నిర్వచనం మారిపోయింది.హత్యలు, మానభంగాలు, ఇతర నేరపూరిత చర్యలతో సంబంధం ఉండి, కేసులు ఎదుర్కొంటున్నవారు కూడా నిస్సంకోచంగా పోటీ చేస్తున్నారు.. చట్టసభలకు ఎన్నికవుతున్నారు. కొత్తగా కొలువు తీరనున్న 18వ లోక్‌సభకు ఎన్నికైన 543 మంది సభ్యులలో దాదాపు సగం మంది.. 251మందిపై క్రిమినల్ కేసులు ఉన్నాయంటూ అసోసియేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫార్మ్ (ఏడిఆర్) పేర్కొనడం ఆందోళన కలిగించే విషయం. ఇలాంటి నేరచరిత గలవారు గత లోక్ సభ లో 233 మంది ఉంటే, ఈ దఫా ఈ సంఖ్య మరికాస్త పెరగడం గమనార్హం. తాజాగా గెలిచిన లోక్‌సభ సభ్యులలో ఇద్దరిపై అత్యాచారం కేసులు, నలుగురు కిడ్నాపింగ్ కేసులలో నిందితులు కావడం గమనార్హం. కేవలం నేరచరిత గలవారే కాదు, ఈసారి ఎన్నికైనవారిలో 504 మంది కోట్లకు పడగలెత్తినవారేనట. ఆర్థిక స్థోమతతో సంబంధం లేకుండా అందరికీ సమానావకాశాలు కల్పించేందుకు అభ్యర్థులు ఎన్నికల్లో చేసే ఖర్చుపై ఎన్నికల సంఘం ఆంక్షలు విధించినా ఆచరణలో అది అపహాస్యం పాలవుతోంది. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో లోక్‌సభ అభ్యర్థుల ఎన్నికల వ్యయ పరిమితి రూ. 25 వేలు కాగా, ప్రస్తుతం అది రూ. 95 లక్షలకు చేరింది. ఈ ఖర్చుకు పరిమితమై ప్రచారపర్వాన్ని కొనసాగించి, విజయావకాశాలు అందుకునే అభ్యర్థులు ఉంటారా అనేది సందేహమే. గడచిన లోక్‌సభలో ఆర్థిక మంత్రిగా సేవలందించిన నిర్మలా సీతారామన్ ఇటీవల ఒక సందర్భంలో.. ఎన్నికల్లో పోటీ చేసేందుకు తన వద్ద డబ్బు లేదని తేల్చి చెప్పారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో రాజకీయ పార్టీలు సుమారు 55 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశాయని ఓ స్వచ్ఛంద సంస్థ జరిపిన పరిశీలనలో తేలడం డబ్బుకు, ఎన్నికలకు అవినాభావ సంబంధం ఉన్నదని తేటతెల్లం చేస్తోంది. ఎన్నికల సమయంలో అభ్యర్థుల తరఫున డబ్బు పంచిపెడుతూ పట్టుబడితే, ఐపిసి సెక్షన్ 171 ప్రకారం ఏడాది వరకూ జైలు శిక్షపడే అవకాశం ఉంటుంది. కానీ, ఏ అభ్యర్థి తరఫున డబ్బు పంచుతున్నారో, ఆ అభ్యర్థిపై కూడా కేసు పెడితేనే ఈ అరాచకానికి అడ్డుకట్టపడే అవకాశం ఉంటుంది. కానీ, చట్టంలో ఇలాంటి నిబంధన ఉన్నట్లు కనిపించదు.చట్టసభల్లో నేరచరితులు అడుగుపెట్టకుండా ఉండాలనే సదుద్దేశంతో రూపొందిన ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 8 (3) ప్రకారం ఒక వ్యక్తి నేరం చేసినట్లు నిర్ధారణై, రెండేళ్లకు పైబడి శిక్ష పడితే సదరు వ్యక్తి జైలు నుంచి విడుదలైన తేదీ నుంచి ఆరేళ్ల పాటు ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హుడవుతాడు. అయితే చట్టం కట్టుదిట్టంగా ఉన్నా, సత్వర న్యాయం అందడంలో ఏళ్లూపూళ్లూ పడుతున్న నేపథ్యంలో, నేరాలు చేసినా 'శిక్ష పడినప్పుడు చూద్దాంలే' అనే ధోరణిలో నిస్సిగ్గుగా చట్టసభలకు పోటీ చేసే ప్రబుద్ధులు ఎక్కువయ్యారు. ఈ లోపాన్ని నివారించేందుకు ఎంపిలు, ఎంఎల్‌ఎలపై నమోదైన కేసులపై వేగిరం విచారణ జరిపేందుకు వీలుగా ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయాలంటూ ఏడేళ్ల కిందట సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. చట్టసభలలోకి నేర చరితులు అడుగుపెట్టకుండా అడ్డుకునే పని ఒక్క రాజ్యాంగ సంస్థలకు మాత్రమే అప్పగిస్తే చాలదు, అమూల్యమైన తమ ఓటు హక్కు ద్వారా వారిని చట్టసభలకు పంపిస్తున్న ప్రజలకూ ఇందులో భాగస్వామ్యం ఉంది. సామ దాన భేద దండోపాయాలతో ఎన్నికల్లో నెగ్గాలని ఆశించే రాజకీయ నాయకులు విసిరే తాయిలాలకు ఆశపడే అమాయక జనంలో మార్పు రావాలి. వివేకంతో, విచక్షణతో ఓటు వేసి, నేరచరితులు అడుగుపెట్టకుండా చట్టసభలను ప్రక్షాళన చేయాల్సిన బాధ్యత ఓటర్లపైనా ఉంది.

# భోజ్‌శాల వద్ద భద్రత కట్టుదిట్టం

## హైకోర్టు తీర్పుతో జిల్లా యంత్రాంగం చర్యలు



భోపాల్,మే16 : భోజరాజు కాలంలో ఏర్పాటు చేసిన భోజశాల కాలక్రమంలో ఇస్లాం దాడుల్లో కనుమరుగయ్యింది. దానిని ముస్లింలు స్వాధీనం చేసుకున్నారు. ఆనాటి నుంచి ఆ వివాదం కొనసాగుతూనే ఉంది. ఇది సరస్వతీమాత ఆలయంగా హిందువుల విశ్వాసం. తాజాగా మధ్యప్రదేశ్‌లోని వివాదాస్పద భోజ్‌శాల కాంప్లెక్స్ హిందూ ఆలయానికి చెందుతుందని ఆ రాష్ట్ర హైకోర్టు శుక్రవారం నాడు సంచలన తీర్పు వెలువరించింది. మసీదు నిర్మాణం కోసం ముస్లింలు ప్రత్యామ్నాయ స్థలం కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. ఈ మేరకు జస్టిస్ విజయ్ కుమార్ శుక్లా, జస్టిస్ అలోక్ అవస్థితో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. అక్కడ సరస్వతిదేవి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవచ్చని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఆలయాన్ని సందర్శించే ప్రజలకు తగిన వసతులు కల్పించాలని సూచించింది. భోజ్‌శాల కాంప్లెక్స్‌ను స్వాధీనం చేసుకోవాలని కేంద్ర పురావస్తు శాఖను ధర్మాసనం ఆదేశించింది. ఈ చారిత్రక కట్టడం పరిరక్షణ, భద్రత, మతపరమైన ఆచారాల నియంత్రణకు సంబంధించి పురావస్తు శాఖకు పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించింది. 1958 నాటి ఎఎస్‌ఐ చట్టం ప్రకారం, ఈ ఆస్తుల బాధ్యతలను ఎఎస్‌ఐ నిర్వర్తిస్తుందని ధర్మాసనం తెలిపింది. భోజ్‌శాల ఆలయ వ్యవహారాలు, పరిపాలనపై కేంద్ర ప్రభుత్వం, పురావస్తు శాఖ సంయుక్తంగా తుది నిర్ణయం తీసుకుంటాయని తెలిపింది. భవిష్యత్తులో ఈ కట్టడం చారిత్రక నేపథ్యం దెబ్బతినకుండా ఎఎస్‌ఐ పర్యవేక్షణలో నిర్వహణ కొనసాగుతుందని ధర్మాసనం తెలిపింది. పురావస్తు శాఖ ఇటీవల సమర్పించిన రెండు వేల పేజీల సర్వే నివేదికను హైకోర్టు పరిగణనలోకి తీసుకుంది. మసీదు నిర్మాణం కంటే ముందే అక్కడ పర్మార్ రాజుల కాలం నాటి ఆలయం ఉండేదని, పాత ఆలయ భాగాలతోనే మసీదు నిర్మించారని పురావస్తు శాఖ నివేదికలో పేర్కొంది. ఈ ఆధారాలనే ధర్మాసనం ప్రామాణికంగా తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ తీర్పుపై సుప్రీంకోర్టును ఆశ్రయించి సవాలు చేస్తామని ముస్లిం గ్రూపు ప్రకటించింది. మధ్యప్రదేశ్ హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేస్తుందన్న విశ్వాసం తమకు ఉందని ఎఐఎఐఎం నేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసి సోషల్ మీడియాలో పేర్కొన్నారు. కోర్టు తీర్పు నేపథ్యంలో మధ్యప్రదేశ్ ప్రభుత్వం ధార్ జిల్లాలో భద్రతను కట్టుదిట్టం చేసింది. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసింది. ధార్‌లోని భోజ్‌శాల ఆలయం- కమల్ మౌలా మసీదు కాంప్లెక్స్ పరిసరాల్లో దాదాపు 1,200 మంది పోలీసులను మోహరించారు. వివాదాస్పద ప్రదేశాల్లో అధికారులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన కంటెంట్‌ను వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ధార్ కలెక్టర్ రాజీవ్ రంజన్ మీనా హెచ్చరించారు.


# నీట్ పేపర్ లీకుకు మరొకరు బలి

## ఆందోళన కలిగిస్తున్న విద్యార్థుల ఆత్మహత్యలు

జయపుర,మే16 : నీట్-యూజీ 2026 పేపర్ లీక్ వ్యవహారం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ లీక్‌వల్ల పరీక్ష రద్దవడంతో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడటం ఆందోళన కలిగిస్తోంది. తాజాగా రాజస్థాన్‌లోనూ ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకొని ప్రాణాలు కోల్పోయాడు. ఈ పరీక్షలో 650 మార్కులు వస్తాయని తన కుమారుడు చెప్పాడంటూ అతడి తండ్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఝున్‌ఝున్ జిల్లాకు చెందిన ప్రదీప్ మహిచ్.. తన ఇద్దరు సోదరులతో కలిసి సికార్‌లో నివసిస్తున్నాడు. అక్కడే నీట్ పరీక్ష కోసం ఒక ప్రైవేటు ఇన్‌స్టిట్యూట్‌లో కోచింగ్ తీసుకున్నాడు. మే 3న జరిగిన నీట్- యూజీ పరీక్ష రాశాడు. అయితే, శుక్రవారం మధ్యాహ్నం అతడు తన గదిలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీన్ని గమనించిన అతడి సోదరి వెంటనే స్థానికుల సహాయంతో సమీప ఆస్పత్రికి తరలించగా, అప్పటికే ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. నీట్ పరీక్షను బాగా రాసినట్లు తన కుమారుడు చెప్పాడని, 650 మార్కులు వస్తాయన్నాడని ప్రదీప్ తండ్రి పేర్కొన్నారు. ఈ ఏడాది ప్రభుత్వ సీటు ఖాయమని గట్టి నమ్మకంతో ఉన్నాడంటూ ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. పరీక్ష రద్దవడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. ఈ ఘటనపై రాజస్థాన్ మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలట్ తీవ్ర విచారం వ్యక్తంచేశారు. నీట్ పరీక్ష రద్దు నేపథ్యంలో దిల్లీ, యూపీల్లోనూ విద్యార్థుల ఆత్మహత్యల ఘటనలు చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తోందని ఆయన అన్నారు.

# అనఘుని అఘమోక్షణ లీల

'దూడల దండులో దూరిన ఏకు వంటి లేత దంభం కల వత్సా(దూడ)సురుని వధించి శౌరి- కృష్ణుడు, మరోసారి ముని మానస బృందంలోనికి చొచ్చుకు వచ్చిన పెచ్చురిల్లిన- మేకు వలె ముదిరిన, దంభం కల బకాసురుని అసువు(ప్రాణా)లను హరించాడు.'- ఇది వ్యాఖ్యాతృ చక్రవర్తి శ్రీధరాచార్యుల శ్రీముఖం! 'ఏకు మేకయింది, మొక్కగా వంగనిది మానై వంగుతుందా?' అనే సామెతల ఆసాములే వత్సాసుర బకాసురులు. శ్రీశుక ఉవాచ.. పరీక్షిన్మహారాజా! బలరామాది గోపబాలురందరూ చిన్నారి కన్నయ్యతో కూడి దూడల మందలను మళ్లించుకొంటూ తిన్న- తిన్నగా బృందావనంలోని తమ తమ వాడ(వీధు)లకు చేరుకున్నారు. అసురవధను గురించిన కథను వారి ద్వారా విని బృందావని వాసులు నివ్వెరపోయి ఇలా తలపోశారు. ఈ బుడతనిపై కడు ఆపదలు వచ్చిపడుతూ వడి- వడిగానే విచ్చి- సమసి పోతున్నాయి. పసివాడే కదా అని వీని మీద కసితో విరుచుకుపడ్డ ఖలులు- దుష్టులందరూ మంటల్లో ఎగసి (గర్వించి) పడే మిడుతల వలె పస (సారం, సమృద్ధి) చెడి నశిస్తున్నారు. పొద్దునే లేచి చద్ది అన్నపు కావడులను, పిండివంటల మూటలను ఒద్దికగా భుజాలకు తగిలించుకొని సందడి చేస్తూ దూడలతో అడవిలో ప్రవేశించారు. కేరింతలు కొడుతూ, కుప్పించి దూకుతూ తమ నీడలను చూసి నవ్వుకుంటూ, పరుగెత్తుతూ, కలసిమెలసి పకపకలతో ఎకసెక్కెము (పరిహాసము) లాడుతూ పలు రకాల ఆటలు ఆడుకొంటున్నారు. నందనందనుడు కొద్దిగా ముందుకు వెళ్లినప్పుడల్లా వల్లవ కుమారులందరూ పోటీపడి మరీ పరిగెత్తుతూ వెళ్లి యదువల్లభుని తాకి- తాకి అలౌకికమైన ఆనందాన్ని పొందేవారట! సుఖేన బ్రహ్మ సంస్పర్శం అత్యంతం సుఖమశ్నుతే'- అన్న గీతావాక్యం అపురూపంగా రూపుదాల్చింది. 'ఒక్క పరమాత్మ విషయంలో తప్ప ఈ ప్రపంచంలో మరి దేని కొరకూ 'నేను-నేను' అంటూ మేనును- శరీరాన్ని మోసుకుంటూ ముందుకు తోసుకు రాకూడదు'- అని ఈ లీలా పరమార్థం.



ఆధ్యాత్మికం

# మక్కల లోడింగ్, రవాణాలో జాప్యం లేకుండా వెంటనే చర్యలు చేపట్టాలి

● ధాన్యం, మక్కల కొనుగోళ్లు వేగవంతంగా నిర్వహించాలి ● జూలపల్లి మండలంలోని వడ్కాపూర్, మండల కేంద్రంలోని మక్కల కేంద్రాలు, ధర్మారం మార్కెట్ యార్డు కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ● జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాలో ధాన్యం, మక్కల కొనుగోళ్లు, లిఫ్టింగ్ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా రైతులకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జూలపల్లి మండలంలోని వడ్కాపూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, జూలపల్లి మండల కేంద్రంలోని మక్కల (మొక్కజొన్న) కొనుగోలు కేంద్రాలను, అలాగే ధర్మారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఉన్న వరి ధాన్యం, మక్కల కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి కొనుగోలు పరిస్థితులను, నిల్వలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల వద్ద మక్కల లోడింగ్ ప్రక్రియను వెంటనే చేపట్టాలని సూచించారు. రవాణా పరంగా వాహనాల కొరత సమస్య తలెత్తకుండా చూడాలని, లారీల లభ్యత తక్కువగా ఉన్నచో ప్రత్యామ్నాయంగా స్థానికంగా అందుబాటులో ఉన్న ట్రాక్టర్లను ఉపయోగించుకొని మక్కల రవాణా వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం ధర్మారం మార్కెట్ యార్డును పరిశీలించిన కలెక్టర్ కేంద్రాలకు వచ్చే ధాన్యంలో తేమ శాతాన్ని పరిశీలించి, నిబంధనల ప్రకారం కొనుగోళ్లు సజావుగా సాగేలా చూడాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు, రవాణా ప్రక్రియలను సమన్వయంతో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జూలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మ పోచాలు, జూలపల్లి తహశీల్దార్ దత్తు ప్రసాద్, వివిధ శాఖల అధికారులు తదితరులు, జిల్లా కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

# గోవింద నామస్మరణలతో మారుమోగిన చిట్కుల్

● వైభవంగా శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీనివాస కళ్యాణం ● లోకక్షేమార్థం నీలం కవిత - మధు దంపతుల మహా సంకల్పం







**పటాన్చెరు,మే 16(ది క్రైమ్ న్యూస్):** పటాన్చెరు నియోజకవర్గంలోని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ గ్రామం శుక్రవారం సాయంత్రం భక్తిరసంతో నిండిపోయింది. ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయ ప్రాంగణం మినీ తిరుపతిని తలపించేలా అలంకరించబడగా, గోవింద నామస్మరణలతో పరిసరాలన్నీ మారుమోగాయి. మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ నీలం మధు ముదిరాజ్ -- నీలం కవిత దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా సాగింది. ఫసల్వాది జ్యోతిర్వాస్తు పీఠం మహేశ్వర సిద్ధాంతి శర్మ, భూపతి స్వామి ఆశీస్సులతో, సిరిసిల్ల బీటుకూరి నవీన్ ఆచార్య పర్యవేక్షణలో ఈ మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, లోకక్షేమం చేకూరాలని నీలం కవిత – మధు దంపతులు సంకల్పించారు. ఉదయం నుంచే మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్ఛారణలతో ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయింది. పట్టువస్త్రాలు, ఆభరణాలతో అలంకరించిన స్వామివారి ఉత్సవ విగ్రహాలను వేదికపైకి తీసుకురాగానే "గోవిందా... గోవిందా..." నినాదాలతో భక్తజనం పరవశించిపోయారు. విఘ్నేశ్వర పూజతో ప్రారంభమైన కళ్యాణ మహోత్సవంలో పుణ్యాహవాచనం, విష్వక్సేన ఆరాధన, అంకురార్పణ, కంకణధారణ వంటి పవిత్ర ఘట్టాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం జీలకర్ర బెల్లం, మాంగల్యధారణ కార్యక్రమాలు భక్తులను ఆధ్యాత్మిక భావోద్వేగానికి గురి చేశాయి. స్వామివారికి నీలం కవిత -- మధు దంపతులు ముత్యాల తలంబ్రాలు సమర్పించి ప్రత్యేక భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ... "శ్రీవారి కృపాకటాక్షాలు రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి ఇంట్లో సుఖశాంతులు నెలకొనాలని ఈ కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించాం. ప్రజా సేవలో మాకు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం మానసిక ప్రశాంతతను అందించింది. రాజకీయాలకు అతీతంగా ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటాం" అని తెలిపారు. ఈ మహోత్సవాన్ని తిలకించేందుకు చిట్కుల్, పటాన్చెరు, ఇస్నాపూర్, ముత్తంగి తదితర ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించి, స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి టీజీఐఐసీ చైర్మన్, డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, పటాన్చెరు ఇన్చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్, మెదక్ డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, మహిళా కమిషన్ సభ్యురాలు శశికళ యాదవ్ రెడ్డి, సిద్దిపేట ఇన్చార్జ్ పూజల హరికృష్ణ, పటాన్చెరు ఏఎంసీ చైర్మన్ శివానందం, పటాన్చెరు డీఎస్పీ ప్రభాకర్, సీఐ వినాయక్ రెడ్డి తదితర ప్రముఖులు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. భక్తుల జయజయధ్వానాలు, వేదఘోషలు, గోవింద నామస్మరణలతో చిట్కుల్ గ్రామం ఆధ్యాత్మిక సాగరంగా మారిపోయింది.

# అన్నప్రసాద వితరణ అభినందనీయం

## ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రతీ నెల అమావాస్యను పురస్కరించుకొని గాయత్రీ సేవా సమితి ద్వారా అన్నప్రసాద వితరణ చేయడం అభినందనీయమని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పేర్కొన్నారు. శనివారం పెద్దపల్లి జెండా చౌరస్తా వద్ద గాయత్రీ సేవా సమితి ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వ విప్ విజయ రమణారావు ముఖ్య అతిథిగా హాజరై అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతీనెల అమావాస్య సందర్భంగా అన్నప్రసాద వితరణ చేయడం ద్వారా 35వ నెలను పూర్తి చేసుకోవడం గొప్ప విషయమన్నారు. దాతలుగా వ్యవహరించిన ఆవునూరి త్రివేణి– రవి కుమార్ దంపతులు కీ.శే. ఆవునూరి వెంకటేశం జ్ఞాపకార్థం అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. గత 34 నెలలుగా దాతల సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని వ్యవస్థాపక అధ్యక్షులు కాసనగొట్టు వినయ్ తెలిపారు. అనంతరం వేసవి దృష్ట్యా ప్రజలకు మజ్జిగ పంపిణీ కూడా చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లన్న, కౌన్సిలర్లు మంథని నర్సింగ్, దొడ్డుపల్లి జగదీష్, సేవా సమితి ప్రధాన కార్యదర్శి రావికంటి రాజు, ఉపాధ్యక్షులు చిట్టిమల్ల రవిప్రసాద్, కోశాధికారి కటకం సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ నాగమల్ల శ్రీనివాస్, బొల్లం ఆంజనేయులు, సభ్యులు ముస్త్యాల ప్రదీప్, తొడుపునూరి వెంకటేశం, సంకీస ఆంజనేయులు, కముటాల గురుచరణం,నార్లరమేష్,అల్లెంకిమారుతీలు పాల్గొన్నారు.

# ఘనంగా రావుల రమేష్ పుట్టినరోజు వేడుకలు





**తిమ్మాపూర్, మే16(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు రావుల రమేష్ పుట్టినరోజు వేడుకలను నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. నాయకులు రావుల రమేష్ చేత కేక్ కట్ చేయించి శాలువాలు కప్పి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.రావుల రమేష్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి ప్రజా సేవలో మరిన్ని ఉన్నతపదవులతో మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని నాయకులు కోరారు.పొన్నం అనిల్ గౌడ్,ల్యాగల వీరారెడ్డి, సర్పంచులు ఎలుక ఆంజనేయులు,తాట్ల తిరుపతి, గాండ్ల శ్రీనివాస్, ఆవుదుర్తి రాంకిషన్,దుర్గం శ్రీనివాస్, గుజ్జుల ప్రణీత్ రెడ్డి,మామిడి సతీష్, ఫ్యాక్స్ చైర్మెన్ గుజ్జుల రవీందర్ రెడ్డి,రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సాయిల్ల కొమురయ్య, పెట్టం రమేష్, నార్ల అశోక్ తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని సిపిఐ డిమాండ్



**కరీంనగర్ టౌన్ మే16(ది క్రైమ్ న్యూస్):** కేంద్ర ప్రభుత్వం విపరీతంగా పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో నగరంలోని కమాన్ చౌరస్తా వద్ద శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, ప్రధాని దిష్టిబొమ్మను నాయకులు దగ్ధం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ, పెరిగిన ఇంధన ధరల వల్ల సామాన్య, మధ్యతరగతి ప్రజలపై తీవ్ర భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ ప్రజల జేబు ఖాళీ చేస్తోందని మండిపడ్డారు. ఇప్పటికైనా పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోకపోతే రానున్న రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ, కౌన్సిల్ సభ్యులు బోయిని అశోక్, టేకుమల్ల సమ్మయ్య, కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, బామండ్లపల్లి యుగేందర్, కొట్టె అంజలి, బూడిద సదాశివ, ప్రముఖ నాయకులు గామినేని సత్యం, బాకం ఆంజనేయులు, చెంచల మురళి, నునావత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొని తమ నిరసనను తెలియజేశారు.

# మధ్యతరగతి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి శిక్షణే లక్ష్యం

## గ్రావిటీ అకాడమీ పోస్టర్ ఆవిష్కరణలో డాక్టర్ శ్రీనివాస్




**కరీంనగర్, మే16(ది క్రైమ్ న్యూస్):** కుటుంబాల విద్యార్థులకు ఉన్నత విలువలతో కూడిన విద్యాబోధనను అందుబాటులోకి తేవడమే ధ్యేయంగా కరీంనగర్‌లో గ్రావిటీ అకాడమీని ఏర్పాటు చేసినట్లు సంస్థ నిర్వాహకులు తెలిపారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డ్ సమీపంలో గల బడ్జెట్ ప్రైవేట్ హోటల్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో గ్రావిటీ అకాడమీ నూతన పోస్టర్‌ను డాక్టర్ శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. కరీంనగర్ ప్రాంతం నుండి ఉత్తమమైన వైద్యులు, ఇంజనీర్లు, చార్టర్డ్ అకౌంటెంట్లను దేశానికి అందించాలనే బలమైన సంకల్పంతో ఈ సంస్థను స్థాపించామని పేర్కొన్నారు. ముఖ్యంగా ట్రిబుల్ ఐటీటి జేఈఈ, నీట్ , సీఏ , సీపీటీ వంటి ప్రతిష్టాత్మక పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు అత్యంత తక్కువ ఫీజులతోనే నాణ్యమైన, అత్యుత్తమ కోచింగ్ అందిస్తామని స్పష్టం చేశారు. కరీంనగర్ నడిబొడ్డున నాణ్యమైన విద్యను అందించడమే తమ ముందున్న ప్రధాన లక్ష్యమని, విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ సువర్ణావకాశాన్ని మరియు గ్రావిటీ శిక్షణ అకాడమీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రావిటీ అకాడమీ నిర్వాహకులతో పాటు డాక్టర్ శ్రీనివాస్, సుజాత, గిరి ప్రసాద్ రెడ్డి, దిలీప్ రెడ్డి, ఉరుమల్ల విశ్వం, గవ్వ వంశీధర్ రెడ్డి, కిమ్ ఫహాద్, అనిల్, శ్యాంసుందర్ రెడ్డి, భార్గవి, పావని, శ్రీనివాస్ గౌడ్, విజయ్, అకాడమీ యాజమాన్య ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో మూడవ వారం అన్నదాన కార్యక్రమం



**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మూడవ వారం అన్నదాన కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ అట్టేపల్లి రామప్రభు నేతృత్వంలో జరిగిన ఈ సేవా కార్యక్రమంలో ఏఆర్పీ బృంద సభ్యులు సేవాభావంతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పేదలు, నిరుపేదలు, అవసరమైన వారికి ఆహారం అందించడం మానవ సేవలో గొప్ప కార్యక్రమమని ఈ సందర్భంగా అట్టేపల్లి రామప్రభు తెలిపారు. సమాజంలో ఎవరూ ఆకలితో ఉండకూడదనే ఉద్దేశంతో ప్రతి వారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అండగా నిలుస్తామని అన్నారు. అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ప్రజలు ట్రస్ట్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్పీ బృంద సభ్యులు, ట్రస్ట్ ప్రతినిధులు, స్థానిక నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి ఆక్రమణ చట్టరీత్యా శిక్షార్హము

● 48 ఎకరాల ప్రభుత్వ భూమి తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి... ● ప్రభుత్వ భూములపై అక్రమ ఆక్రమణలు, చట్టవిరుద్ధ పట్టాలపై కఠిన చర్యలు ●జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నర్సింగాపూర్ గ్రామ శివారులోని సర్వే నెం. 273లో ప్రభుత్వ భూములపై జరిగిన అక్రమ ఆక్రమణలు, చట్టవిరుద్ధ రికార్డు నమోదులపై విచారణ చేపట్టి ప్రభుత్వం తగు చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్వే నెం. 273లో మొత్తం 130.00 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా, అందులో దాదాపు 59.00 ఎకరాలు కాస్తులో ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. అందులో సుమారు 48.00 ఎకరాల భూమిని 23 మంది రైతులు అసైన్మెంట్ కమిటీ ఆమోదం లేకుండానే రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయించుకుని మొఖాపై సాగు చేస్తున్నట్లు విచారణలో తేలినట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో 1905 ప్రకారం సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేసి విచారణ నిర్వహించిన అనంతరం, రికార్డులను సమగ్రంగా పరిశీలించి వారు పొందిన పట్టాదారు హక్కులు చెల్లవని నిర్ధారించినట్లు తెలిపారు. తదనంతరం ధర్మారం తహశీల్దార్, ఆధ్వర్యంలో సుమారు 48.00 ఎకరాల ప్రభుత్వ భూమిని గట్లు చదును చేసి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ భూమి ఆక్రమణ చట్టరీత్యా శిక్షార్హమని హెచ్చరిస్తూ హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.జిల్లాలో ఎవరైనా ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించి ఉన్నా, చట్టవిరుద్ధంగా రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయించుకుని ఉన్నా, స్వచ్ఛందంగా సంబంధిత తహశీల్దార్ల ద్వారా ప్రభుత్వానికి అప్పగించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. లేనిపక్షంలో గుర్తించిన వెంటనే అక్రమ పట్టాలను రద్దు చేసి భూములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవడంతో పాటు సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన, క్రిమినల్ చర్యలు కూడా తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష హెచ్చరించారు.

# “అక్షర జ్యోతి వెలిగిస్తున్న ఉల్లాస్....

### అమ్మకు అక్షరమాల కార్యక్రమంపై రిసోర్స్ పర్సన్స్‌కు అవగాహన శిక్షణ




**నల్గొండ జిల్లా ప్రతినిధి: మే 16 (ది క్రైమ్ న్యూస్):** హాలియా మున్సిపాలిటీ కార్యాలయంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో “అమ్మకు అక్షరమాల (ఉల్లాస్)” కార్యక్రమానికి సంబంధించిన మెప్మా రిసోర్స్ పర్సన్స్, ఎస్ఎల్ఎఫ్ అధ్యక్షులు, ఓబీ సభ్యులకు అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హాలియా మున్సిపల్ కమిషనర్ కే. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ చదువు రాని వారికి అక్షరజ్ఞానం అందించి, చదవడం, రాయడం, అంకెలను గుర్తించడం వంటి ప్రాథమిక విద్యను నేర్పడమే ఉల్లాస్ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. నిరక్షరాస్యత వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహిళలకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. మహిళా సాధికారతలో భాగంగా 18 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళలకు అక్షరజ్ఞానం అందించి వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని వివరించారు. ఈ కార్యక్రమంలో మెప్మా టీఎంసీ పద్మ, శివకుమార్, రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు. ఉత్సాహంగా పనిచేసిన రిసోర్స్ పర్సన్స్‌కు బహుమతులు కార్యక్రమం అనంతరం టీఎంసీ పద్మ తన సొంత ఖర్చులతో రిసోర్స్ పర్సన్స్ మరింత ఉత్సాహంతో పనిచేయాలని ప్రోత్సహిస్తూ, ఇచ్చిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేసిన ఆర్‌పీలకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రథమ బహుమతి బి. శ్రీవాణి, ఎన్. సుశీల ద్వితీయ బహుమతి ఎన్. పద్మ, ఏ. నాగరాణి, తృతీయ బహుమతి, జి. ప్రమీల, ఆర్. రేణుక

# డ్రైనేజీ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడమే ప్రధాన లక్ష్యం

● పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** భూగర్భ డ్రైనేజీ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడమే తమ ప్రధాన లక్ష్యమని, ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిగణలోకి తీసుకుని ప్రత్యేక చొరవతో ఈ పనులను ప్రారంభించామని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. శనివారం మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్, మాతృశ్రీ నగర్ కాలనీలలో రూ.75 లక్షల అంచనా వ్యయంతో చేపట్టబోయే భూగర్భ డ్రైనేజీ (యూజీడీ) నిర్మాణ పనులకు పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ జలమండలి అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. గోకుల్ ప్లాట్స్ కాలనీలో రూ.15 లక్షలు, మాతృశ్రీ నగర్ కాలనీలో రూ.60 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఈ పనులు కాలనీవాసుల ఎన్నో ఏళ్ల సమస్యలకు పరిష్కారం కానున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి వంటి మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతి కాలనీని సమస్యల రహిత ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దడమే లక్ష్యమని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు మంచి నీటి పైప్‌లైన్ పనులను కూడా చేపడుతున్నామని వెల్లడించారు. యూజీడీ నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అధికారులకు సూచించిన గాంధీ, పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు జీఎం హరిశంకర్, డీజీఎం నరేందర్, మేనేజర్ సలోమని, నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లి ఆదర్శ విద్యార్థినికి విద్యాశాఖ నగదు పురస్కారం




**మానకొండూర్, మే16(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం పోచంపల్లి ఆదర్శ పాఠశాల విద్యార్థిని పిల్లి అంజలి ఇంటర్ సిఈసి ద్వితీయ సంవత్సరం పరిక్షల్లో రాష్ట్ర స్థాయిలో విశేష ప్రతిభ కనబర్చినందుకు గాను విద్యాశాఖ నగదు పురస్కారాన్ని అందించింది. హైదరాబాద్లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక విద్యావారోత్సవాల్లో భాగంగా శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు కేశవ రావు, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రానా, కమీషనర్ నవీన్ నీకోలాస్, ఉన్నత - సాంకేతిక విద్యా కమిషనర్ దేవసేన,ఆదర్శ పాఠశాలల అదనపు డైరెకర్ శ్రీనివాస్ చారీ విద్యార్థినికి 25వేల నగదు చెక్కును అందజేశారు.కో-ఆర్డినేషన్ అడిషనల్ డైరెక్టర్ లింగయ్య,డైరెక్టర్ రమేష్ కార్యక్రమంలో పాల్గొన్నారు.నగదు పురస్కారం అందుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ప్రిన్సిపాల్ పద్మశ్రీ, ఉపాధ్యాయ బృందం విద్యార్థినిని ప్రత్యేకంగా అభినందించారు.

# తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు జీఓ విడుదల

● సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఉద్యమకారులు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపునకు రాష్ట్ర ప్రభుత్వం జీఓ విడుదల చేసిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీప డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ముందు తెలంగాణ ఉద్యమకారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం అమరవీరులకు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారుల సేవలు, త్యాగాలను గుర్తిస్తూ ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసి జీఓ విడుదల చేయడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో కష్టనష్టాలను భరించిన ఉద్యమకారులకు గుర్తింపు కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు రావడం ఆనందదాయకమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణ రావు , మక్కన్ సింగ్ , ఎంపీ వంశీ గార్ల నాయకత్వంలో ఈ ప్రాంత నిజమైన ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందనే విశ్వాసం వ్యక్తం చేశారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రకటించిన హామీలను అమలు చేసి, ఉద్యమకారుల కుటుంబాలకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ నాయకులు దబ్బేటి చంద్రకళ, కందుల సదాశివ, ముల్ల మల్లేష్,అశోక్ పటేల్, ధనుంజయ, కేశవ రెడ్డి, ఉప్పల శ్రీనివాస్, మాదాల పోచాలు, మంద భాస్కర్ యాదవ్, ఎన్. రామస్వామి, కాల్వల తిరుపతి, తుమ్మల నంబరావు, రౌతు సందీప్, రూపా ఠాకూర్ సింగ్, లలిత ఠాకూర్ సింగ్, ప్రేమలత, చాట్ ఇనార్సమ్మ, ఎం.డి ఖాదా బేగం, పి. చంటమ్మ, జి. గీత, రామ లక్ష్మమ్మ, నెల్లమ్మ, పద్మ, స్నేహ, మల్లమ్మ, ఎన్. శకుంతల, గడ్డం లక్ష్మి, తుమ్మల జ్యోతి ఉద్యమకారులు పాల్గొన్నారు.


# జనప్రియ వెస్ట్ సిటీ కాలనీలో సమస్యలపై పాదయాత్ర చేసిన ఉప్పలపాటి శ్రీకాంత్



**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మియాపూర్ డివిజన్ పరిధిలోని జనప్రియ వెస్ట్ సిటీ కాలనీలో నెలకొన్న సమస్యలు, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ కాలనీ వాసులతో కలిసి శనివారం పాదయాత్ర నిర్వహించారు. కాలనీ ప్రజల విజ్ఞప్తి మేరకు పలు ప్రాంతాలను స్వయంగా పరిశీలించి సమస్యలను గుర్తించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ కాలనీలోని రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. చిన్న చిన్న సమస్యలను అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరించామని పేర్కొన్నారు. కాలనీలో పార్కు, కమ్యూనిటీ హాల్‌కు సంబంధించిన సమస్యలను కూడా పరిశీలించామని, వాటి పరిష్కారానికి త్వరలో చర్యలు తీసుకుంటామని చెప్పారు. పీఏసీ ఛైర్మెన్ ఆరెకపూడి గాంధీ సహకారంతో డివిజన్ పరిధిలో మంజూరైన అభివృద్ధి పనులను విడతల వారీగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సందీప్ రెడ్డి, గోవర్ధన్, రామలింగం గౌడ్, ఏఎస్ఎన్ మూర్తి, మహేష్ కుమార్, శ్రీనివాస్ రావు, ప్రసాద్, హరికృష్ణ, వీఆర్ శర్మ, ఈశ్వర్ రెడ్డి, నరసింహులు, సుధాకర్, శంకర్ రావు, బ్రహ్మచారి, అనిల్ కుమార్, బాలాజీ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాల ముఠా అరెస్ట్



**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** సైబరాబాద్ సైబర్ నేరాల పోలీసులు అంతర్రాష్ట్ర సైబర్ మోసాల ముఠాను అరెస్ట్ చేశారు. ఫోన్ కాల్స్ ద్వారా మోసం చేయడం, సిమ్ మార్పిడి, ఓటీపీ మళ్లింపు ద్వారా బ్యాంకు ఖాతాల నుంచి డబ్బులు కాజేస్తున్న ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో మొత్తం రూ.77,75,451 మోసం జరిగినట్లు పోలీసులు వెల్లడించారు. పోలీసుల వివరాల ప్రకారం నిందితులు తమను సిటీబ్యాంక్ క్రెడిట్ కార్డు విభాగం అధికారులమంటూ బాధితులను నమ్మించారు. టెలికాం శాఖ ధృవీకరణ పేరుతో ఈ-సిమ్‌ను సాధారణ సిమ్‌గా మార్చేలా ఒప్పించారు. అనంతరం హానికర సాఫ్ట్‌వేర్ ఉన్న మొబైల్ ఫోన్లను కొరియర్ ద్వారా పంపించి, వాటిలో సిమ్ కార్డులు వాడేలా చేశారు. దీంతో బాధితులకు వచ్చే ఓటీపీలు, బ్యాంకింగ్ హెచ్చరిక సందేశాలు నిందితుల వద్దకు చేరి, ఖాతాల నుంచి డబ్బులు బదిలీ చేశారు. నిందితులను ట్రాన్సిట్ వారెంట్‌పై తీసుకొచ్చి న్యాయస్థాన అదుపుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లో నిర్వహించిన సోదాల్లో రూ.15 లక్షల నగదు, మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్, సిమ్ కార్డులు స్వాధీనం చేసుకున్నారు. ప్రజలు ఓటీపీలు, బ్యాంకింగ్ వివరాలు, సిమ్‌కు సంబంధించిన సమాచారం ఎవరితోనూ పంచుకోవద్దని, తెలియని వ్యక్తులు పంపిన మొబైల్ పరికరాల్లో సిమ్ కార్డులు వాడవద్దని సైబర్ నేరాల పోలీసులు సూచించారు.

# విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయాలి

### సంస్కృతిక వారసత్వాన్ని కొనసాగించాలి: నగర మేయర్ శ్రీ కొలగాని శ్రీనివాస్





**కరీంనగర్ టౌన్, మే16(ది క్రైమ్ న్యూస్):** విద్యార్థులు చదువుతో పాటు కళలు, సంస్కృతి, సాంప్రదాయాలపై అవగాహన పెంచుకోవాలని, మన సంస్కృతిక వారసత్వాన్ని భావి తరాలకు అందించాలని కరీంనగర్ నగర మేయర్ శ్రీ కొలగాని శ్రీనివాస్ పిలుపునిచ్చారు.విద్యా వారోత్సవాల్లో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ‘ఆర్ట్ క్రాఫ్ట్, కల్చరల్ దినోత్సవం’లో మేయర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి అశ్విని నానాజీ వాడేకార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీయడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. జవహర్ బాల భవన్, కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అద్భుతంగా ఉన్నాయని అభినందించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన ఆర్ట్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్‌ను మేయర్ ఆసక్తిగా తిలకించి, విద్యార్థుల ప్రతిభను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జవహర్ బాల భవన్ సిబ్బంది శ్రీమతి మంజుల, శ్రీధర్, రాధాకృష్ణ, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు శ్రీ డి. శ్రీనివాస్, అశోక రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్, ఉమారాణి, వివిధ మండలాల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లుల్లో తహశీల్దార్ ఆకస్మిక తనిఖీ...



**మానకొండూర్, మే16(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం సదాశివపల్లి శివారులోని బాలాజీ, రేవతి రైస్ మిల్లులను సివిల్ సప్లై ఉప తహశీల్దార్ సురేందర్ తో కలిసి తహశీల్దార్ విజయ్ కుమార్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.మిల్లుల వద్ద అన్లోడింగ్ కాకుండా ఉన్న ధాన్యంపై ఆరా తీసీ, తక్షణమే దాన్యం కోనుగోలును వేగవంతం చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని మిల్లర్లను తహశీల్దార్ ఆదేశించారు.

# బ్యాంకులు, జ్యువెలరీ షాపుల యాజమాన్యాలకు

# కీలక రక్షణ సూచనలు జారీ

- **24 గంటల పెట్రోలింగ్, విస్తృత నాకాబందీలతో అప్రమత్తమైన పోలీస్ యంత్రాంగం**
- **అనుమానాస్పద సమాచారాన్ని వెంటనే 'డయల్ 100/112' కు తెలియజేయాలని విజ్ఞప్తి**





**కరీంనగర్, మే16(ది క్రైమ్ న్యూస్):** ఇటీవల కాలంలో అంతరాష్ట్ర సాయుధ ముఠాలు బ్యాంకులు, జ్యువెలరీ షాపులు, ఆర్థిక సంస్థలను లక్ష్యంగా చేసుకుని నేరాలకు పాల్పడుతున్న నేపథ్యంలో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అత్యంత కట్టుదిట్టమైన ముందస్తు భద్రతా చర్యలు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల పీఎంజే జ్యువెలర్స్ లో జరిగిన ఘటనను దృష్టిలో ఉంచుకుని, కమిషనరేట్ పరిధిలోని అన్ని వ్యాపార, ఆర్థిక సంస్థల యాజమాన్యాలు, సెక్యూరిటీ ఏజెన్సీలు కింది రక్షణ సూచనలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. సంస్థల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, క్యాష్ కౌంటర్లు, లాకర్ రూములు కవర్ అయ్యేలా హై-రిజల్యూషన్ నైట్ విజన్ సీసీటీవీ కెమెరాలను నిరంతర విద్యుత్ బ్యాకప్‌తో ఏర్పాటు చేసుకోవాలని, వాటి ఫుటేజీని కనీసం 90 రోజుల పాటు భద్రపరచాలని సూచించారు. సమీప పోలీస్ స్టేషన్, కంట్రోల్ రూమ్‌లకు అనుసంధానించబడిన బర్గర్ అలారాలు, పానిక్ బటన్లను అమర్చడంతో పాటు, గుర్తింపు పొందిన శిక్షణ కలిగిన సెక్యూరిటీ గార్డులను వీలైనంత వరకు సాయుధ సిబ్బందిని నియమించుకోవాలని స్పష్టం చేశారు. అలాగే, లోపలి ప్రాంగణంలోకి అనవసరమైన వ్యక్తుల రాకపోకలను నియంత్రించాలని, నగదు లేదా బంగారం రవాణా సమయాల్లో తీవ్ర గోప్యత పాటించాలని, సంస్థల్లో పనిచేసే రెగ్యులర్, తాత్కాలిక సిబ్బందికి పోలీస్ వెరిఫికేషన్ తప్పనిసరిగా చేయించాలని ఆదేశించారు. హెల్మెట్ ధరించి అనవసరంగా లోపలికి వచ్చే వారి పట్ల, పరిసరాల్లో రెక్కీ నిర్వహిస్తున్నట్లు అనుమానం వచ్చే వారి పట్ల యాజమాన్యాలు, సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో సాయుధ నేరగాళ్లను నేరుగా ఎదుర్కొని ప్రాణాల మీదకు తెచ్చుకోకుండా, కస్టమర్ల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. మరోవైపు, అంతరాష్ట్ర ముఠాల కదలికలను అణచివేసేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృతమైన నిఘా చర్యలు చేపట్టినట్లు సీపీ వివరించారు. వాణిజ్య సముదాయాలు, బ్యాంకులు, ఏటీఎం పరిసరాల్లో బ్లూ కోల్ట్స్, పెట్రోలింగ్ వాహనాల ద్వారా 24 గంటల నిరంతర పెట్రోలింగ్ ముమ్మరం చేశామన్నారు. నగర ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, జాతీయ రహదారులపై ఆకస్మిక నాకాబందీలు, ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతరాష్ట్ర ముఠాలు, చోరీ సొత్తును కొనుగోలు చేసేవారిపై నిఘా ఉంచేందుకు స్పెషల్ బ్రాంచ్, టాస్క్ ఫోర్స్, లోకల్ పోలీసులు సమన్వయంతో పనిచేస్తున్నారని, పొరుగు జిల్లాలు, ఇతర రాష్ట్రాల పోలీస్ ఏజెన్సీలతో నిరంతరం సమాచారాన్ని పంచుకుంటున్నట్లు పేర్కొన్నారు. నగరంలోని లాడ్జీలు, హోటళ్లు, అద్దె ఇళ్లు మరియు కొత్తగా వలస వచ్చిన అనుమానాస్పద వ్యక్తుల వివరాలను సేకరించి ముమ్మరంగా తనిఖీలు (వెరిఫికేషన్ డ్రైవ్స్) చేస్తున్నామని, పాత నేరస్థుల కదలికలపై ప్రత్యేక సాంకేతిక నిఘా ఉంచామని తెలిపారు. అంతరాష్ట్ర వ్యవస్థీకృత నేరాలను సమర్థవంతంగా అడ్డుకోవడంలో ప్రజల, వ్యాపారుల సహకారం ఎంతో కీలకమని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. పరిసర ప్రాంతాల్లో ఎలాంటి అనుమానాస్పద కదలికలు కనిపించినా, గుర్తుతెలియని వ్యక్తులు నిఘా వేసినట్లు గమనించినా, లేదా అనుమానాస్పద వాహనాలు నిలిపి ఉంచినా వెంటనే పోలీసులకు లేదా 'డయల్ 100/112' కు సమాచారం అందించి సహకరించాలని కోరారు. శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల ఆస్తుల రక్షణకు కరీంనగర్ పోలీస్ యంత్రాంగం పూర్తి అంకితభావంతో పనిచేస్తుందని సీపీ స్పష్టం చేశారు.

# బస్టాండులో ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి పట్టణంలోని ఐటిఐ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొట్టే లక్ష్మయ్య - మంగాదేవి దంపతుల 39వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా శనివారం పెద్దపల్లి ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. వేసవి దృశ్య ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు ఐటిఐ వాకర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం వద్ద మజ్జిగ కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాకర్స్ ఇంటర్నేషనల్ డిప్యూటీ గవర్నర్ అన్నేడి వెంకటరెడ్డి మాట్లాడుతూ ముందుగా కొట్టే దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతూ వాకర్స్ ఇంటర్నేషనల్ అనే సంస్థ ప్రపంచ వ్యాప్తంగా 1600 వాకర్స్,యోగా, లాఫింగ్, సైక్లింగ్, వ్యాయామ క్లబ్బులు మొదలైనవి ఉన్నవని ఈ క్లబ్బుల లోని సభ్యులందరూ వారి వారి ఆరోగ్యం కాపాడుకుంటూ స్నేహభావంతో ఒకరినొకరు కలిసిమెలిసి ఉంటూ సమాజ కార్యక్రమాలలో తమ వంతుగా బీద ప్రజలకు సందర్భాలను బట్టి సహాయము చేస్తుంటారని పేర్కొన్నారు. ఈ సంవత్సరమే వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 304కరీంనగర్ కేంద్రంగా ఏర్పడ్డదని, దీనికి గవర్నర్గా అన్నమనేని సుధాకర్ రావు ఎన్నిక కాబడ్డారని,ప్రస్తుతం ఇందులో 50 వాకర్స్ క్లబ్బులు ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఐటిఐ గ్రౌండ్ వాకర్స్కు 90 లక్షలతో పక్కా వాకింగ్ ట్రాక్, లైటింగ్, స్విమ్మింగ్ పూల్, జిమ్ ఐటమ్స్ మొదలైనవి కోట్ల రూపాయలతో ఏర్పాటు చేస్తున్నారని ఇందుకుగాను మాట ఇచ్చిన ప్రకారం పెద్దపల్లి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారని పేర్కొన్నారు. వాకర్స్ సభ్యులకు అన్ని విధాల సహకరిస్తున్న స్థానిక ఎమ్మెల్యే గారికి మున్సిపల్ చైర్ పర్సన్ నుగిల్లా మల్లన్న గారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ నాయకులు సిహెచ్ రాజమల్లు, కొమ్ము సుధాకర్, వి. దశరథం, టి. సత్తయ్య, రమేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి ఆశీర్వాదం తీసుకున్న గుజ్జర్లపూడి రాంబాబు



**ఖమ్మం ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ బలరాం నాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నూతనంగా నియమించబడిన గుజ్జర్లపూడి రాంబాబు కామేపల్లి మండలానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నేతలు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కార్యదర్శి షేక్ పతే మహమ్మద్, ఏపూరి మహేందర్, తోటకూరి శివయ్య, పిఎసిఎస్ అధ్యక్షులు ధనియా కుల హనుమంతరావు, ఇల్లందు ఏఎంసీ డైరెక్టర్ గబ్రు నాయక్ తో కలిసి హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేకంగా శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. పార్టీ మనుగడకు చిత్తశుద్ధితో పనిచేయాలని, వర్గాల కతీతంగా పార్టీని అభివృద్ధి చేయాలని, ఎప్పటికప్పుడు పార్టీ పెద్దల యొక్క సలహాలు సూచనలు స్వీకరించి మీ బాధ్యతను నిర్వహించాలని, సూచించారు. మీరు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని, ఎప్పటికప్పుడు మీ సలహాలు స్వీకరిస్తానని, పార్టీ మనుగడ కోసం కృషి చేస్తానని రాంబాబు తెలిపారు.

# బండి భగీరథను వెంటనే అరెస్ట్ చేయాలి

**పి.వై.ఎల్. రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వి. రాకేష్ డిమాండ్**




**ఖమ్మం ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** కామేపల్లి: మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన కేంద్ర మంత్రి కుమారుడు బండి భగీరథను తక్షణమే అరెస్ట్ చేసి, పోక్సో కేసు నమోదు చేయాలని ప్రగతిశీల యువజన సంఘం (పి.వై.ఎల్) రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వి. రాకేష్ డిమాండ్ చేశారు. శనివారం కామేపల్లి మండల కేంద్రంలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్, పి.వై.ఎల్, పి ఓ డబ్ల్యూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించి, దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎన్.వి. రాకేష్ మాట్లాడుతూ దేశంలో చట్టం అందరికీ సమానంగా ఉండాలని, కేంద్ర మంత్రి కొడుకైనంత మాత్రాన విచారణ పేరుతో కాలయాపన చేస్తూ కేసును నీరు కార్చడం సరికాదని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తండ్రి అధికార హోదాను అడ్డుపెట్టుకుని తప్పు చేసిన వారిని వెనకేసుకురావడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా నిందితుడిని వెంటనే జైలుకు పంపాలని, బాధితురాలికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు సోని, రమాదేవి, త్రివేణి, సుభద్ర, పాషా తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా అడిచెర్ల రాజు నియామకం



**కరీంనగర్ టౌన్, మే16(ది క్రైమ్ న్యూస్):** భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా కరీంనగర్ జిల్లాకు చెందిన ప్రముఖ నాయకుడు అడిచెర్ల రాజు నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ తెలంగాణ రాష్ట్ర పార్టీ అధికారిక నియామక ఉత్తర్వులను విడుదల చేసింది. తన నియామకంపై అడిచెర్ల రాజు స్పందిస్తూ.. తనపై నమ్మకంతో ఓబీసీ మోర్చా రాష్ట్ర కమిటీలో ఆఫీస్ బేరర్‌గా సేవలందించే అవకాశం కల్పించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన నియామకానికి సహకరించిన కరీంనగర్ జిల్లా, రాష్ట్ర బీజేపీ నాయకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మరియు కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి, ముఖ్యంగా ఓబీసీ మోర్చాను మరింత ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తన వంతు శాయశక్తులా కృషి చేస్తానని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ఓబీసీ వర్గాలకు చేరవేయడమే లక్ష్యంగా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.

# ఖమ్మం కార్పొరేషన్ పై పర్యవేక్షణ కరవ

**ఐ యూ ఎం ఎల్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు షేక్ బాజీ బాబా**





**ఖమ్మం ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్ ):** ఖమ్మం కార్పొరేషన్ పై పర్యవేక్షణ కొరవడిందని, శానిటేషన్ వ్యవస్థను పూర్తిగా గాలికి వదిలేసారని, పట్టించుకునే నాధుడే లేరని, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐ యూ ఎం ఎల్) పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ బాజీ బాబా ఆరోపించారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల అన్ని డివిజన్ లలో పారిశుద్ధ్యం పడక వేసిందని, కార్పొరేషన్ లో ఉన్న వాహనాలు కూడా మరమ్మత్తుల్లో ఉన్నాయని, దీని ద్వారా ఖమ్మం పట్టణంలో అధికారుల నిర్లక్ష్యం వల్ల ఎక్కడికక్కడ పారిశుద్ధ లోపం స్పష్టంగా కనబడుతుందని ఆయన అన్నారు. కార్మికుల శ్రమలు తగ్గించేందుకు పట్టణంలోని రోడ్లు శుభ్రంగా ఉంచే దిశగా లక్షలాది రూపాయలు పోసి కార్పొరేషన్ అధికారులు ఆధునిక నైపుణ్యం కలిగిన "స్వీపింగ్" వాహనాలను కొనుగోలు చేసినప్పటికీ, నిర్లక్ష్యంతో ఎక్కడికక్కడ వదిలేయడంతో అవి రోడ్లమీద అలాగే దర్శనమిస్తున్నాయి. కనీసం వాటిని మరమత్తులు చేయించి, నడిపించాల్సిన అధికారులు నిర్లక్ష్యంతో వ్యవహరించడం వల్ల బైపాస్ రోడ్ లో స్వీపింగ్ వాహనము అలాగే ఉంది. కావున మంత్రి తుమ్మల, కమిషనర్ ప్రత్యేకమైన చర్యలు తీసుకొని ఒక ప్రత్యేక సమావేశాన్ని అధికారులతో ఏర్పాటు చేసి వెంటనే డివిజన్ లలో పారిశుద్ధ్య లోపాలను సరి చేసి కార్పొరేషన్ అభివృద్ధి కోసం కృషి చేయాలని ఆయన అన్నారు.

# ఖమ్మం కార్పొరేషన్ పై పర్యవేక్షణ కరవ

**ఐ యూ ఎం ఎల్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు షేక్ బాజీ బాబా**





**ఖమ్మం ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్ ):** ఖమ్మం కార్పొరేషన్ పై పర్యవేక్షణ కొరవడిందని, శానిటేషన్ వ్యవస్థను పూర్తిగా గాలికి వదిలేసారని, పట్టించుకునే నాధుడే లేరని, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐ యూ ఎం ఎల్) పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ బాజీ బాబా ఆరోపించారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల అన్ని డివిజన్ లలో పారిశుద్ధ్యం పడక వేసిందని, కార్పొరేషన్ లో ఉన్న వాహనాలు కూడా మరమ్మత్తుల్లో ఉన్నాయని, దీని ద్వారా ఖమ్మం పట్టణంలో అధికారుల నిర్లక్ష్యం వల్ల ఎక్కడికక్కడ పారిశుద్ధ లోపం స్పష్టంగా కనబడుతుందని ఆయన అన్నారు. కార్మికుల శ్రమలు తగ్గించేందుకు పట్టణంలోని రోడ్లు శుభ్రంగా ఉంచే దిశగా లక్షలాది రూపాయలు పోసి కార్పొరేషన్ అధికారులు ఆధునిక నైపుణ్యం కలిగిన "స్వీపింగ్" వాహనాలను కొనుగోలు చేసినప్పటికీ, నిర్లక్ష్యంతో ఎక్కడికక్కడ వదిలేయడంతో అవి రోడ్లమీద అలాగే దర్శనమిస్తున్నాయి. కనీసం వాటిని మరమత్తులు చేయించి, నడిపించాల్సిన అధికారులు నిర్లక్ష్యంతో వ్యవహరించడం వల్ల బైపాస్ రోడ్ లో స్వీపింగ్ వాహనము అలాగే ఉంది. కావున మంత్రి తుమ్మల, కమిషనర్ ప్రత్యేకమైన చర్యలు తీసుకొని ఒక ప్రత్యేక సమావేశాన్ని అధికారులతో ఏర్పాటు చేసి వెంటనే డివిజన్ లలో పారిశుద్ధ్య లోపాలను సరి చేసి కార్పొరేషన్ అభివృద్ధి కోసం కృషి చేయాలని ఆయన అన్నారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి బలవన్మరణం

**శంకరపట్నం,మే16(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం ఆముదాలపల్లిలో ఓ వ్యక్తి పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతిచెందాడు. గ్రామానికి చెందిన అనుకూరి రమణ రెడ్డి (42)అనే వ్యక్తి ఆర్థిక ఇబ్బందుల కారణంగా శుక్రవారం సాయంత్రం పురుగుల మందు తాగగా గమనించిన కుటుంబీకులు వరంగల్ ఎంజీఎంకు తరలించారు. కాగా చికిత్స పొందుతూ రమణారెడ్డి శనివారం మృతి చెందినట్లు మృతుడి భార్య అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు.

# అన్నదాతలు అధైర్య పడవద్దు ప్రతి గింజ కొనుగోలు చేస్తాం

● వడ్ల కటింగ్ లేకుండా కొనుగోలు చేసేది మన నియోజకవర్గం ● పెద్దపల్లి నియోజకవర్గంలో రైతు రాజ్యం నడుస్తుంది ● ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ వరి ధాన్యం, మక్కలు కొనుగోలు కేంద్రాలను శనివారం ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సందర్శించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణ రావు మాట్లాడుతూ వేసవికాలం ఎండ అధికంగా ఉందని దీంతో పాటు హమాలి కొరత కూడా కొంత ఉందని అన్నారు. ఐకెపి, సింగల్ విండోస్ సొసైటీ ద్వారా వరి ధాన్యం కొనుగోలు జరుగుతున్నాయని ఈ వేసవిలో నాలుగున్నర మెట్రిక్ టన్నుల వరి పండినట్లు సివిల్ సప్లై అధికారులు లెక్కలు చెబుతున్నారని అధిక ఎండా కారణంగా మిల్లులో దిగుమతికి కొంత సమయం పడుతుందని అన్నారు. మే 25వ తేదీ వరకు మూడున్నర లక్షల టన్నుల వరి ధాన్యం కొనాలని ప్రభుత్వం ,జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు కూడా దృష్టి పెట్టి పనిచేయడం జరుగుతుంది అన్నారు. ఈ నియోజకవర్గంలో మొక్క జొన్నలు కూడా 11 సెంటర్లో రైతులను తీసుకోవడం జరుగుతుందని, మొక్కజొన్న రైతులు కూడా అధైర్య పడవద్దని ఒక గింజ లేకుండా జొన్నలు కొనడం జరుగుతుంది అన్నారు. మొక్క జొన్న రైతులు గన్ని సంచులు కొనుక్కుంటే ప్రభుత్వం గన్ని సంచుల ఒక్కొక్కరికి 21 రూపాయిలు ఆ తదుపరి ఇస్తుందని సెంటర్ ఇంచార్జ్ నిర్వహణ ఖాతాలో వేస్తుందని వారు గన్నీ సంచులు కొనుక్కున్న రైతులకు ఇస్తారు అన్నారు. ప్రభుత్వం మొక్కజొన్నలకు రూపాయలు 2400 మద్దతు ధర ఇస్తుంది అన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న రాధాంతాలు రైతులు నమ్మవద్దు అన్నారు. చుట్టుప్రక్కల వరి ధాన్యం కటింగు ఉందని మన నియోజకవర్గంలో లేకపోవడంతో ప్రతిపక్షాలు ఏదోరకంగా ఎన్ని రాజకీయ కుట్రలు చేసిన రైతులు పట్టించుకోకూడదు అన్నారు. 10 సంవత్సరాలు గత ప్రభుత్వంలో రైతులు కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం కటింగు తో ఎంత ఇబ్బంది పడ్డారో మీకే తెలుసని, ప్రస్తుతం వరి ధాన్యం కటింగ్ లేకపోవడం వలన ప్రతిపక్షాలకు మింగుడు పడడం లేదు అన్నారు. ప్రస్తుతం 60 శాతం వరకు వరి ధాన్యం అమ్మడం జరిగిందని మరో 40 శాతం 15 రోజులలో పూర్తి చేయడం జరుగుతుంది అన్నారు. అనుకోకుండా వర్షం వస్తే రైతులు మొక్కలు తడవకుండా జాగ్రత్త పడాలని, మొక్కల కొనుగోలు కూడా త్వరలో పూర్తి చేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్, మార్కెట్ చైర్మన్, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచ్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులు ప్రజా భవనం ముందు నిరసన

● ప్రభుత్వం సానుకూల స్పందన ● వారం రోజులలో కమిటీ ఏర్పాటు అని హామీ





**ఖమ్మం ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ రాష్ట్ర అధ్యక్షుడు ఓరుగంటి ఆనంద్ పిలుపుమేరకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం ఆధ్వర్యంలో ఉద్యమకారులకు ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలని వివిధ జిల్లాలో ఉన్న ఉద్యమకారులందరూ హైదరాబాద్ ప్రజా భవన్ ముందు నిరసన చేశారు. ప్రభుత్వం అన్ని జిల్లాల్లో తెలంగాణ ఉద్యమకారుల ను అక్రమ అరెస్ట్ లు చేసినా కూడా పెద్ద ఎత్తున ఉద్యమకారులు ప్రజా భవన్ దగ్గరికి వెళ్ళారు. ఈ క్రమంలో నిరసన చేస్తున్న ఉద్యమకారులను పోలీస్ అధికారులు ప్రజాపాలనలో వినతి పత్రాలను స్వీకరిస్తున్న (తీసుకుంటున్న) అధికారి చిన్నారెడ్డి దగ్గరకు తీసుకొని వెళ్లారు. ఆయన సీఎం ముఖ్య కార్యదర్శి అయిన శేషాద్రి కి లెటర్ రాశారు. ఆ లెటర్ ను తీసుకొని ఉద్యమకారుల ప్రతినిధులను వెంటబెట్టుకుని పోలీసులు తమ వాహనంలో సెక్రటేరియట్ కి తీసుకెళ్లి ఆరవంతస్తులో ఉన్న సీఎం ముఖ్య కార్యదర్శి అయిన శేషాద్రి దగ్గరికి తీసుకెళ్లారు. ఆయన ఉద్యమకారులతో మాట్లాడి వారి ఆవేదనను విని ,ముఖ్యమంత్రి ఆదేశానుసారం చర్చలు జరిపారు. ఈ సమస్య ఆల్రెడీ సీఎం రేవంత్ రెడ్డి దృష్టిలో కూడా ఉందని ఒక వారం రోజులలో కమిటీని ఏర్పాటు చేసి నిజమైన ఉద్యమకారులను గుర్తించి వారికి న్యాయం జరిగేలా చేస్తామని హామీ ఇచ్చారని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు మాట్లాడుతూ జూన్ 2 లోపల స్పష్టమైన ఉద్యమకారుల గుర్తింపు కమిటీని ఏర్పాటు చేసి ఉద్యమకారులను గుర్తించి వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య, బచ్చల పద్మాచారి, కేలోత్ రవిచంద్ర చౌహాన్, మొతుకురి వెంకటాచారి, గాజుల రవి కుమార్, ఉపేందర్, రెడ్డబోయిన వరలక్ష్మి, కామని అనంతలక్ష్మి, నల్లా స్వరూప, ధనలక్ష్మీ, కమలమ్మ, ఆకారపు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మేయర్ అజయ్ యాదవ్ కృషి...

● మరో ప్రధాన రహదారి విస్తరణ,అభివృద్ధికి 3 కోట్లు.. ● బోడుప్పల్ అంబేద్కర్ విగ్రహం నుండి వరంగల్ ప్రధాన రహదారి రోడ్డుకు 3 కోట్లు.... ● పాలకవర్గం లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారమే తన లక్ష్యం ● రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్తు స్థంబాలు త్వరలో తొలగింపు ● బోడుప్పల్- చిలుకానగర్ రోడ్డు, బంగారు మైసమ్మ దేవాలయం నుండి చెంగిచెర్ల రోడ్లు పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి.... ● మంజూరుకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, మేడ్చల్ ఇంచార్జ్ మంత్రి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్‌లకు మాజీ మేయర్ అజయ్ యాదవ్ ధన్యవాధాలు తెలిపారు.





**బోడుప్పల్ (ది క్రైమ్ న్యూస్):** బోడుప్పల్ నగర అభివృద్ధిలో కీలకంగా భావిస్తున్న ప్రధాన రహదారుల విస్తరణ, అభివృద్ధి పనులకు కొత్త ఊపు వచ్చింది. నగరాభివృద్ధికి కోసం పని చేస్తున్న తోటకూర అజయ్ యాదవ్ కృషి ఫలించింది. అంబేద్కర్ విగ్రహం నుండి– వరంగల్ ప్రధాన రహదారి పనులకు 3 కోట్ల నిధులు మంజూరై టెండర్లకు సిద్ధంగా ఉందని మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ తెలిపారు.ఎన్నో సంవత్సరాలుగా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న బోడుప్పల్ అంబేద్కర్ విగ్రహం నుండి వరంగల్ ప్రధాన రహదారి వరకు ఉన్న రోడ్డు సమస్య పరిష్కార దశకు చేరుకుంది. అదే విధంగా బోడుప్పల్––చిలుకానగర్ రోడ్డు,బంగారు మైసమ్మ దేవాలయం నుండి చెంగిచెర్ల వరకు ఉన్న ప్రధాన రహదారి పనులు కూడా త్వరలో పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో ఈ రోజు తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబును బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి,సర్కిల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పక్కీర్ హరినాథ్ రెడ్డిలతో మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. బోడుప్పల్ నగరాభివృద్ధికి సహకరించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న రహదారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా వరంగల్ ప్రధాన రహదారి నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ఉన్న రహదారి ప్రాంత ప్రజలకు నిత్య సమస్యగా మారిందని, ట్రాఫిక్ ఇబ్బందులు, ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో సమస్య పరిష్కారానికి కృషి చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే కొన్ని కీలక పనులు పూర్తయ్యాయని, మిగిలిన విద్యుత్ స్థంబాల ఏర్పాటు పనులు కూడా త్వరలో పూర్తయ్యే అవకాశముందని తెలిపారు. పనులు పూర్తయిన వెంటనే రహదారి పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి వచ్చి వేలాది మంది ప్రజలకు ఊరట కలిగించనుందని చెప్పారు. అలాగే బోడుప్పల్ నుండి చిలుకానగర్ వరకు, బంగారు మైసమ్మ దేవాలయం నుండి చెంగిచెర్ల వరకు వెళ్లే ప్రధాన రహదారులు అభివృద్ధి చెందడంతో పరిసర కాలనీల ప్రజలకు రాకపోకలు సులభతరం కానున్నాయని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు. పాలకవర్గం లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పటికప్పుడు ముందుండి పని చేస్తానని,ప్రాంత అభివృద్ధే తన లక్ష్యమని మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ స్పష్టం చేశారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకుంటున్నాం

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన సుడా చైర్మన్



**కరీంనగర్ టౌన్, మే16(ది క్రైమ్ న్యూస్):** వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడి చికిత్స పొందిన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నగరంలోని సుడా చైర్మన్ క్యాంపు కార్యాలయంలో పన్నెండు లక్షల విలువైన చెక్కులు పంపిణీ చేసిన సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాలుగా అనేక మందిని సిఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకున్నామని అందరికీ అందుబాటులో ఉంటూ వివిధ సమస్యలతో వచ్చే వారి కోసం పనిచేస్తూ అనారోగ్య సమస్యలతో బాధపడి చికిత్స పొందిన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటున్నామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.రెండున్నర సంవత్సరాల క్రితం ప్రారంభించిన హెల్ప్ డెస్క్ ఎంతో మంది నిరుపేదలకు సహాయం చేయడానికి ఉపయోగపడుతుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తున్నానని ప్రజల దీవెన ఎల్లప్పుడు ఉండాలని కోరుకుంటున్నానని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. చెక్కులు పొందిన వారిలో తంగెళ్లపల్లి లచ్చయ్య, గొడుగు పద్మ,బూస రమేష్, సర్దార్ అమరదీప్ కౌర్, సాయిల్ల కొమురవ్వ, చెల్లోజు శివమని, ఉప్పరిపల్లి కనకవ్వ, సర్దార్ గుర్మిత్ సింగ్, తాడూరి అంజలి, సానియా సారహా,చీగిరి దుర్గమ్మ,కొత్త తిరుపతి, కలకుంట్ల రవీందర్ రావు, కల్లేపల్లి శ్రీకర్, బోడనపు రమాదేవి, లింగంపల్లి శంకరయ్య, ఎర్రోజు శ్రీనివాస్, మీర్జా వాజిద్ బేగ్, మీస కొమురయ్య, ఎడ్ల మల్లమ్మ తదితరులు ఉన్నారు.

ది క్రైమ్ న్యూస్ కథనానికి స్పందన...కదిలిన యంత్రాంగం...

## తీసివేసిన 11 కెవి విద్యుత్ కరెంట్ పోలు..

**జగిత్యాల, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా మల్యాల మండలం తాటిపల్లి గ్రామంలోని జెట్ పి హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన 11 కెవి విద్యుత్ పోల్‌పై " పోల్‌పై "విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం" అంటూ వెలువడిన "ది క్రైమ్ న్యూస్" కథనానికి అధికారులు స్పందించారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా స్కూల్ ఆవరణలో ఉన్న ప్రమాదకర కరెంట్ పోల్‌ను విద్యుత్ శాఖ సిబ్బంది తొలగించారు. పాఠశాల ప్రహరీ గోడకు సమీపంలో ఏర్పాటు చేసిన 11 కెవి పోల్ వల్ల విద్యార్థులకు ప్రమాదం పొంచి ఉందని గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ అంశంపై ఫిర్యాదులు అందడంతో పాటు పత్రికలో కథనం ప్రచురితమవడంతో విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. వెంటనే స్పందించిన లైన్‌మ్యాన్ మరియు విద్యుత్ శాఖ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని పోల్‌ను తొలగించే పనులు చేపట్టారు. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు గ్రామస్థులు హర్షం వక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చిన "ది క్రైమ్ న్యూస్" పత్రికకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే స్కూల్ పరిసరాల్లో ఇలాంటి ప్రమాదకర పరిస్థితులు మళ్లీ తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## మట్టి ట్రాక్టర్ పట్టివేత....ఇద్దరిపై కేసు నమోదు

**శంకరపట్నం, మే16(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం తాడికల్ శివారులో అక్రమంగా మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్ ను శనివారం పోలీసులు పట్టుకున్నారు. పోలు కార్తీక్ అనే వ్యక్తి ఎటువంటి అనుమతి లేకుండా జెసిబితో మట్టిని తవ్వి ట్రాక్టర్‌లో తరలిస్తుండగా ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకోగా జెసిబి డ్రైవర్ నాము కళ్యాణ్ అనే వ్యక్తి జెసిబితో సహ పరారయ్యాడు. ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు తెలుపుతూ అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ శేఖర్ రెడ్డి హెచ్చరించారు.

# ఫెర్టిలైజర్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఎన్నిక

## జిల్లా అధ్యక్షునిగా కట్కం అశోక్ ఏకగ్రీవం





**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఫెర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు నాగూర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని టిపిఆర్ ఫంక్షన్ హాలులో ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా కట్కం అశోక్, ఉపాధ్యక్షులుగా నలిగేటి సతీష్,జిల్లా గౌరవ అధ్యక్షులుగా యాంసాని వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శిగా పుప్పాల రాజు, కోశాధికారిగా కందునూరి శ్రీనివాస్, గౌరవ సలహాదారులుగా తొగరి శ్రీనివాస్, తడకల జగదీష్, కార్యనిర్వాహక కార్యదర్శిగా ఒల్లాల రాంబాబు, కార్యదర్శిగా లింగంపల్లి తిరుపతి, సహాయ కార్యదర్శిగా లింగంపల్లి బాబురావులతోపాటు మరో 22 మందిని కమిటీ సభ్యులుగా నియమించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు నాగూర్ల వెంకటేశ్వర్లు నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. నూతన కమిటీ జిల్లాలోని ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ బలోపేతానికి కృషి చేయాలని, జిల్లాలో డీలర్లకు ఏవైనా సమస్యలు ఎదురైనట్లయితే ముందుండి పోరాడాలని సూచించారు. అనంతరం నూతన కమిటీ సభ్యులచేత ప్రమాణ స్వీకారం చేపించారు. అనంతం జిల్లా అధ్యక్షులు కట్కం అశోక్ మాట్లాడుతూ.. రైతులు, డీలర్ల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ, రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందేలా కృషిచేస్తానని, డీలర్లు, కార్యవర్గం సహాయ సహకారాలతో జిల్లా అసోసియేషన్ భవనం నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు, భవిష్యత్లో కూడా డీలర్ల సహకారం కొనసాగాలని కోరారు, ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన డీలర్లకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు, డీలర్లు, మరియు జిల్లా వ్యవసాయ అధికారులు, అన్ని కంపెనీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాలతోనే హక్కుల సాధన

## ● బిజెపివి అవకాశవాద రాజకీయాలు ● ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి
## ● మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నెదునూరి జ్యోతి
## ● ఉత్సాహపూరిత వాతావరణంలో మహిళా సమాఖ్య జిల్లా మహాసభలు

**ఖమ్మం ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** వైరా: మహిళా పోరాటాలతోనే హక్కులు సాధించబడ్డాయని ప్రస్తుత పాలకులు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా బహుముఖ పోరాటాలకు మహిళలు సిద్ధం కావాలని తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నెదునూరి జ్యోతి పిలుపునిచ్చారు. ఎందరో సంఘ సంస్కర్తలు, అమరుల పోరాటాల ఫలితంగా ఆస్తి, విద్య, సమానత్వపు హక్కు సహా పలు హక్కులను సాధించామని ప్రస్తుత పాలకులు ఆ హక్కులను నీరు గారుస్తూ మహిళా వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారని ఆమె ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య 22వ మహాసభలు శనివారం వైరాలోని తుల్లూరు తులశమ్మ నగర్ (కమ్మ వారి కళ్యాణ మండపం) లో జరిగాయి. పోటు కళావతి, దండి శ్రీజ, సిహెచ్ సీతామహాలక్ష్మి, బేబీ రాణి అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. సభకు ముఖ్య అతిథిగా హాజరైన నేదునూరి జ్యోతి మాట్లాడుతూ అనేక దశాబ్దాలుగా మహిళల జీవితాల్లో మార్పులు వస్తున్నాయని ప్రగతిశీల మార్పుల దిశగా మహిళా సమాఖ్య పని చేస్తుందన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ చట్ట సభల్లో కల్పించేందుకు బిల్లు ప్రవేశ పెట్టడం వెనక బిజెపి అవకాశవాద రాజకీయం దాగి ఉందన్నారు. ప్రస్తుత పార్లమెంటు సభ్యులకు అనుగుణంగానే బిల్లును ప్రవేశపెట్టవచ్చు కానీ బిజెపి ఆ దిశగా ఆలోచించకుండా డిలిమిటేషన్తో ముడిపెట్టిందని ఆమె తెలిపారు. కేవలం విపక్షాలను విమర్శించడం కోసం మాత్రమే బిల్లును ప్రవేశ పెట్టారు తప్ప బిల్లుపై బిజెపికి చిత్తశుద్ధి లేదన్నారు. దేశంలో మహిళలపై బిజెపి పాలనలో దాడులు పెరుగుతున్నాయని బిజెపి పాలిత రాష్ట్రాల్లో కనీస న్యాయం గురించి ప్రశ్నించడం నేరంగా పరిగణిస్తున్నారని ఆమె తెలిపారు. మనుధర్మ శాస్త్రాన్ని ప్రబోధించడం ద్వారా బిజెపి ప్రజలను తప్పుదారి పట్టిస్తుందని ఆమె తెలిపారు. మోడీ ప్రజా వ్యతిరేక విధానాలు శ్రామిక మహిళలకు శాపంగా మారాయని పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో ప్రజలు బతకలేని స్థితి ఏర్పడిందన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుని పట్ల పోలీసులు, ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు ఆక్షేపణీయమని సత్వరం బండి భగీరథను అరెస్టు చేసి తగు రీతిలో శిక్షించాలని జ్యోతి డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. తులం బంగారం, నెలకు రూ.2,500 ఖాతాల్లో జమ, విద్యార్థులకు స్కూటీలు సహా అన్ని హామీలను నెరవేర్చాలన్నారు. సమాన పనికి సమాన వేతనం లభించేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. **మహిళా చైతన్యంతోనే సమాజ మార్పు : చంద్రకళ** మహిళా చైతన్యంతోనే సమాజంలో మార్పు వస్తుందని మహిళల స్థితిగతులను బట్టి సమాజాభివృద్ధిపై అంచనా వేయవచ్చునని వైరా మున్సిపల్ ఛైర్పర్సన్ కాపా చంద్రకళ తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలు పూర్తి స్థాయిలో అట్టడుగు వర్గాలకు చేరడం లేదని అవి పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు మహిళా సమాఖ్య పోరాటాలు దోహదపడాలని ఆమె కోరారు. నాయకత్వ లేమి కూడా మహిళలకు శాపంగా మారుతుందని అత్యుత్తమ నాయకత్వం తయారు కావాలని ఆమె ఆకాంక్షించారు. మహిళల్లో ఆరోగ్యం పట్ల కూడా చైతన్యం అవసరమని జబ్బులకు భయపడితే ప్రాణాలకే ప్రమాదమని మారిన ఆధునీక యుగంలో ప్రతి వ్యాధికి చికిత్స ఉందని దానిని త్వరితగతిన పొందడం ద్వారా ఆరోగ్యవంతులుగా జీవించవచ్చునని డాక్టర్ కాపా చంద్రకళ సూచించారు. **పలువురి సౌహార్థ సందేశాలు :** మహిళా సమాఖ్య జిల్లా మహాసభలను పురస్కరించుకుని ఐద్వా నాయకురాలు బుగ్గవీటి సరళ, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి సందేశాలు ఇచ్చారు. బలమైన మహిళా ఉద్యమాలే ప్రజా చైతన్యానికి మార్గదర్శకంగా నిలుస్తాయని వారు తెలిపారు. గ్రామ స్థాయి నుండి మహిళా ఉద్యమాన్ని నిర్మించడమే మహిళల పట్ల జరుగుతున్న వివక్ష, దాడులకు పరిష్కారమని వారు సూచించారు. ప్రతి ఘటనపైన మహిళలు స్పందించే తత్వాన్ని అలవర్చు కోవాలని వారు సూచించారు. ఈ మహాసభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు, మహిళా సమాఖ్య నిర్మాణ బాధ్యులు దొండపాటి రమేష్, మహిళా సమాఖ్య నాయకురాలు ఏపూరి లతాదేవి, తాటి నిర్మల, బత్తినేని నీరజ, నల్లమోతు శైలజ, మందడపు రాణి, కర్నాటి నళిని, ఏపూరి పద్మ, కారం కోటమ్మ, మేళ్లచెరువు లలిత, జమ్ముల లక్ష్మి, రంజాన్బీ తదితరులు పాల్గొన్నారు. మహాసభ ప్రారంభసూచికంగా మహిళా సమాఖ్య పతాకాన్ని బత్తినేని నీరజ ఆవిష్కరించారు. మహిళా సమాఖ్య నాయకురాలు తాటి నిర్మల సంతాప సందేశాన్ని ప్రవేశపెట్టగా కార్యదర్శి నివేదికను ఏపూరి లతాదేవి ప్రవేశపెట్టారు. ఆహ్వాన సంఘ అధ్యక్షురాలు నల్లమోతు శైలజ అధ్యక్ష ఉపన్యాసం చేశారు.







# కొనుగోలు కేంద్రాలు కావు... రైతు సహనానికి పరీక్షా కేంద్రాలు

● ఎన్నికలప్పుడు అన్నదాత.. ఇప్పుడు అనాథ? ● వడ్లు రైతువి.. కోతలు ప్రభుత్వానివి. ● 42 కిలోలతో తూకం.. అయినా షార్ట్ ● సంచులు లేవు.. లారీలు రావు.. కొనుగోళ్ళు జరగవు ● సహనం నశించి రోడ్డెక్కిన కనగర్తి రైతులు

**బ్యూరో,(ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కనగర్తి గ్రామంలో రైతుల ఆవేదన చివరకు రోడ్డెక్కింది. భగ్గుమంటున్న ఎండల్లో ఒళ్లంతా కాలిపోతున్నా.. వడ్ల కుప్పల దగ్గర రాత్రింబవళ్లు కాపలా కాస్తున్నా.. కొనుగోళ్లలో మాత్రం కదలిక రావడం లేదు. లారీలు రావడం లేదట.. గన్ని సంచులు దొరకడం లేదట.. కాంటాలు జరగడం లేదు ధాన్యం రవాణా కావడం లేదు. చివరకు విసిగిపోయిన రైతులు అవే వడ్ల బస్తాలను రోడ్డుకు అడ్డంగా వేసి ధర్నా కు దిగారు. కాసేపు రాకపోకలను స్తంభింప చేశారు. మా బాధలు చూడండి అంటూ రహదారినే నిరసన వేదికగా మార్చుకున్నారు. ఒకప్పుడు 42 కిలోల తూకంతో రైతు దోపిడీ జరిగిందంటూ గొంతు చించుకున్న నాయకులు ఇప్పుడు అదే 42 కిలోల తూకం కొనసాగుతున్నా పెదవి విప్పడం లేదు ఎందుకని అంటూ ప్రశ్నిస్తున్నారు. అప్పట్లో రెండు కిలోలు అదనంగా తూకం వేస్తే రైతు నిలువునా నష్టపోయాడని, రైతును నిండా ముంచారని బహిరంగ సభల్లో బీభత్సం చేసిన వాళ్ళు ఇప్పుడు అదే రైతు మళ్లీ మోసపోతుంటే నోరు మూసుకుంటున్నారెందుకంటూ నిలదీస్తున్నారు. ఇంకా దారుణం ఏంటంటే ఇదే గ్రామంలో ఉన్న అధికార పార్టీకి చెందిన ఓ రైతు నాయకుడి ధాన్యం 42 కిలోలతో తూకం వేసి మిల్లుకు పంపిన తరువాత తూకంలో తేడా వచ్చిందంటూ సదరు నాయకున్ని పిలిపించి ఏకంగా ఎనిమిది క్వింటాళ్ల ధాన్యాన్ని నిర్దాక్షిణ్యంగా మిల్లు యాజమాన్యం కోసేస్తే ఏం చేయాలో అర్థం కాక పాపం అతడు ఎవరికి చెప్పుకోలేక లో లోపలే మదన పడుతున్నాడట . నాయకుల పరిస్థితే ఇలా ఉంటే ఇక మామూలు రైతు సంగతి ఎలా ఎలా ఉందో.. ఎలా ఉంటున్నదో.. ఎంత దయనీయంగా మారిందో చెప్పాల్సిన పని లేదు. గింజ కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నాం అంటూ ప్రకటనలతో పేజీలు నింపుతున్న నాయకులకు ఈ కొనుగోలు కేంద్రాల దగ్గర జరుగుతున్న తతంగం కనిపించడం లేదా? రైతుల గోస వినిపించడం లేదా? అని రైతులడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పే వారే లేరు. తేమ శాతం సరిపోయినా కూడా సంచులు ఇవ్వరు... సంచులు ఇచ్చినా లారీలు రావు.. ఒకవేళ వచ్చినా తిరిగి తూకంలో కోతలు... ఇక మేము బతికేది ఎలా అంటూ నిలదీస్తున్నారు. వర్షాకాలం దగ్గర పడుతోంది.. వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది.. ఒకవేళ వర్షం పడితే నెలల తరబడి పడిన కష్టం మట్టిపాల వుతుంది. అయినా అధికారులు కదలరు, నాయకులు కనిపించరు. ఇప్పటికీ ఈ గ్రామమే కాదు మండలంలో ఉన్న దాదాపు అన్ని కొనుగోలు కేంద్రాల్లో సగం ధాన్యం కూడా సెంటర్ ల నుంచి తరలించలేకపోవడం అధికార యంత్రాంగం పనితీరుకు నిదర్శనం. ఇప్పుడు రైతులడుగుతున్న ప్రశ్న ఒక్కటే.. 40 కిలోల ధాన్యానికి 42 కిలోల తూకం వేసిన మళ్లీ షార్ట్ ఎలా వస్తుంది? మా ప్రశ్నకు సమాధానం కావాలంటూ ఇన్ని రోజులు నోరు మూసుకుని భరిస్తూ వచ్చిన రైతు ఈసారి రోడ్డెక్కాడు. ఇది కేవలం ప్రయాణికులకు అడ్డంకి కాదు. ఓపిక నశించిన రైతు దీనస్థితి. రోడ్డుకు అడ్డంగా పడింది వడ్ల బస్తాలు కాదు... రైతు సహనం అంటున్నారు రైతుల బాధను అర్థం చేసుకున్న మేధావులు.


రోడ్డుకు అడ్డంగా వడ్ల బస్తాలతో ధర్నా చేస్తున్న కనగర్తి గ్రామ రైతులు



సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్న మెసేజ్

# స్పూన్ నెయ్యిలో చిటికెడు మిరియాల పొడి కలిపి తీసుకుంటే.. ఆ సమస్యలు చిటికెలో మాయం!

నేటి కాలంలో ప్రతి ఒక్కరూ ఏదో ఒక అనారోగ్యంతో బాధపడు తున్నారు. అస్థవ్యస్థమైన జీవనశైలి కారణంగా చిన్న వయసులోనే దీర్ఘకాలిక వ్యాధుల భారీన పడుతున్నారు. దీంతో రోజూ రకరకాల మందులు తీసకుంటూ శరీరం ఆరోగ్యంగా ఉండేలా చూసుకుంటున్నారు. అయితే ఈ వంట గదిలో ఉండే ఈ రెండు పదార్థాలను కలిపి తింటే ఇకపై మందులు వేసుకోవల్సిన అవసరం ఉండదంటున్నారు ఆరోగ్య నిపుణులు. అవేంటంటే.. నెయ్యి, నల్ల మిరియాలు. ఒక చెంచా నెయ్యి తీసుకుని, అందులో కొన్ని నల్ల మిరియాల పొడిని వేసుకుని బాగా కలుపుకోవాలి. ఆ తర్వాత దీనిని తినాలి. ప్రతిరోజూ ఇలా ఒక చెంచా తీసుకుంటే ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చు. నెయ్యి, నల్ల మిరియాలు శరీర రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి సహాయపడుతుంది. ఇది చాలా వ్యాధులను నయం చేయగల చక్కని ఇంటి నివారిణి. నెయ్యి, నల్ల మిరియాలు రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి సహాయపడతాయి. నెయ్యిలో ఉండే ఎ, ఇ, కె విటమిన్లు శరీర రోగనిరోధక శక్తిని పెంచుతాయి. కీళ్ల నొప్పులు వంటి సమస్యలు ఉన్నవారు రోజూ దీనిని రోజూ ఒక చెంచా చొప్పున తినాలి. కీళ్ల వాపు, నొప్పిని తగ్గించడంలో నెయ్యి సహాయపడుతుంది. నెయ్యి, మిరియాలు తింటే గుండెకు,కాలేయానికిమేలుచేస్తుంది.కాబట్టి మీరూ కాలేయసమస్యతో బాధపడుతున్నట్లయితే, ఈ హెూం రెమెడీని ప్రతిరోజూ తినవచ్చు. ఏడాది పొడవునా జలుబు, దగ్గు వంటి సమస్యలు ఉంటే నెయ్యి, నల్ల మిరియాల పొడి మిశ్రమం తింటే త్వరిత గతిన ఉపశమనం పొందుతారు. ఇది వాయుమార్గాన్ని శుభ్రంగా ఉంచుతుంది. ఫలితంగా ముక్కు బ్లాక్ అవకుండా సాఫీగా ఉంటుంది.



# కరివేపాకు మజ్జిగ

## ఒక గ్లాసు తాగితే ప్రయోజనాలే వేరు..!



ఉత్తమ ఆహారాలలో మజ్జిగ అతి ముఖ్యమైనది. మజ్జిగను భోజనానికి ముందు, భోజనం తర్వాత, పడుకునే సమయంలో ఎప్పుడైనా తీసుకోవచ్చు. ఒక గ్లాసు మజ్జిగ తాగడం వల్ల సహజంగా వేసవి ఎండ నుంచి శరీర ఉష్ణోగ్రతను చల్లబరుస్తుంది. మజ్జిగ జీర్ణక్రియను మెరుగుపరిచే ప్రోబయోటిక్. ఇది గట్లోని ఆరోగ్యకరమైన బ్యాక్టీరియాను కూడా సమతుల్యం చేస్తుంది. మజ్జిగను ఇతర మూలికలు, సుగంధ ద్రవ్యాలతో కలిపి తీసుకోవడం వల్ల అదనపు ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. అలాగే, కరివేపాకు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. కరివేపాకులో కార్బోహైడ్రేట్లు, ఫైబర్, కాల్షియం, ఫాస్పరస్, ఐరన్, విటమిన్లు సి,ఎ,బి,ఇ మొదలైనవి ఉంటాయి. ఇవి మంచి యాంటీ ఆక్సిడెంట్లు, రక్తాన్ని శుద్ధి చేస్తాయి. ఇది ఇన్ఫెక్షన్లతో కూడా పోరాడుతుంది. కరివేపాకు జుట్టు పెరుగుదల, చర్మ సంరక్షణలో సహాయపడుతుంది. కరివేపాకు తినడం వల్ల గుండె పనితీరు కూడా మెరుగుపడుతుంది. అయితే మీరు ఎప్పుడైనా కరివేపాకు మజ్జిగ తాగారా? ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కరివేపాకు మజ్జిగకు కావలసినవి: పెరుగు 1కప్పు, నీరు 2 కప్పులు, కరివేపాకు– 1కట్ట, మిరియాల పొడి – 1/2, ఉప్పు రుచికి తగినంతగా కరివేపాకు మజ్జిగ ఎలా తయారు చేయాలి: ముందుగా పెరుగును నీళ్లలో కలిపి మజ్జిగ చేసుకోవాలి. తర్వాత మిక్సీ జార్లో కరివేపాకు, పచ్చిమిర్చి,మిరియాలు, ఉప్పు వేసి పేస్ట్లా చేసుకోవాలి.తర్వాత ఈ కరివేపాకు మిశ్రమాన్ని మజ్జిగలో వేసి బాగా కలపాలి.ఇప్పుడు హెల్తీఅండ్ టేస్టీ కరివేపాకు మజ్జిగ రెడీ.

# టెన్షన్లో ఉన్నారా.. ఇలా చేస్తే చాలా త్వరగా రిలాక్స్ అవ్వోచ్చు..



కాలంతో పరిగెడుతున్న జీవితాలు మనవి. ఎప్పుడూ ఉరుకులు పరుగుల జీవితాలే. కాస్త టైమ్ దొరికితే రిలాక్స్ అవ్వడానికి చూస్తాం. కానీ టైమే ఉండదు. దీనికి తోడు పని ఒత్తిడి.అందుకే చాలా మంది స్ట్రెస్ ఫీల్ అవ్వడం ఒక్కోసారి ఫ్రెస్టేట్ కూడా అవుతాం. దీంతో మానసిక ప్రశాంతత అనేది లేకుండా పోతుంది. స్ట్రెస్ కారణంగా ఏదో ఒక ఆరోగ్య సమస్య తలెత్తుతున్నాయి. అయితే వీటన్నిటికీ చెక్ పెట్టాలంటే ఇలా చేయండి అంటున్నారు నిపుణులు. ప్రతిరోజు రెగ్యులర్ పనులన్ని పూర్తయిపోయాక.. బాడీ అంతా అలసిపోయిన కానీ నిద్ర రాదు. వర్క్ టెన్షన్, ఒత్తిడి కారణం ఏదైనా రిలాక్స్ అవుదామని అనుకున్నా నిద్ర రాదు. ఇలాంటివి మనం రెగ్యులర్?గా గమనిస్తూ ఉంటాం. ఇలా అనిపించినప్పుడు ఏమీ ఆలోచించకుండా కేవలం నేలపై పడుకోవలని నిపుణులు సూచిస్తున్నారు. యోగ చేసే వారికే కాదు.. చేయని వారికి తెలిసిన ఆసనం శవాసనం. నేల మీద వెల్లకిలా పడుకొని కాళ్లు చేతులను దూరంగా ఉంచడమే శవాసనం. ఈ శవాసనం చేయడం ద్వారా కండరాల మధ్య ఉన్న ఒత్తిడి తొలగిపోతుంది. ఆందోళనలో ఉన్నప్పుడు ఇలా నేలపై పడుకోవడం ద్వారా అసంకల్పిత ప్రతీకార చర్యను శాసించే నాడులు ఉత్తేజం చెంది.. ఒత్తిడి హార్మోన్లను నియంత్రిస్తాయి. దీంతో మనసు కుదటపడుతుంది అని అంటున్నారు నిపుణులు. నిత్యం యోగా, ఆసనాలు, ధ్యాసం లాంటివి చేసే వారికి ఇవన్నీ కొత్తేమీ కాదు. కానీ వీటిని రెగ్యులర్ గా చేయని వారికి కూడా ఈ శవాసనంచాలా చక్కగాఉపయోగపడుతుందిఅనిఅంటున్నారు నిపుణులు.

# గోర్లు కొరికే అలవాటు మీకు ఉందా..? అయితే తెలియకుండానే సమస్యల్లో..



దైనందిన జీవితంలో ఎన్నో అనారోగ్య సమస్యలు మనల్ని వెంటాడుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో మనం ఆరోగ్యంపై శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం.. అయితే, మన గోర్లలో ఎన్నో రకాల బ్యాక్టిరియా దాగుంటుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. సాధారణంగా మనం రోజు మొత్తంలో చేతులను చాలా సార్లు తాకుతాము. ముఖం నుంచి శరీరంలోని ఇతర భాగాల వరకు.. చేతులతో తాకుతాం.. అయితే, మీ అందమైన గోర్ల క్రింద లక్షలాది సూక్ష్మ జీవులు నివసిస్తాయన్న విషయం మీకు తెలుసా? తెలియకపోతే.. ఈ స్టోరీ చదవాల్సిందే.. మన గోర్ల కింద 32 రకాల బాక్టీరియాలు, 28 రకాల ఫంగస్లు ఉన్నాయని ఓ పరిశోధన వెల్లడించింది. ఈ పరిశోధన 2021లో జరిగింది. అమెరికన్ పాడియాట్రిక్ మెడికల్ అసోసియేషన్ జర్నల్లో ప్రచురించారు. పరిశోధకులు గోర్ల కింద నుంచి శాంపిల్స్ తీసుకుని వాటిని టెక్నికల్ పద్ధతుల్లో విశ్లేషించగా అందులో 32 రకాల బ్యాక్టీరియా, 28 రకాల ఫంగస్ ఉన్నట్లు గుర్తించారు. వీటిలో, 50% నమూనాలలో బ్యాక్టీరియా మాత్రమే ఉంది. 6.3% మాత్రమే ఫంగస్ను కలిగి ఉంది. 43.7% బ్యాక్టీరియా, ఫంగస్ల మిశ్రమ సమూహాన్ని కలిగి ఉన్నట్లు అధ్యయనం తెలిపింది. కాలి గోర్లలో కూడా బ్యాక్టీరియా ఉంటుందని అధ్యయనం పేర్కొంది. అందుకే గోర్లు, చేతుల పరిశుభ్రతపై శ్రద్ధ వహించాల్సిన ఆవశ్యకతపై నివేదికలు నొక్కిచెబుతున్నాయి. అన్నింటికంటే, మనం తినడానికి, ముక్కు తుడుచుకోవడానికి లేదా ఎవరినైనా కౌగిలించుకోవడానికి, ప్రతిదానికీ మన చేతులను ఉపయోగిస్తాము. అటువంటి పరిస్థితిలో, గోర్ల శుభ్రత మన అందానికే కాదు, మన ఆరోగ్యానికి కూడా చాలా ముఖ్యమంటున్నారు నిపుణులు.. పరిశోధకులు ఏమి చెప్పారు? గోర్ల కింద ఉండే బ్యాక్టీరియా, ఫంగస్ సాధారణంగా హానిచేయనివని పరిశోధకులు చెబుతున్నారు. అయితే, కొన్ని సందర్భాల్లో, ఈ సూక్ష్మజీవులు బలహీనమైన ఇమ్యూనిటీ పవర్ ఉన్నవారిలో లేదా గోళ్లలో ఏదైనా గాయం లేదా ఇన్ఫెక్షన్ ఉన్నవారిలోకి ఈజీగా ప్రవేశిస్తాయి. ఇన్ఫెక్షన్ లక్షణాలు గోర్లు రంగు మారడం, వాపు, నొప్పి, చీము కారడం వంటివి ఉండవచ్చు. గోర్లను శుభ్రంగా ఉంచుకోవడం ఎలా? మీ చేతులు, గోర్లను సబ్బు, నీటితో కనీసం రోజుకు రెండుసార్లు కడగాలి. గోర్ల కింద మురికి పేరుకుపోకుండా ఉండేందుకు సాఫ్ట్ బ్రష్ ఉపయోగించండి. పొడవాటి గోర్లు ఉంచుకోవడం మానుకోండి. ఎందుకంటే వాటిలో ధూళి, క్రిములు సులభంగా పేరుకుపోతాయి. గోర్లను క్రమం తప్పకుండా కత్తిరించుకోండి.. గోళ్లను క్రమం తప్పకుండా కత్తిరించడానికి పదునైన సాధనాలను ఉపయోగించండి. నెయిల్ పెయింట్ వేయడానికి ముందు, తర్వాత మీ గోర్లను శుభ్రం చేసుకోండి. గోళ్లలో ఫంగల్ ఇన్ఫెక్షన్ లేదా ఏదైనా అసాధారణత కనిపించినట్లయితే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

# విశ్వేజి



## షుగర్ పేషెంట్లకు ఇది దివ్యౌషధం..

పచ్చి బొప్పాయి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందించే పోషకమైన పండు. పచ్చి బొప్పాయి తినడం వల్ల అనేక ప్రయోజనాలు లభిస్తాయి. దీని తీసుకుంటే కలిగే ప్రయోజనాల గురించి చాలా మందికి తెలియదు. ఈ పచ్చి బొప్పాయి తినడం మధుమేహ రోగులకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. అయితే, ఈరోజు మనం పచ్చి బొప్పాయి తినడం వల్ల కలిగే అనేక గొప్ప ప్రయోజనాల గురుంచి తెలుసుకుందాం. డయాబెటిక్ రోగులకు ప్రయోజనకరమైనది మధుమేహ రోగులకు పచ్చి బొప్పాయి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో ఉండే పపైన్ అనే ఎంజైమ్ శరీరంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో ఎంతో సహాయపడుతుంది. షుగర్ పేషెంట్లు క్రమం తప్పకుండా పచ్చి బొప్పాయిని తీసుకుంటే షుగర్ కంట్రోల్ లో ఉంటుంది. జీర్ణవ్యవస్థను బలపరుస్తుంది. పచ్చి బొప్పాయి తినడం వల్ల మీ జీర్ణవ్యవస్థ బలపడుతుంది. ఇది జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. ఇందులో ఫైబర్, పపైన్ పుష్కలంగా ఉంటాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అంతేకాకుండా.. మలబద్ధకం, గ్యాస్, ఇతర జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. బరువు తగ్గడంలో సహాయపడుతుంది.. ఒకవేళ బరువు తగ్గాలని ఆలోచిస్తుంటే పచ్చి బొప్పాయి ఎంతో సహాయపడుతుంది. ఇందులో ఉండే ఫైబర్, నీరు అధికంగా ఉండటం వల్ల కడుపు నిండుగా అనిపిస్తుంది. దీంతో ఆహారాన్ని ఎక్కువగా తీసుకోలేము. చర్మాన్ని ఆరోగ్యంగా చేస్తుంది.. ఇది చర్మాన్ని కూడా మెరుగుపరుస్తుంది. ఇందులో ఉండే విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా మారుస్తాయి. అయితే,పచ్చి బొప్పాయిని పేస్ట్ లా తయారు చేసుకుని, దానికి పాలు, పసుపు కలిపి ముఖానికి అప్లై చేసుకోవచ్చు. దీనివల్ల ముఖం మెరిసేలా అవుతుంది. జుట్టును ఆరోగ్యంగా చేస్తుంది.. పచ్చి బొప్పాయి జుట్టును ఆరోగ్యంగా ఉంచడంలో ఎంతో సహాయపడుతుంది. పచ్చి బొప్పాయిని పేస్ట్ లా చేసి జుట్టుకు అప్లై చేసుకోండి. కొంత సమయం తర్వాత ఈ పేస్ట్‌ని చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి. ఈ నివారణతో జుట్టు చాలా ఆరోగ్యంగా, సిల్కీగా మారుతుంది. ఇది చుండ్రును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది.

## వేసవిలో దానిమ్మ రసం తాగితే ఎన్ని లాభాలో..?



వేసవి మొదలైంది. ఆరోగ్యం పట్ల మరింత శ్రద్ధ వహించాల్సిన అవసరం ఎంతో ఉంది. ఇదే సమయంలో చర్మానికి కూడా ఎక్కువ పోషణ అవసరం. వేసవి కాలంలో చాలా మంది తమ ఆహారంలో జ్యుసి పండ్లను చేర్చుకుంటారు. వేసవిలో గొంతు తడుపుకోవడానికి ఎక్కువగా చల్లగా ఉండే వాటి కోసం చూస్తున్నప్పటికీ, మన ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పండ్ల రసాలను మాత్రమే తీసుకోవడానికి ప్రయత్నించాలి. ఇందులో భాగంగానే ఖచ్చితంగా దానిమ్మ రసం తాగాలి. దీని వల్ల ఒకటి రెండు కాదు, చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇది అవసరమైన పోషకాలు, యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉంటుంది. ప్రత్యేకత ఏమిటంటే దానిమ్మ రసం తాగడం వల్ల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా చర్మ ఛాయ కూడా మెరుగుపడుతుంది. ప్రతిరోజూ తాజా దానిమ్మ రసం తాగడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు పొందవచ్చో ఇప్పుడు తెలుసుకుందా 1. దానిమ్మ రసం గుండె ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా పరిగణిస్తారు. దానిమ్మ రసం తాగడం వల్ల గుండెల్లో మంట తగ్గుతుంది. దానిమ్మ రసంలో ఉండే యాంటీఆక్సిడెంట్ లక్షణాలు గుండెను ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి రక్షిస్తాయి. దీనివల్ల గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. 2. దానిమ్మ రసం త్వరగా బరువు తగ్గడానికి హాయపడుతుంది. దానిమ్మపండులో ఉండే పాలీఫెనాల్స్, యాంటీఆక్సిడెంట్లు జీవక్రియను పెంచడానికి, కొవ్వును కాల్చడానికి సహాయపడతాయి. ఇది ఆకలిని కూడా అణిచివేస్తుంది. ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. దీనితో అతిగా తినడం నివారించవచ్చు. ఇది వేగంగా బరువు తగ్గడానికి దారితీస్తుంది. 3. క్యాన్సర్ ఒకసారి వస్తే దాని నుంచి కోలుకోవడం కష్టమవుతుంది. చాలా తక్కువ మంది రోగులు ఈ వ్యాధి నుండి కోలుకుంటారు. దానిమ్మ రసం క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో ఎంతో సహాయపడుతుంది. దానిమ్మలో క్యాన్సర్ నిరోధక లక్షణాలు కూడా కనిపిస్తాయి. ఇది క్యాన్సర్ కణాలను నాశనం చేస్తుంది. 4. దానిమ్మ రసం తాగడం వల్ల మీ చర్మానికి చాలా మేలు ఎంతో జరుగుతుంది. ఇందులో విటమిన్ సి ఉండటం వల్ల నల్లటి మచ్చలు మొదలైన వాటిని నివారించడంలో సహాయపడుతుంది. అదనంగా ఇందులో అధిక మొత్తంలో యాంటీ-ఆక్సిడెంట్లు చర్మానికి మేలు చేస్తాయి. దానిమ్మ రసంలో యాంటీ-ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్ నష్టాన్ని తగ్గించడం ద్వారా రోగనిరోధక శక్తిని మెరుగుపరచడంలో సహాయపడతాయి. బలమైన రోగనిరోధక వ్యవస్థ కారణంగా ఇన్ఫెక్షన్లు మొదలైన వాటి ప్రమాదం కూడా తగ్గుతుంది.

## నల్లగా ఉన్నాయని దూరం పెట్టకండి.. తింటే ఎన్నో లాభాలు..



మన అర్యోగం మనం తీసుకునే ఆహారం మీద ఆధారపడి ఉంటుంది. ఆర్యోగంగా ఉండాలంటే తరచుగా పండ్లు, ఆకు కూరలు, కూరగాయలు తీసుకోవాలి. ఇవి ఆర్యోగానికి ఎంతో మేలు చేస్తాయి. ఈ క్రమంలో బ్లాక్ క్యారెట్ తీసుకోవడం వల్ల కూడా అనేక లాభాలు ఉన్నాయి. ఇది రుచికరంగా కూడా ఉంటుంది. ఆర్యోగానికి ఎంతో మంచిది కూడా. అయితే మార్కెట్లో దొరికే నార్మల్ క్యారెట్ గురుంచి అందరికి తెలుసు కానీ, బ్లాక్ క్యారెట్ గురుంచి ఎవరికి అంతగా తెలియదు. ఇప్పుడు బ్లాక్ క్యారెట్ తినడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలుసుకుందాం. బ్లాక్ క్యారెట్ తినడం వల్ల కలిగే ప్రయోజనాలు.. బ్లాక్ క్యారెట్‌లో ఉండే ఆంథోసైనిన్స్, పొటాషియం గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో ఎంతో సహాయపడతాయి. అంతేకాకుండా.. ఇది రక్తపోటును నియంత్రిస్తుంది. రక్తం గడ్డకట్టడాన్ని కూడా నిరోధిస్తుంది. అలాగే, షుగర్ ఉన్నవారు దీని పుష్కలంగా తినొచ్చు. బ్లాక్ క్యారెట్‌లో ఫైబర్ ఉంటుంది. కావున ఇది రక్తంలో చక్కెరను నియంత్రించడంలో ఎంతో సహాయపడుతుంది. కాబట్టి దీన్ని తినడం వల్ల మధుమేహం రాకుండా ఉంటుంది. ఇందులో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. దీని తీసుకోవడం వల్ల క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడంలో సహాయపడతాయి. బ్లాక్ క్యారెట్ లో అధిక మొత్తంలో విటమిన్ ఎ ఉంటుంది. దీని కారణంగా బ్లాక్ క్యారెట్ కంటి చూపును మెరుగుపరచడంలో పనిచేస్తుంది. కంటిశుక్లం వంటి సమస్యలను కూడా నివారిస్తుంది. అంతేకాకుండా బ్లాక్ క్యారెట్‌లో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. అంతేకాకుండా మలబద్ధకం, అపానవాయువు, ఆమ్లత్వం వంటి సమస్యల నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. బ్లాక్ క్యారెట్‌లో ఉండే విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. దీంతో ఇది రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. అంతేకాకుండా చలికాలంలో వచ్చే ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడతాయి. ఇకపోతే బ్లాక్ క్యారెట్‌లో కేలరీలు తక్కువగా ఉంటాయి. అంతేకాకుండా ఫైబర్ అధికంగా ఉంటుంది. దీంతో ఇది చాలా కాలం పాటు కడుపు నిండుగా ఉందనే భావన కలిగిస్తుంది. బ్లాక్ క్యారెట్‌లో ఉండే విటమిన్ ఎ, యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఆరోగ్యంగా, మెరిసేలా చేస్తాయి. అంతేకాకుండా జుట్టును బలోపేతం చేస్తాయి.

# మార్కెట్

## మారుతికి గట్టి షాక్

### 40 శాతం దిగువకు పడిపోయిన మార్కెట్ వాటా

న్యూఢిల్లీ, మే 5 : కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీకి గట్టి షాక్ తగిలింది. దేశీయ ప్యాసింజర్ కార్ల మార్కెట్లో అగ్రస్థాయిలో దూసుకుపోయిన కంపెనీకి బ్రేక్‌లు పడ్డాయి. సంస్థకు మహీంద్రా అండ్ మహీంద్రా, హ్యుందాయ్ మోటర్‌ల నుంచి పోటీ తీవ్రతరమవుతుండటంతో కంపెనీ మార్కెట్ వాటా ఏటేటా పడిపోతున్నది. ఇదే క్రమంలో గత నెలలో 40 శాతం దిగువకు పడిపోయిందని దేశీయ ఆటోమొబైల్ తయారీదారుల సంఘం(ఫాడా) విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. రెండో స్థానానికి మహీంద్రా ఎగబాకింది. ఈ స్థానంలో ఉన్న హ్యుందాయ్ 12.47 శాతం మార్కెట్ వాటాతో నాలుగో స్థానంతో సరిపెట్టుకున్నది. అలాగే టాటా మోటర్స్ 12.59 శాతం మార్కెట్‌తో మూడో స్థానంలో కొనసాగుతున్నది. గడిచిన నెలలో దేశీయంగా 3,49,939 యూనిట్ల ప్యాసింజర్ వాహనాలు అమ్ముడయ్యాయి. అంతక్రితం ఏడాది ఇదే నెలలో అమ్ముడైన 3,44,594 యూనిట్లతో పోలిస్తే 1.55 శాతం అధికం. వీటిలో మారుతి సుజుకీ 1,38,021 యూనిట్ల పీవీలను విక్రయించింది. ఏప్రిల్ నెలలో మహీంద్రా అండ్ మహీంద్రా 48,405 యూనిట్ల వాహనాలను విక్రయించింది. కంపెనీకి చెందిన ఎస్‌యూవీలకు మార్కెట్లో డిమాండ్ అధికంగా ఉండటంతో 13.83 శాతం వాటాను దక్కించుకున్నది. అలాగే హ్యుందాయ్ మోటర్ 43,642 యూనిట్ల వాహనాలను విక్రయించి నాలుగో స్థానంతో సరిపెట్టుకున్నది.




## పాక్-భారత్ మధ్య ఉద్రిక్తతలు.. స్వల్ప నష్టాల్లో ముగిసిన మార్కెట్లు..



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం స్వల్ప నష్టాల్లో ముగిశాయి. పాక్తిసాన్‌తో ఉద్రిక్తల వేళ.. కేంద్రం ఈ నెల 7న మాక్ డ్రిల్ నిర్వహించాలని ఆదేశించింది. ఈ క్రమంలో మదుపరులు అప్రమత్తంగా వ్యవహరించారు. అలాగే, అమెరికాలో మెడిసిన్స్ ఉత్పత్తి చేయాలని అధ్యక్షుడు ట్రంప్ ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ఆ ప్రభావం దేశీయ మార్కెట్లపై పడింది. అదే సమయంలో అమెరికా ఫెడ్ రిజర్వ్ బుధవారం వడ్డీ రేట్లపై ప్రకటన చేయనున్నది. ఈ క్రమంలో అప్రత్తమంగా వ్యవహరించడంతో మార్కెట్లు పతనమయ్యాయి. అలాగే, మార్కెట్ ప్రారంభం కాగానే మదుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 80,907.24 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 80,981.58 పాయింట్లకు పెరిగిన సెన్సెక్స్.. 80,481.03 పాయింట్లకు పడిపోయింది. చివరకు 155.77 పాయింట్లు పతనమై.. 80,641.07 వద్ద ముగిసింది. నిఫ్టీ 81.55 పాయింట్లు తగ్గి 24,379.60కి తగ్గింది. నిఫ్టీ నిఫ్టీ 81.55 పాయింట్లు తగ్గి 24,379.60 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 787 షేర్లు లాభపడగా.. 3,011 షేర్లు పతనమయ్యాయి. సెన్సెక్స్‌లో ఎటర్నల్, టాటా మోటార్స్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అదానీ పోర్ట్స్, ఎన్‌టీపీసీ, ఇండస్‌ఇండ్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, ఏషియన్ పెయింట్స్, యాక్సిస్ బ్యాంక్, సన్ ఫార్మా అత్యధికంగా నష్టాలను చవిచూశాయి. భారతీ ఎయిర్‌టెల్, టాటా స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, హిందూస్తాన్ యూనిలీవర్, నెస్లే, మారుతి లాభపడ్డాయి. ఆసియా మార్కెట్లలో షాంఘై ఎస్ఎస్ఈ కాంపోజిట్ ఇండెక్స్, హాంకాంగ్ హాంగ్ సెంగ్ లాభాలతో ముగిశాయి. ఆటో మినహా మిగతా అన్ని రంగాల సూచీలు పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ దాదాపు 5 శాతం, రియాల్టీ ఇండెక్స్ 3.5 శాతం, ఫార్మా, కన్స్యూమర్ డ్యూరబుల్స్, మీడియా, ఆయిల్, గ్యాస్, పవర్ ఒకటి నుంచి 2.6 శాతం పడిపోయాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు 2 శాతం చొప్పున తగ్గాయి.

## 25 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసిన ఆర్బీఐ

ముంబై : రిజర్వుబ్యాంక్ మరో 25 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది. గడిచిన ఆర్థిక సంవత్సరం ద్వితీయార్ధంలో 25 టన్నుల గోల్డ్ రిజర్వులను పెంచుకున్నది. దీంతో సెంట్రల్ బ్యాంక్ వద్ద బంగారం నిల్వలు 879.59 టన్నులకు చేరుకున్నాయి. సెప్టెంబర్ 2024 నాటికి 854.73 టన్నుల గోల్డ్ నిల్వలు ఉండగా..ప్రస్తుతం 57 టన్నులను పెంచుకున్నది. గడిచిన ఏడేండ్లలో ఒకే ఏడాది ఇంతటి స్థాయిలో కొనుగోలు చేయడం ఇదే తొలిసారి. ఒకవైపు పసిడి ధరలు రికార్డు స్థాయి లో పెరిగినప్పటికీ ఆర్బీఐ గోల్డ్‌ను కొనుగోలు చేయడం విశేషం. సెంట్రల్ బ్యాంక్ వద్ద ఉన్న బంగారం నిల్వల్లో 511.99 టన్నుల గోల్డ్‌ను స్థానికంగా నిల్వ చేయగా, మరో 348.62 టన్ను లను బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్, బ్యాంక్ ఫర్ ఇంటర్నేషనల్ సెటిల్‌మెంట్స్ (బీఐఎస్) వద్ద, డిపాజిట్ రూపంలో 18.98 టన్నులు ఉంచింది.

# ఆంధ్రప్రదేశ్

## ఎలక్ట్రిక్ సైకిల్‌పై కలెక్టరేట్‌కు వెళ్లిన కలెక్టర్

**నా దేశం - నా బాధ్యతతో పొదుపు చర్యలకు శ్రీకారం**

**పర్యావరణహిత జీవనశైలిపై ప్రజల్లో అవగాహన**

**ముఖ్యమంత్రి పిలుపునతో కలెక్టర్ లక్ష్మీశ అడుగులు**



విజయవాడ,మే16 : ప్రపంచ వ్యాప్త సంక్షోభం నేపథ్యంలో ప్రతిఒక్కరూ నా దేశం-నా బాధ్యత నినాదంతో పొదుపు చర్యలను రోజువారీ జీవితంలో భాగం చేసుకోవాలని.. ఇంధన ఆదాతో ఆర్థికంగా లాభంతో పాటు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావొచ్చని ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. కలెక్టర్ లక్ష్మీశ శనివారం ఉదయం నగరంలోని క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టరేట్‌కు ఎలక్ట్రిక్ సైకిల్‌పై వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర, ఆత్మనిర్భర్ భారత్ దిశగా ఒక్కో అడుగు ముందుకేస్తున్నామని.. ప్రస్తుత సంక్షోభ పరిస్థితుల నేపథ్యంలో ఖర్చులను నియంత్రిస్తూ, అందుబాటులో ఉన్న వనరులను పొదుపుగా వినియోగించుకోవాలన్న ముఖ్యమంత్రి పిలుపునకు అనుగుణంగా ఎన్‌టీఆర్ జిల్లా యంత్రాంగం కార్యాచరణ ప్రారంభించిందని తెలిపారు. ఇందులో భాగంగా డీజిల్, పెట్రోలు వాహనాలకు బదులు ఎలక్ట్రిక్ వాహనాలు వినియోగం దిశగా ప్రజలను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ రోజు ఎలక్ట్రిక్ సైకిల్‌పై కార్యాలయానికి వెళ్లినట్లు వివరించారు. స్థానిక యువత రూపొందించిన ఈ-సైకిళ్లు చాలా బాగున్నాయని, ఇలాంటి ఇన్నొవేషన్స్‌ను ప్రతిఒక్కరూ ప్రోత్సహించా ల్సిన అవసరముందన్నారు. ప్రతి శుక్రవారం నో వెహికల్ డేను పాటించేలా అధికారులను ప్రోత్సహిస్తు న్నామని, స్థానికంగా సందర్శనలు, తనిఖీలకు విద్యుత్ సైకిళ్లు, అదేవిధంగా దూర ప్రాంతాలకు విద్యుత్ వాహనాలను వినియోగించేలా అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. దేశ భవిష్యత్తు దృష్ట్యా ప్రతిఒక్కరూ పర్యావరణ పరిరక్షణతో పాటు ఆర్థిక పొదుపును సాధించే జీవనశైలిని అలవరచుకోవాల్సిన అవసరం ఉందని, ఈ విషయంలో ప్రభుత్వ యంత్రాంగం ముందుండి ప్రజలకు ఆదర్శంగా నిలుస్తుందని స్పష్టం చేశారు. తాను ఇప్పటికే రెండు చిట్టి పాంథర్ విద్యుత్ సైకిళ్లను కొనుగోలు చేశామని.. ఒక్కసారి ఛార్జ్ చేస్తే ఈ సైకిల్‌పై ఏకధాటిగా 40 కి.మీ. ప్రయాణించవచ్చన్నారు. ఇలాంటి విద్యుత్ వాహనాల సమాచారాన్ని తెలుసుకోవాలనుకునేవారు కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని సంప్రదించవచ్చని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

## జిల్లాలో శరవేగంగా జలధార-జలహారతి పనులు

**పరిటాలలో నక్కల వాగు ఫీడర్ ఛానల్ పనులను పరిశీలించి కలెక్టర్ లక్ష్మీశ**

విజయవాడ,మే16 : ప్రభుత్వ అత్యంత ప్రతిష్ఠాత్మక జలధార- జలహారతి పనులను జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ శనివారం పరిశీలించారు. కంచికచర్ల మండలం పరిటాల గ్రామంలో జరుగుతున్న నక్కల వాగు ఫీడర్ ఛానల్ పనుల పురోగతిని పరిశీలించారు. కంచికచర్ల ప్రధాన చెరువులో నిల్వ అయ్యే నీరు నక్కల వాగు ద్వారా ఇబ్రహీంపట్నం మండలంలోని చిలుకూరు నక్కల వాగులో కలుస్తుందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. అనంతరం ఈ నీరు డిస్ట్రిబ్యూటరీ, ఫీల్డ్ చానల్స్ ద్వారా సాగునీటి అవసరాలకు వినియోగించడం జరుగుతుందని తెలిపారు. రూ. 2,53,966 అంచనా వ్యయంతో చేపట్టిన ఈ పనుల ద్వారా భూగర్భ జలాల పెంపుదలతో పాటు సాగునీటి అవసరాలకు గణనీయంగా ఉపయోగం కలుగుతుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పనుల్లో పాల్గొంటున్న వేజ్ సీకర్స్‌తో కలెక్టర్ ముచ్చటించారు. రోజుకు ఎంతమంది పనికి వస్తున్నారు, ఉదయం ఎప్పుడు పనులు ప్రారంభిస్తున్నారు, వేతనాలు సకాలంలో అందుతున్నాయా అనే విషయాలపై ఆరా తీశారు. ప్రస్తుతం 80 మంది కార్మికులు పనుల్లో పాల్గొంటున్నారని, ఉదయం 5.30 గంటలకే పనులు ప్రారంభిస్తున్నామని, ఏప్రిల్ 15 వరకు వేతనాలు జమయ్యాయని, రోజుకు రూ.300 నుండి రూ.307 వరకు వేతనం అందుతోందని వారు కలెక్టర్‌కు తెలిపారు. పనుల ప్రదేశంలో ఉన్న ముళ్ల పొదలను కూడా తొలగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎన్ఎంఎంఎస్ హాజరు విధానం గురించి డ్వామా పీడీ ఎ.రాము కలెక్టర్‌కు వివరించారు. ఉదయం 5.30 గంటలకు, తిరిగి ఉదయం 9.30 గంటలకు రెండు విడతల్లో హాజరు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం కలెక్టర్ కార్మికులకు మజ్జిగ పంపిణీ చేసి, పనుల నిర్వహణపై తగిన సూచనలు చేశారు. కార్యక్రమంలో డ్వామా పథక సంచాలకులు ఎ. రాము, నందిగామ ఆర్డీవో అనిల్ కుమార్, డీఎల్‌డీఓ లక్ష్మీకుమారి, ఎంపీడీవో డి. వెంకటేశ్వరావు, ఐ/సి ఎంఆర్వో మానస, ఇరిగేషన్ ఏఈ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఇళ్ల జాబితా, ఇళ్ల గణన

**పక్రియను పరిశీలించిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

విజయవాడ,మే16 : జన గణన - 2027 పక్రియకు సంబంధించి దశల వారీగా పక్రియ అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో జరుగుతోందని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సెన్సస్ జేడీ జి.ప్రసన్నకుమార్ అన్నారు. కలెక్టర్ లక్ష్మీశ, జేడీ ప్రసన్నకుమార్ శనివారం కంచికచర్లలో జరుగుతున్న ఇళ్ల జాబితా, ఇళ్ల గణన పక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటికి వచ్చే సిబ్బందికి సరైన, పూర్తి వివరాలను తప్పనిసరిగా అందించాలని విజ్ఞప్తి చేశారు. అత్యంత కచ్చితత్వంతో దోష రహితంగా డేటాను నమోదు చేయాలని, మార్గదర్శకాల ప్రకారం జనగణన నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. జనగణన అనేది దేశ ప్రగతి, ప్రణాళికా రూపకల్పనకు అత్యంత కీలకమైన పక్రియ అని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల అభివృద్ధి, విద్య, వైద్యం, ఉపాధి, గృహ నిర్మాణం వంటి రంగాల్లో భవిష్యత్ కార్యాచరణకు జనగణన గణాంకాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. సెన్సస్ జేడీ జి. ప్రసన్నకుమార్ మాట్లాడుతూ జనగణనలో ప్రతి సమాచారం విలువైనదని, ప్రజల సహకారంతోనే సమగ్ర గణాంకాలు సిద్ధమవుతాయని ఫీల్డ్ స్థాయిలో సిబ్బంది నిబద్ధతతో పనిచేసి నాణ్యమైన డేటా సేకరణకు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. కార్యక్రమంలో వీఎంసీ సెన్సస్ ఇంచార్జ్ వెంకటరమణ, రూరల్ ఇన్‌ఛార్జ్ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# పచ్చని పరిశ్రమలకు చేయూతనిద్దాం..

**గ్రీన్ ఆంతప్రెన్యూర్‌షిప్‌ను ప్రోత్సహిద్దాం**

**ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి కృషిచేద్దాం**

**స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



విజయవాడ,మే16 : పర్యావరణ పరిరక్షణతో పాటు ఉపాధి అవకాశాల సృష్టికి దోహదపడే గ్రీన్ ఆంతప్రెన్యూర్‌షిప్‌ను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని, ఈ దిశగా ఔత్సాహికులను చేయిపట్టి నడిపించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. శనివారం కంచికచెర్ల మండలం, పరిటాల గ్రామ చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రం (ఎస్‌డబ్ల్యూపీసీ) వద్ద పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొని ప్రాంగణంలో మొక్కలు నాటారు. అంగన్వాడీ, వైద్య ఆరోగ్యం, ఎ÷-లాస్టిక్ ప్రత్యామ్నాయాలు, వర్మీ కంపోస్టు తదితర స్టాళ్లను సందర్శించారు. కార్యక్రమానికి హాజరైన వారితో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. తడిచెత్త, పొడి చెత్తను వేరుచేసి ఇస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న మహిళలను సత్కరించారు. అదేవిధంగా గ్రీన్ అంబాసిడర్లకు నిత్యావసర సరుకులు అందజేశారు. ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్‌కు చేరిన ఎ÷-లాస్టిక్‌ను స్వచ్ఛ రథానికి అందజేయగా బదులుగా పుస్తకాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఎ÷-లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి తీవ్రమైన నష్టం కలుగుతోందని.. భూమి, నీరు, గాలి కాలుష్యానికి ఇది ప్రధాన కారణంగా మారుతోందని పేర్కొన్నారు. ఎ÷-లాస్టిక్‌కు బదులుగా పర్యావరణహిత ఉత్పత్తులను వినియోగించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. సింగిల్ యూజ్ ఎ÷-లాస్టిక్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించవద్దని కోరారు. అదేవిధంగా స్వయం ఉపాధి దిశగా యువత గ్రీన్ పరిశ్రమలపై దృష్టి సారించాలని, పేపర్ బ్యాగులు, జ్యూట్ ఉత్పత్తులు, సహజ సిద్ధ పదార్థాలతో తయారయ్యే వస్తువులకు ప్రోత్సాహం పెరుగుతోందని తెలిపారు. రీసైక్లింగ్, కంపోస్టింగ్, అప్ సైక్లింగ్, రిపైర్ అండ్ రీయూజ్ వ్యాపారాలపై దృష్టిసారించేలా ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. ఇలాంటి పరిశ్రమలు పర్యావరణాన్ని కాపాడటమే కాకుండా ఆర్థికాభివృద్ధికి కూడా తోడ్పడతాయని అన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రజలు, వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేసినప్పుడే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో డీపీవో పి.లావణ్యకుమారి, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, స్థానిక అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఇంధన పొదుపుపై ప్రత్యేక దృష్టి

**20 లక్షల సూర్యఘర్ కనెక్షన్లు లక్ష్యం**

**సౌరవిద్యుత్ ఏర్పాటులో ప్రోత్సాహం**

**ప్రధాని, ముఖ్యమంత్రి సూచనల అమలుకు కృషి**

**విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడి**

అమరావతి : ఇంధన పొదుపు చర్యలను పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నట్లు ఏపీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ప్రభుత్వ ఆఫీసులు, పాఠశాలల్లో సోలార్ విద్యుత్ ఏర్పాటు చేస్తామన్నారు. సోలార్ ద్వారా వంట చేసుకునే విధానాలు ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. విద్యుత్ సంస్కరణలు అందిపుచ్చుకునే తొలి రాష్ట్రం మనదేనని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో ఇంధన పొదుపు అనేది కీలకం కానుందన్నారు. దేశంలో కోటి సూర్యఘర్ కనెక్షన్లు ఉండాలని ప్రధాని చెప్పారని తెలిపారు. ఒక్క ఏపీలోనే 20 లక్షల కనెక్షన్లు లక్ష్యంగా పని చేస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ఇంధన పొదుపు మీద ప్రత్యేకమైన దృష్టి సారించినట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఖర్చులు తగ్గించుకోవాలని, పగటిపూట మన ఇంటిపైనే సౌరశక్తి ద్వారా విద్యుత్‌ను తయారుచేసుకుని వినియోగించుకోవాలని సీఎం చెప్పారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 6 లక్షల కనెక్షన్లు, ఒక్కో ఇంటిపైన 2 కిలోవాట్లు ఉచితంగా పేదలకు ఇవ్వాలని చాలా పెద్ద ఎత్తున సూర్యఘర్ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఇంధన పొదుపు అనేది చాలా ముఖ్యమైన అంశంగా ముఖ్యమంత్రి ముందుకువెళ్తున్నారని మంత్రి అన్నారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ లాంటి శిలాజ ఇంధనాలను భారతదేశం నిత్యం బయటి దేశాల నుంచి దిగుమతి చేసుకోవలసిన పరిస్థితి ఉందని మంత్రి తెలిపారు. సౌరశక్తి, గాలి ద్వారా ఇలా ప్రత్యమ్నాయ పద్ధతుల నుంచి విద్యుత్ ఉత్పత్తి చేయాలని సీఎం చెప్పారన్నారు. ప్రతి ఇంటిపై 2 కిలోవాట్లకు రూ.60 వేలు, 3 కిలోవాట్లకు రూ.78 వేలు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తోందన్నారు. అదనంగా ఇంకో రూ.20 వేలు కలిపి ఇవ్వాలని ముఖ్యమంత్రి తెలిపారన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 2 కిలోవాట్లకు మొత్తం రూ.1.25 లక్షల సబ్సిడీని ప్రభుత్వమే ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో ఇంధన పొదుపు చాలా ముఖ్యమన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ఆస్పత్రులపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి దాని ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసి.. ప్రజలపై భారం పడకుండా ఉండేలా ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి తెలిపారు. గడిచిన రెండు సంవత్సరాల నుంచి విద్యుత్ బిల్లులు పెంచకుండా ఎటువంటి ఖర్చులు ఉన్నా ప్రభుత్వమే భరించిందని చెప్పుకొచ్చారు. గతంలో ఉన్న 5 వేల కోట్ల భారాన్ని ప్రజలపై పడకుండా ప్రభుత్వమే భరించేలా సీఎం చొరవ చూపారన్నారు. విద్యుత్ ఉత్పత్తి పెంచి, ప్రజలపై భారం పడకుండా నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అందులో భాగంగానే తమ ప్రొటోకాల్ వాహనాలను తగ్గిస్తున్నామన్నారు. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి సూచనలను అందరం ఆచరించాలని మంత్రి సూచించారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రభుత్వం, ప్రజలు కలిసి పనిచేయాలన్నారు. గత ప్రభుత్వంలో ట్రూ అప్ ఛార్జీలు, విద్యుత్ సుంకమంటూ ప్రజలపై విపరీతంగా భారం వేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం మొదటగా 13 పైసలు తగ్గించిందని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో విద్యుత్ చార్జీలు తగ్గించాలని, ప్రజలపై భారం పడకుండా చేయాలని సీఎం లక్ష్యంగా పెట్టుకున్నారని తెలిపారు. గతంలో సీఎం తీసుకువచ్చిన సంస్కరణల వల్ల 24 గంటల నాణ్యమైన విద్యుత్ ఇవ్వగలిగిన స్థాయికి వచ్చామన్నారు. ఇప్పుడు సీఎం చంద్రబాబు సలహాలు, సూచనల మేరకు క్లీన్ ఎనర్జీ ఇచ్చే దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.

## నేడు బిజెపి డప్పుడు కళాకారుల ప్రదర్శన

**పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ వెల్లడి**

విజయవాడ,మే16 : దళితుల ఆత్మగౌరవ గుండె చప్పుడు పేరుతో బీజేపీ వినూత్న కార్యక్రమం చేపట్టిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. మే 17 ఆదివారం సాయంత్రం అంబేద్కర్ విగ్రహం సాక్షిగా డప్పు కళాకారులతో భారీ ప్రదర్శన ఉంటుందని తెలిపారు. డప్పు ద్వారా ఆధ్యాత్మిక, సంగీత, ప్రచార కార్యక్రమాలు జరుగుతాయన్నారు. డప్పు వాయిద్యానికే జీవితాలను అంకితం చేసిన వారు ఉన్నారని గుర్తుచేశారు. మేల్కొలిపే ఈ డప్పును ఓ దళితుడు మోగిస్తారని.. ఆ తరువాత ఇతర వాయిద్యాలు ప్రారంభమవుతాయని చెప్పారు. బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు పనతాల సురేశ్ ఆధ్వర్యంలో డప్పు కళాకారుల కోసం ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వారి బతుకుల్లో వెలుగులు ఇచ్చేలా వారి సంక్షేమం కోసం బీజేపీ కృషి చేస్తోందన్నారు. భారత రాజ్యాంగం ద్వారా అందరికీ సమాన ప్రాధాన్యం ఇచ్చిన అంబేద్కర్ నడయాడిన ప్రాంతాలను ప్రధాని మోదీ అభివృద్ధి చేశారని మాధవ్ చెప్పారు. విజయవాడలో అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని మాజీ సీఎం జగన్ ఏర్పాటు చేశారని అందరూ అనుకుంటారని.. అది నిజం కాదని స్పష్టం చేశారు. మోదీ ప్రభుత్వం రూ.430 కోట్లు కేటాయించి నిర్మాణం చేసిందని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలు ప్రజల్లోకి వెళ్లేలా రేపు(ఆదివారం) డప్పు కళాకారుల ప్రదర్శనలు ఉంటాయన్నారు. 'చదవండి.. సమీకరించండి.. పోరాడండి అని అంబేద్కర్ చెప్పారు. చదువు ద్వారా సమాజంలో గుర్తింపు ఉంటుందని చెప్పారు' అని గుర్తుచేశారు. రేపు పెద్ద ఎత్తున జరిగే ఈ ప్రదర్శనలో మంత్రి సత్యకుమార్, కూటమి నాయకులు పాల్గొంటారని మాధవ్ తెలిపారు. డప్పు కళాకారులకు చేయూతనివ్వాలని.. ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. అన్ని కులాల వారికి ఆలయాల్లో సమాన ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. దేవాలయ వ్యవస్థలో అన్నివర్గాల వారి పాత్ర ఉంటుందని తెలిపారు. డప్పు కళాకారులు ప్రతి ఉత్సవంలో కీలకంగా పని చేస్తారన్నారు. రేపు జరిగే భారీ ప్రదర్శన సరికొత్త చరిత్రకు నాంది పలుకుతుందని పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు.

## 20న రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ షాపులు బంద్

**ఆన్‌లైన్ మెడికల్ దందాకు వ్యతిరేకంగా నిర్ణయం**

విజయవాడ,మే16 : మే 20న రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ షాపులు బంద్ కానున్నాయి. కేంద్ర ప్రభుత్వం నిర్ణయానికి వ్యతిరేకంగా బందుకు డ్రగ్స్ కంట్రోల్ ఆఫీసర్స్ ఇండియా వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపునిచ్చింది.. కోవిడ్ సమయంలో వచ్చిన ఆదేశాలను అడ్డంగా పెట్టుకుని అక్రమ దందా జరుగుతుందని ఆరోపించింది. ఆన్‌లైన్ బిజినెస్ లో నకిలీ మందులతో పాటు ప్రమాదకరమైన మందులు సరఫరా అవుతున్నాయని అసోసియేషన్ పేర్కొన్నది.. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఆన్‌లైన్ సేవలకు ఫుల్ స్టాప్ పెట్టాలని అసోసియేషన్ డిమాండ్ చేస్తోంది. దీనివల్ల సామాన్య ప్రజలు మందులు కొనుగోలు చేయడంలో ఇబ్బందులు ఎదుర్కోవచ్చు. ఆన్‌లైన్‌లో మందులు విక్రయించే ఈ-ఫార్మసీ కంపెనీలకు వ్యతిరేకంగా ఈ సమ్మె జరుగుతోంది. సరైన పరీక్షలు చేయకుండానే ఆన్‌లైన్ ఎ÷-లాట్‌ఫామ్‌లలో మందులు అమ్ముతున్నారని, ఇది రోగుల భద్రతకు పెద్ద ముప్పుగా పరిణమించవచ్చని ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ చెబుతోంది. అనేక ఈ-ఫార్మసీ వెబ్‌సైట్లు సరైన వైద్య ధృవీకరణ లేకుండా మందులను పంపిణీ చేస్తున్నాయని ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ ఆరోపిస్తున్నాయి. పాత ప్రిస్క్రిప్షన్‌లను తరచుగా తిరిగి వాడుతున్నారు, ఇప్పుడు, ఏఐ సాంకేతికతతో, మందులను కొనుగోలు చేయడానికి నకిలీ ప్రిస్క్రిప్షన్‌లను సృష్టించవచ్చు. ఇది యాంటీబయాటిక్‌ల దుర్వినియోగం, వ్యసనపరులైన మందుల దుర్వినియోగంలో వేగవంతమైన పెరుగుదలకు దారితీయవచ్చు, ఇది భవిష్యత్తులో తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు కారణం కావచ్చు. అంతేకాకుండా, ఆన్‌లైన్ ఎ÷-లాట్‌ఫారమ్‌లలో మందులను భారీ తగ్గింపులకు అమ్మడం చిన్న దుకాణదారుల వ్యాపారాలను తీవ్రంగా దెబ్బతీస్తోంది. స్థానిక వైద్య దుకాణాలపై ప్రజలు ఆధారపడే గ్రామాలు, చిన్న పట్టణాలలో ఈ సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే, అనేక చిన్న మందుల దుకాణాలు మూతపడవచ్చని, దీనివల్ల మందుల లభ్యతపై ప్రభావం పడుతుందని ఏఐఓసీడీ పేర్కొంది.

## తమిళనాడు సిఎం, మంత్రులకు శాఖల కేటాయింపు

**విజయ్ వద్దే హోం, పోలీస్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్**

**సెంగొట్టియన్‌కు ఆర్థిక శాఖ కేటాయింపు**

చెన్నై,మే16 : ముఖ్యమంత్రి విజయ్ సిఫార్సు మేరకు మంత్రులకు శాఖలను కేటాయిస్తూ లోక్ భవన్ శనివారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ముఖ్యమంత్రి విజయ్ తన వద్ద హోం, పోలీస్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, మహిళా సంక్షేమం, యువజన సంక్షేమం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ వాటర్ సప్లై శాఖలను ఉంచుకున్నారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, పేదరిక నిర్మూలన, నీటిపారుదల ప్రాజెక్టుల శాఖలను ఎన్.ఆనంద్‌కు అప్పగించారు. పబ్లిక్ వర్క్స్, హైవేస్, మైనర్ పోర్ట్స్, క్రీడల అభివృద్ధి శాఖలను ఆదవ్ అర్జునకు కేటాయించారు. ఆరోగ్యం, మెడికల్ ఎడ్యుకేషన్, ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖలను డాక్టర్ కె.జి.అరుణ్ రాజ్‌కు అప్పగించారు. ఫైనాన్స్, పెన్షన్స్ శాఖల బాధ్యతలను కె.ఎ.సెంగొట్టయ్యన్‌కు అప్పగించగా.. ఫుడ్ అండ్ సివిల్ సప్లైస్, కన్స్యూమర్ ప్రొటెక్షన్, ప్రైస్ కంట్రోల్ శాఖలను పి.వెంకటరమణన్‌కు కేటాయించారు. విద్యుత్, న్యాయ, జైళ్లు, అవినీతి నిరోధక శాఖలను ఆర్.నిర్మల్ కుమార్‌కి కేటాయించారు. స్కూల్ ఎడ్యుకేషన్, తమిళ అభివృద్ధి, సమాచార ప్రచార శాఖ, కల్చర్, ఫిల్మ్ టెక్నాలజీ శాఖలను రాజ్ మోహన్‌కు అప్పగించారు. మైన్స్ అండ్ మినరల్స్ శాఖను డాక్టర్ టి.కె.ప్రభుకు కేటాయించగా.. ఇండస్ట్రీస్, ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ శాఖల బాధ్యతలను సెల్వి ఎస్.కీర్తనకు అప్పగించారు. ఆయా శాఖలను మంత్రులకు కేటాయిస్తూ లోక్ భవన్ ప్రకటన విడుదల చేసింది. తమిళగ వెట్రి కళగం అధినేత జోసెఫ్ విజయ్ తమిళనాడు ముఖ్యమంత్రిగా మే 10న ప్రమాణ స్వీకారం చేశారు. చెన్నై జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో విజయ్‌తో పాటు మరో తొమ్మిది మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. ఎన్.ఆనంద్, ఆదవ్ అర్జున, అరుణ్ రాజ్, సెంగొట్టయ్యన్, బి.వెంకటరమణన్, నిర్మల్ కుమార్, రాజ్ మోహన్, డాక్టర్ టి.కె.ప్రభు, ఎస్.కీర్తనలకు మంత్రివర్గంలో చోటు కల్పించారు.

## మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు

బ్యాంక్‌పై కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. తప్పుడు ఆరోపణలు వస్తే వెంటనే వెరిఫై చేసి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అప్పుడు ఆరోపణలతో సంస్థ ప్రతిష్ఠ దెబ్బతినకూడదని మంత్రి వివరించారు. మహిళల అభివృద్ధే సమాజ అభివృద్ధికి పునాది అని చెప్పారు. చిన్న వ్యాపారాలు, గృహాధారిత ఉపాధికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిందిం. ఆదివాసీ మహిళల ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తున్నాం. స్త్రీనిధి మహిళల కోసం మహిళల ఆధ్వర్యంలో నడిచే సంస్థ. స్త్రీనిధిని కాపాడుకోవాలి. ఉద్యోగ అనుకూల ప్రభుత్వం మా ప్రభుత్వం. స్త్రీ నిధి ఏర్పాటులో, దాన్ని విజయవంతం చేయడంలో కృషిచేసిన విద్యాసాగర్ రెడ్డికి అభినందనలు. నూతన నాయకత్వంలో ఈ సంస్థ మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నానని మంత్రి సీతక్క వెల్లడించారు.

## పొదుపు చర్యల్లో భాగమే మహానాడు మార్పు

**ప్రధాని పిలుపుతో సిఎం చంద్రబాబు నిర్ణయం**

**మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి**

మచిలీపట్నం,మే16 : పొదుపు చర్యలు పాటించాలంటూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపుతో టీడీపీ మహానాడు కార్యక్రమాన్ని ఆన్‌లైన్ ద్వారా నిర్వహించాలని పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. నెల్లూరులో జరగాల్సిన మహానాడు కార్యక్రమాన్ని మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. పొలిట్‌బ్యూరో సభ్యులు, తదితర ముఖ్య నాయకుల సమక్షంలో ఈ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాలలో క్లస్టర్స్ వారీగా స్క్రీన్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మహానాడు ఉద్దేశాలు, నిర్ణయాలను పార్టీ నాయకులు, కార్యకర్తలకు తెలియచేస్తామన్నారు. యుద్ధ ప్రభావం వల్ల దేశవ్యాప్తంగా నెలకొన్న విపత్కర పరిస్థితుల నేపథ్యంలో పార్టీ ఈ నిర్ణయం తీసుకుందన్నారు. నిత్యావసర సరకులు అధిక రేట్లకు విక్రయిస్తే చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి అభద్రతా భావానికి గురికావాల్సిన అవసరం లేదన్నారు. దీన్ని కట్టడి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు. ఇందుకోసం సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా ఓ కమిటీని నియమించి నట్లు చెప్పారు.

ది క్రైమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక





## క్రమశిక్షణ కలిగిన నటుడు విజయ్: మాళవిక

కోలీవుడ్ అగ్ర కథానాయకుడు, తమిళనాడు సీఎం విజయ్‌పై నటి మాళవిక మోహనన్ ప్రశంసలు కురిపించారు. విజయ్‌తో కలిసి మాస్టర్ సినిమాలో నటించిన ఆమె ఆయనతో తనకున్న స్నేహం గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఆ షూటింగ్‌లోనే విజయ్‌ను తొలిసారి కలిసినట్లు చెప్పారు. మాస్టర్' సినిమా మొదటిరోజు షూటింగ్‌లోనే చాలా కష్టమైన సీన్ చేయాల్సి వచ్చింది. నా డైలాగ్స్ మీదే దృష్టిపెట్టాను. ఆయన మాత్రం ఎలాంటి కష్టమైన సీన్‌లో నటించాల్సి వచ్చినా చాలా ప్రశాంతంగా ఉంటారు. ప్రతి విషయాన్ని గమనిస్తూ పూర్తిగా పని పైనే ఫోకస్ చేస్తారు. చాలా సరదాగా ఉంటారు. ఎప్పుడు అవసరం వచ్చినా ఫోన్ చేయగలిగే స్వేచ్ఛ ఇచ్చారు. అంత పెద్ద స్టార్ అయినప్పటికీ అలా అందుబాటులో ఉండడం చాలా గొప్ప విషయం అని చెప్పారు. విజయ్ క్రమశిక్షణ తనపై ప్రభావం చూపిందని ఆమె అన్నారు. 'మోహన్‌లాల్, రజనీకాంత్, విజయ్ లాంటి సీనియర్ నటుల సినిమాల్లో పనిచేయడం వల్ల ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చు. ఉదయం 7 గంటలకు కాల్‌షీట్ ఉంటే 6:55కే సెట్స్‌లో ఉంటారు. అలాంటి వారి వల్ల నిర్మాతలకు డబ్బు వృథా కాదు అని తెలిపారు. 'మాస్టర్' సినిమాలో విజయ్‌తో కలిసి డ్యాన్స్ చేసే అవకాశం రాలేదని సరదాగా ఇప్పటికీ ఆయనతో చెబుతుంటానని మాళవిక నవ్వుతూ చెప్పారు.





## అనుపమ మరీచిక ట్రైలర్ విడుదల

టాలీవుడ్ యంగ్ హీరో విరాజ్ అశ్విన్, స్టార్ హీరోయిన్లు రెజీనా కాసాండ్రా, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'మరీచిక'. సతీష్ కాసెట్టి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా చిలకా ప్రొడక్షన్ బ్యానర్‌పై రాజీవ్ చిలకా, మేఘన చిలకా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సస్పెన్స్, లవ్ అండ్ ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా అధికారిక ట్రైలర్‌ను చిత్ర యూనిట్ తాజాగా విడుదల చేసింది. ఈ సినిమా ట్రైలర్ చూస్తుంటే.. సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. ఈ చిత్రానికి 'మ్యూజికల్ మాస్ట్రో' ఇళయరాజా సంగీతం అందించడం విశేషం. ఆయన అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ట్రైలర్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. అద్భుతమైన కథాంశంతో వస్తున్న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా మే 29న థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.




## మీ ఘటనలో మీడియా తప్పు లేదు : మంచు మనోజ్

మంచు ఫ్యామిలీలో జరుగుతున్న గొడవల నేపథ్యంలో సినీ నటుడు మంచు మోహన్ బాబు జర్నలిస్ట్‌పై దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ దాడి ఘటనలో జర్నలిస్ట్‌కు తీవ్రగాయాలు కాగా.. మోహన్ బాబు క్షమాపణలు చెప్పాలి అంటూ జర్నలిస్ట్ సంఘాలు అన్నీ ధర్నా చేయడం మొదలు పెట్టాయి. ఇప్పటికే ఈ ఘటనకు సంబంధించి మోహన్ బాబు క్షమాపణలు తెలుపగా.. తాజాగా ఈ విషయంపై నటుడు మంచు మనోజ్ స్పందించాడు. ఈ ఘటనలో మీడియా తప్పు లేదు. నిస్సహాయ స్థితిలో నేను మీడియాను లోపలికి తీసుకువెళ్లాను. మా ఇంట్లోకి నన్ను అనుమతించకపోవడంతోనే మీడియా ప్రతినిధులను వెంట బెట్టుకుని తీసుకువెళ్లా. లోపలికి వెళ్లిన అనంతరం తనపై దాడి జరిగింది. ఈ ఘటనలో అసలు మీడియా తప్పు లేదు అంటూ మనోజ్ చెప్పుకోచ్చాడు.




## పెద్ది షూటింగ్‌లో ఉండలేకపోయిన చిరంజీవి

ఆసక్తికర విషయాలు పంచుకున్న బుచ్చిబాబు సానా 'పెద్ది' సినిమా కోసం రామ్‌చరణ్ ఎంతో కష్టపడ్డారని దర్శకుడు బుచ్చిబాబు చెప్పారు. ఆయన దర్శకత్వంలో చరణ్ హీరోగా తెరకెక్కిన సినిమా 'పెద్ది'. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో దర్శకుడు కొన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. రామ్ చరణ్‌కు కథ చెప్పగానే ఓకే అన్నారు. ఆ తర్వాత ఒకసారి ఇంటికి వెళ్లినప్పుడు చిరంజీవి తనకు కూడా కథ చెప్పమని అడిగారు. ఆయనకు కథ చెప్పడం గొప్ప అనుభవం. చాలా ఆసక్తిగా వింటారు. పాత్రల్లో లీనమైపోతారు. 'పెద్ది' సెట్స్‌కు కూడా వచ్చారు. చరణ్ పడుతున్న కష్టాన్ని చూసి గంటన్నర కంటే ఎక్కువసేపు ఉండలేకపోయారు. ఆయన వచ్చినప్పుడు కుస్తీ పోటీ సీన్ షూటింగ్ జరుగుతోంది. ఎండలో అలా రామ్‌చరణ్ కష్టపడడం చూడలేక అక్కడినుంచి వెళ్లిపోయారు. 'తండ్రి ఎంత కష్టమైనా పడతాడు కానీ, కొడుకు కష్టాన్ని మాత్రం చూడలేడు కదా..' అనిపించింది. మనం ఎంత కష్టపడితే దానికి తగిన ఫలితం వస్తుంది అని చిరంజీవి చెప్పారు. మీ శ్రమకు తగిన ఫలితాన్ని ఆడియన్స్ ఇస్తారని ప్రోత్సహించారు' అని తెలిపారు. పెద్ది'లో పాటలు కూడా హైలైట్‌గా నిలుస్తాయి. ఏఆర్ రెహమాన్‌తో వర్క్ చేయడం గొప్ప అనుభూతి.



## అగ్రతారల మూవీకి త్రిష దూరం

### కమల్, రజనీ సినిమాను తిరస్కరించినట్లు వార్తలు

వరుస సినిమాలతో సందడి చేస్తున్నారు నటి త్రిష. ఇప్పుడు ఆమెకు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అగ్ర కథానాయకులు కమల్ హాసన్ – రజనీకాంత్ కలిసి నటిస్తోన్న చిత్రంలో ఆమెను ఎంపిక చేసినట్లు గతంలో వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో రానున్న ఈ చిత్రం కోసం ఆమె భారీగా పారితోషికం తీసుకోనున్నట్లు కూడా ఎన్నో వార్తలు చక్కర్లు కొట్టాయి. అయితే, తమిళనాడు ఎన్నికల ఫలితాల అనంతరం త్రిష సినిమాల ఎంపికల్లోనూ ఎన్నో విషయాలు ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అందులోభాగంగానే ఈ సినిమా కోసం ఏకంగా రూ.12 కోట్లు ఆఫర్ చేసినప్పటికీ ఇందులో నటించేందుకు ఆమె సుముఖత చూపించడం లేదని ఆంగ్ల మీడియాలో కథనాలు వస్తున్నాయి. కమల్ హాసన్ – రజనీకాంత్ 46 ఏళ్ల తర్వాత కలిసి నటిస్తుండడంతో ఈ ప్రాజెక్ట్‌పై అందరిలో ఆసక్తి నెలకొంది. వీరి స్థాయికి తగినట్లే అగ్రకథానాయికను ఎంపిక చేయాలని టీమ్ త్రిషను తీసుకోనుందని గతంలో వార్తలు వచ్చాయి. భారీ పారితోషికం ఆఫర్ చేసినప్పటికీ ఆమె దీన్ని రిజెక్ట్ చేయడం వెనక బలమైన కారణం ఉందని టాక్. ఈ సినిమాను ఉదయనిధి స్టాలిన్‌కు చెందిన రెడ్‌జెయింట్ నిర్మాణసంస్థ తెరకెక్కించడంతో ఆమె తిరస్కరించినట్లు ఆంగ్ల మీడియా పేర్కొంది. అసలు త్రిష ఈ ప్రాజెక్ట్‌లో నటిస్తున్నారా లేదా అనే దానిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఇక తాజాగా 'వీరభద్రుడు'లో లాయర్ ప్రీతిగా మెప్పించారు త్రిష. ప్రస్తుతం చిరంజీవికి జోడీగా 'విశ్వంభర'లో నటిస్తున్నారు. వశిష్ఠ దర్శకత్వంలో సోషియో ఫాంటసీ ఫిల్మ్‌గా రూపొందుతోంది.

## విదాకులు వచ్చే వరకు నటించను

### తనపై ట్రోల్స్ రావడంపై కన్నీటి పర్యంత అయిన జయం రవి

తాను ఎన్నో రోజులుగా సహనంతో ఉంటున్నానని.. వ్యక్తిగత విషయాల ఎక్కడా మాట్లాడలేదని నటుడు జయం రవి అన్నారు. ఇప్పుడు మాట్లాడాల్సిన సమయం వచ్చిందన్నారు. తాజా పరిణామాలపై ఆయన మీడియా ముందు మాట్లాడుతూ…తన పిల్లలకు కూడా తనని దూరం చేశారని కన్నీరు పెట్టుకున్నారు. ఇంతకాలం నా వ్యక్తిగత జీవితాన్ని మీతో పంచుకోనందుకు క్షమించండి. విడాకులు వచ్చే వరకూ నా సినిమాలు ఏవీ విడుదల కావు. అప్పటి వరకూ నేను కూడా నటించలేను. నాకు జరిగిన అవమానాలు ఇక భరించడం నా వల్ల కాదు. నన్ను ఇబ్బంది పెట్టాలని చూసేవారు ఆపేవరకూ నేను నటించలేను. ఆఫీసులోనే ఉంటాను. రండి.. ఎంతగా ఇబ్బందిపెడతారో పెట్టండి. ఇకపై నేను మౌనంగా ఉండాలని అనుకోవడం లేదు అంటూ ఎమోషన్ అయ్యారు. నాకు విడాకులు వస్తాయా.. రావా అనేది పక్కన పెడితే నాపై జరుగుతోన్న ట్రోలింగ్ నన్ను బాధిస్తోంది. నా కెరీర్‌లో 95 శాతం చిత్రాలు హిట్. ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చా. మహిళల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేశా. అలాంటి నాపై ఎన్ని నిందలు వేస్తున్నారు. నా పిల్లలకు మంచి భవిష్యత్తు ఉండాలని నేను లక్షలు పెట్టివాళ్లను చదివించాను. వాళ్లపై నాకున్న ప్రేమ గురించి ఎవరికీ ఏమీ తెలియదు. నాకు ప్రేమలేదని రాసేస్తున్నారు. అవి ఎంత బాధిస్తోయో మీకేం తెలుసు అని బాధపడ్డారు. కేవలం ట్రోలింగ్ కారణంగానే తన స్నేహితురాలు కెనీషాను కోల్పోయానని అన్నారు. ఆమె ఎన్నో వేధింపులు ఎదుర్కొందన్నారు. ఇక తన వ్యక్తిగత జీవితంలో అడ్డంకులు అన్నీ తొలగిపోయిన తర్వాత కచ్చితంగా నటిస్తానని రవిమోహన్ చెప్పారు.




Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor,
MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published
at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell :
7989575563, Mail:thecrimenews123@gmail.com

స్పోర్ట్స్

# చెన్నై ప్లేఆఫ్స్ ఆశలకు గట్టి దెబ్బ!

ఐపీఎల్ 2026 సీజన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ ప్లేఆఫ్స్ ఆశలకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. శుక్రవారం లక్నో వేదికగా జరిగిన మ్యాచ్‌లో రుతురాజ్ గైక్వాడ్ సారథ్యంలోని సీఎస్కే జట్టు లక్నో సూపర్ జెయింట్స్ చేతిలో 7 వికెట్ల తేడాతో ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఈ ఓటమితో చెన్నై పాయింట్ల పట్టికలో ఆరో స్థానానికి పడిపోయింది. ప్రస్తుతం చెన్నై ఖాతాలో 12 పాయింట్లు ఉన్నాయి. రాజస్థాన్ రాయల్స్ కూడా సమాన పాయింట్లతో ఉన్నప్పటికీ, నెట్ రన్ రేట్ తక్కువగా ఉండటం వల్ల చెన్నై ఒక స్థానాన్ని కోల్పోవాల్సి వచ్చింది. లక్నో చేతిలో ఊహించని రీతిలో ఓడిపోవడం చెన్నై ఫ్యాన్స్‌ను తీవ్ర నిరాశకు గురిచేసింది. ఈ ఓటమి తర్వాత చెన్నై సూపర్ కింగ్స్ ముందున్న సమీకరణాలు చాలా కష్టంగా మారాయి. సీఎస్కే ఇంకా రెండు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఈ రెండు మ్యాచ్‌లలో వారు సన్‌రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్ జట్లతో తలపడనున్నారు. ఒకవేళ చెన్నై ఈ రెండు మ్యాచ్‌ల్లోనూ విజయం సాధిస్తే 14 మ్యాచ్‌లకు గానూ 16 పాయింట్లు సాధిస్తుంది. టాప్ 4 లో నిలిచి ప్లేఆఫ్స్ బెర్త్ ఖరారు చేసుకోవడానికి 16 పాయింట్లు సాధారణంగా సరిపోతాయి. అయితే ప్రస్తుతం టోర్నీలో ఐదు జట్లకు 16 లేదా అంతకంటే ఎక్కువ పాయింట్లు సాధించే అవకాశం ఉండటం వల్ల చెన్నైకి తీవ్రమైన పోటీ ఎదురవుతుంది. ఒకవేళ



రాబోయే రెండు మ్యాచ్‌ల్లో ఒక్కటి మాత్రమే గెలిస్తే చెన్నై 14 పాయింట్లతోనే ఆగిపోతుంది. ఆ పరిస్థితిలో ప్లేఆఫ్స్ చేరడం దాదాపు అసాధ్యం అవుతుంది. అప్పుడు మిగిలిన జట్ల మ్యాచ్ ఫలితాలు, నెట్ రన్ రేట్ పైనే పూర్తిగా ఆధారపడాల్సి ఉంటుంది. ఈ ఘోర పరాజయంపై చెన్నై కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ మ్యాచ్ అనంతరం స్పందించాడు. "ప్రస్తుతం మా ముందున్న మొదటి ఛాలెంజ్ చెన్నై చేరుకోవడం, ఎందుకంటే ఇది చాలా లాంగ్ ఫ్లైట్. ఆ తర్వాత మేము హోమ్ గ్రౌండ్ లో ప్రాక్టీస్ చేసి, ఏయే విభాగాల్లో ఇంప్రూవ్ అవ్వాలో వాటిపై ఫోకస్ పెడతాము. చెన్నై పిచ్ కండిషన్స్ కు త్వరగా అలవాటు పడటం ముఖ్యం. మా ముందున్న లెక్కలు చాలా సింపుల్. ఇకపై మేము ఆడే ప్రతి మ్యాచ్‌ను ఖచ్చితంగా గెలవాలి. ఇందులో ఎలాంటి కన్ఫ్యూజన్ లేదు, అంతా చాలా స్పష్టంగా ఉంది. ఆందోళన చెందాల్సిన పని లేదు, మాకు ఒక మంచి రోజు కలిసి వస్తే చాలు. ఎవరైతే ఫామ్ లో ఉంటారో వారు మ్యాచ్‌ను గెలిపించేలా ఆడాలి. రాబోయే మ్యాచ్‌ల్లో ఖచ్చితంగా పుంజుకుంటామనే నమ్మకం ఉంది" అని రుతురాజ్ ధీమా వ్యక్తం చేశాడు. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన చెన్నై సూపర్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 187 పరుగులు చేసింది. చెన్నై బ్యాటర్ కార్తీక్ శర్మ అదిరిపోయే హాఫ్ సెంచరీతో రాణించి జట్టుకు గౌరవప్రదమైన స్కోరు అందించాడు. లక్నో బౌలర్ ఆకాష్ సింగ్ తన పాత జట్టుపై అద్భుతంగా బౌలింగ్ చేసి 3 వికెట్లు పడగొట్టాడు. ఆ తర్వాత 188 పరుగుల టార్గెట్ తో బరిలోకి దిగిన లక్నో సూపర్ జెయింట్స్ బ్యాటర్లు చెన్నై బౌలర్లపై విరుచుకుపడ్డారు. ముఖ్యంగా మిషెల్ మార్ష్ కేవలం 38 బంతుల్లోనే 90 పరుగులు చేసి విధ్వంసం సృష్టించాడు. అతడికి తోడుగా జోష్ ఇంగ్లిస్ 36 పరుగులతో రాణించడంతో లక్నో మరో మూడు ఓవర్లు మిగిలి ఉండగానే టార్గెట్ ఛేజ్ చేసింది. నిజానికి లక్నో ఈ మ్యాచ్‌కు ముందే ప్లేఆఫ్స్ రేసు నుండి అధికారికంగా ఎలిమినేట్ అయిపోయింది, కానీ చెన్నైని ఓడించి వారి అవకాశాలను దెబ్బతీసింది.

## కెనడా క్రికెట్ బోర్డుకు ఐసీసీ ఊహించని షాక్

కెనడా క్రికెట్ బోర్డుకు ఐసీసీ ఊహించని షాక్ ఇచ్చింది. ఆ దేశ క్రికెట్ బోర్డులో చోటుచేసకున్న పరిపాలనా లోపాలు, అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఐసీసీ కఠిన నిర్ణయం తీసుకుంది. క్రికెట్ కెనడాకు అందాల్సిన నిధులను రాబోయే 6 నెలల పాటు నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గత కొంతకాలంగా కెనడా క్రికెట్ పాలనలో జరుగుతున్న అంతర్గత వివాదాలు, ఐసీసీ నిబంధనల ఉల్లంఘనలపై జరిపిన విచారణల అనంతరం ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతానికి ఈ నిర్ణయం వల్ల కెనడా క్రికెట్ మ్యాచ్ లపై తక్షణ ప్రభావం పడకపోయినప్పటికీ.. ఆర్థికంగా ఆ బోర్డు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదం ఉంది.కెనడా క్రికెట్ బోర్డు పూర్తిగా ఐసీసీ ఇచ్చే నిధులపైనే ఆధారపడి నడుస్తోంది. కెనడా క్రికెట్ బోర్డు వార్షికాదాయంలో దాదాపు 63 శాతం వాటా నేరుగా ఐసీసీ ఫండింగ్ ద్వారానే వస్తుంది. 2024 ఆర్థిక సంవత్సర లెక్కల ప్రకారం బోర్డు మొత్తం రాబడి సుమారు 5.7 మిలియన్ కెనడియన్ డాలర్లు (దాదాపు రూ. 40 కోట్లు) కాగా.. అందులో ఐసీసీ నుంచే ఏకంగా 3.6 మిలియన్ కెనడియన్ డాలర్లు వచ్చాయి. ఇప్పుడు ఈ నిధులన్నీ ఆరు నెలల పాటు ఆగిపోనుండటంతో బోర్డు నిర్వహణ కెనడాకు అత్యంత భారంగా మారనుంది.నిధుల నిలిపివేతకు గల ఖచ్చితమైన కారణాలను ఐసీసీ అధికారికంగా ప్రకటించనప్పటికీ.. కెనడాకు చెందిన 'ద ఫిఫ్త్ ఎస్టేట్' అనే ఇన్వెస్టిగేటివ్ ప్రోగ్రామ్ బయటపెట్టిన నిజాలు దీనికి కారణమని తెలుస్తోంది. బోర్డులో ఆర్థిక అవకతవకలు, ఐసీసీ పాలసీల ఉల్లంఘనలపై ఈ ప్రోగ్రామ్ ఒక డాక్యుమెంటరీని విడుదల చేసింది. అంతేకాకుండా గత టీ20 ప్రపంచకప్‌లో న్యూజిలాండ్‌తో కెనడా ఆడిన మ్యాచ్‌పై ఐసీసీ యాంటీ కరప్షన్ యూనిట్ (ూజఖ) ప్రస్తుతం దర్యాప్తు చేస్తోంది. మరోవైపు, కెనడా మాజీ కోచ్ ఖుర్రం చౌహాన్ మాట్లాడిన ఒక ఆడియో లీక్ అవ్వడం కూడా బోర్డును మరింత ఇరకాటంలో పడేసింది. జాతీయ జట్టు సెలక్షన్‌లో కొందరు నిర్దిష్ట ఆటగాళ్లనే ఎంపిక చేయాలంటూ బోర్డు సీనియర్ అధికారులు తనపై ఒత్తిడి తెచ్చారని, మ్యాచ్ ఫిక్సింగ్ ప్రయత్నాలు కూడా జరిగాయని ఆ ఆడియోలో ఆయన ఆరోపించడం సంచలనంగా మారింది. ఈ వివాదాలపై కెనడా క్రికెట్ మీడియా మేనేజర్ జిమ్మీ శర్మ స్పందిస్తూ.. ప్రస్తుత బోర్డుకు ఇవన్నీ గత పాలకులు చేసిన తప్పుల వల్ల వారసత్వంగా వచ్చాయని వెల్లడించారు. బోర్డులో ఉన్న పరిపాలనా లోపాలు, ఆర్థిక నియంత్రణ లోపాలను సరిదిద్దడానికి తాము పూర్తిగా కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ఐసీసీ గానీ, కెనడా క్రికెట్ బోర్డు గానీ ఈ సస్పెన్షన్‌పై ఇంకా పూర్తి స్థాయి అధికారిక ప్రకటనలు విడుదల చేయాల్సి ఉంది.



# మిచెల్ మార్ష్ విధ్వంసం

చెన్నై సూపర్ కింగ్స్? జోరుకు బ్రేక్ పడింది. హ్యాట్రిక్ విజయాలతో జోష్?మీదున్న ఆ జట్టుకు లఖ్?నవూ సూపర్ జెయింట్స్ తాజాగా షాకిచ్చింది. గత మ్యాచ్ ఓటమికి ప్రతీకారం తీర్చుకుంటూ, చెన్నై నిర్దేశించిన 188 పరుగుల టార్గెట్?ను లఖ్?నవూ 16.4 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి ఈజీగా ఛేదించేసింది. ఓపెనర్ మిచెల్ మార్ష్ (90 పరుగులు) ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. నికోలస్ పూరన్ (32) చెన్నై బౌలర్లలో ముకేశ్ చౌదరి, స్పెన్సర్ జాన్సన్ చెరో వికెట్ దక్కించుకున్నారు. తొలుత చెన్నై ఇన్నింగ్స్ పడుతూ లేస్తూ సాగింది. 20 ఓవర్లలో సీఎస్కే 5 వికెట్లకు 187 పరుగులు చేసింది. కార్తిక్ శర్మ (71 పరుగులు, 42 బంతుల్లో) సూపర్ హాఫ్ సెంచరీకి తోడు చివర్లో డివాల్డ్ బ్రెవిస్ (25 పరుగులు), శివమ్ దూబే (32 పరుగులు) మెరుపులు తోడయ్యాయి. దీంతో ఆ జట్టు స్కోర్ 180ం నమోదైంది. సంజు శాంసన్ (20), రుతురాజ్ (13), ఉర్విల్ పటేల్ (6) విఫలమయ్యారు. లఖ్?నవూ బౌలర్లలో మహారాజ్ సింగ్ 3, మహ్మద్ షమీ, షహబాజ్ అహ్మద్ చెరో 1 వికెట్ పడగొట్టారు.ఈ సీజన్?లో ఇప్పటికే ప్లేఆఫ్స్? రేసు నుంచి అధికారికంగా దూరమైన జట్లు ముంబయి ఇండియన్స్, లఖ్?నవూ సూపర్ జెయింట్స్. అయితే నిన్న ప్లేఆఫ్స్? రేసులో ముందుకేళ్లే అవకాశం ఉన్న పంజాబ్ జట్టును? ముంబయి మట్టికరిపించి ఆ జట్టు అవకాశాలను కొంతవరకు దెబ్బతీసింది. ఇప్పుడు తాజా మ్యాచ్?లో చెన్నైని చిత్తు చేసిన లఖ్?నవూ ఆ టీమ్ ఛాన్స్?లను కూడా సంక్లిష్టం చేసింది. ప్రస్తుతం 12 మ్యాచ్?ల్లో ఆరు విజయాలతో 12 పాయింట్లతో సీఎస్కే ఆరో స్థానానికి పడిపోయింది. దీంతో ప్లేఆఫ్స్?కు చేరాలంటే మిగిలిన రెండు మ్యాచ్?ల్లోనూ నెగ్గాల్సిన పరిస్థితి ఏర్పడింది. చెన్నై తమ తదుపరి మ్యాచ్?లు సన్?రైజర్స్, గుజరాత్?తో ఆడాల్సి ఉంది. అయితే సన్?రైజర్స్, గుజరాత్? కూడా ప్లే ఆఫ్స్? రేసులో ఉండడంతో ఈ మ్యాచ్?లు రసవత్తరంగా ఉండే ఛాన్స్ ఉంది. ఐపీఎల్ హిస్టరీలో లఖ్?నవూ సూపర్ జెయింట్స్ సక్సెస్?ఫుల్?గా ఛేజ్ చేసిన టాప్ 5 భారీ టార్గెట్ ఇదే. అయితే ఈ లిస్ట్?లో టాప్ 5లో మూడు చెన్నై పైనే సాధించింది. ఆ జట్టు ఐపీఎల్?లో ఛేదించిన అతిపెద్ద స్కోర్ 213. 2023 ఎడిషన్?లో ఆర్సీబీపై ఈ ఫీట్ నమోదైంది. ఈ మ్యాచ్?లో చెన్నై బౌలర్ అన్షుల్ కంబోజ్ 2.4 ఓవర్లలోనే వికెట్ లేకుండా 63 పరుగులు ఇచ్చాడు. చెన్నై తరఫున ఐపీఎల్?లో అత్యధిక పరుగులు ఇచ్చిన లిస్ట్?లో రెండో స్థానంలో అన్షుల్ నిలిచాడు. ఇందులో అతడు 8 సిక్స్?లు ఇచ్చాడు. గతేడాది ఆర్సీబీపై ఖలీల్ అహ్మద్ 3 ఓవర్లు బౌలింగ్ వికెట్ లేకుండా చేసి 65 పరుగులు ఇచ్చుకున్నాడు.

## టైటిల్ గెలవాలంటే ఆటగాళ్ళు రాణించాలి

### గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్

బ్యాటర్లతో మ్యాచ్‌లు గెలవచ్చని, టైటిల్ గెలవాలంటే మాత్రం బౌలర్లు రాణించాలని గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అన్నాడు. అదృష్టవశాత్తు ఈ సీజన్‌లో తమ బౌలర్లు అదరగొడుతున్నాడని తెలిపాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్)తో ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో గుజరాత్ టైటన్స్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది.ఈ సందర్భంగా మాట్లాడిన శుభ్‌మన్ గిల్ పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే బౌలింగ్ ఎంచుకున్నానని చెప్పాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. పిచ్‌పై తేమ ఉన్నట్లు కనిపిస్తుంది. నిన్న వర్షం పడటంతో పిచ్ కొంచెం జిగటగా ఉంది. సెకండ్ ఇన్నింగ్స్ సమయంలో పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా మారవచ్చు. మా బౌలర్ల అసాధారణ ప్రదర్శనతో వరుసగా ఐదు మ్యాచ్‌ల్లో గెలిచాం.మా బౌలర్లను మేం నమ్ముతున్నాం. బ్యాటర్లు మ్యాచ్‌లు గెలిపించవచ్చు. కానీ టైటిల్ గెలవాలంటే బౌలింగ్ విభాగం ఫామ్‌లో ఉండాలి.



## కోహ్లీ, ధోనీ సరసన సునీల్ నరైన్..

ధనాధన్ లీగ్‌లో భాగంగా ఈడెన్ గార్డెన్స్ వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్ నరైన్ కెరీర్‌లో ఒక మధుర జ్ఞాపకంగా మిగిలిపోనుంది. కోల్‌కతా నైట్ రైడర్స్ తరఫున అతడికి ఇది 200వ ఐపీఎల్ మ్యాచ్. లీగ్ చరిత్రలో ఒకే జట్టు తరఫున ఈ మైలురాయిని అందుకున్న నలుగురు అగ్రశ్రేణి ఆటగాళ్ల జాబితాలోకి నరైన్ చేరిపోయాడు. నిలకడకు, జట్టుపై ఉన్న విధేయతకు ప్రతీకగా నిలిచిన ఆటగాళ్లు మాత్రమే ఈ ఘనత సాధించారు.2008 తొలి సీజన్ నుంచి బెంగళూరు జట్టుతోనే ఉన్న విరాట్ కోహ్లీ ఈ జాబితాలో అగ్రస్థానంలో కొనసాగుతుండగా, ఆ తర్వాత ధోనీ, రోహిత్ శర్మ వంటి భారతీయ క్రికెట్ దిగ్గజాలు ఉన్నారు. ఇప్పుడు వీరి సరసన ఓ విదేశీ ఆటగాడిగా నరైన్ నిలవడం అతడి అంకితభావానికి నిదర్శనం. సునీల్ నరైన్ కేవలం మ్యాచ్‌లు ఆడటమే కాదు, కోల్‌కతా జట్టుకు ఎన్నో అద్భుత విజయాలను అందించాడు. ఐపీఎల్ కెరీర్ మొత్తంలో అతడు ఇప్పటివరకు 203 వికెట్లు పడగొట్టాడు. ఇందులో కేవలం 19 పరుగులిచ్చి 5 వికెట్లు తీయడం అతడి అత్యుత్తమ ప్రదర్శన. బ్యాటర్లను ఉక్కిరిబిక్కిరి చేస్తూ కేవలం 6.78 ఎకానమీతో బౌలింగ్ చేయడం నరైన్‌కే చెల్లింది. లోయర్ ఆర్డర్‌లో వచ్చి మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడే పించ్ హిట్టర్‌గానూ జట్టుకు ఎన్నో సేవలు అందించాడు. ప్రస్తుత సీజన్‌లోనూ నరైన్ తనదైన శైలిలో రాణిస్తున్నాడు. ఆడిన పది మ్యాచ్‌ల్లో 11 వికెట్లు తీసినప్పటికీ, అతడి ఎకానమీ రేటు 6.64గా ఉండటం గమనార్హం. పరుగులు వరదలా పారుతున్న ఈ లీగ్‌లో ఇంత తక్కువ ఎకానమీతో బౌలింగ్ చేయడం విశేషం. ముఖ్యంగా సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ జట్లతో జరిగిన మ్యాచ్‌లలో రెండేసి వికెట్లు తీసి ప్రత్యర్థి బ్యాటర్ల జోరుకు అడ్డుకట్ట వేశాడు. వ్యక్తిగతంగా సునీల్ నరైన్ అద్భుత మైలురాయిని అందుకున్నప్పటికీ, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు పరిస్థితి మాత్రం ప్రస్తుతం అంత ఆశాజనకంగా లేదు. ప్లేఆఫ్స్ రేసులో ఆ జట్టు ఉనికి ఇప్పుడు చెదిరిపోయే స్థితికి చేరింది. బెంగళూరుతో జరిగిన కీలక మ్యాచ్‌లో ఓడిపోవడంతో కేకేఆర్ అవకాశాలు క్లిష్టంగా మారాయి. సమీకరణాల ప్రకారం కోల్‌కతా జట్టు టోర్నీలో నిలవాలంటే ఇకపై ఆడబోయే మిగిలిన మూడు మ్యాచ్‌ల్లోనూ భారీ తేడాతో విజయం సాధించాలి. అంతటితో ఆగకుండా, మిగిలిన జట్ల గెలుపోటములు, నెట్ రన్ రేట్ వంటి ఎన్నో లెక్కలు కోల్‌కతాకు అనుకూలంగా రావాల్సి ఉంటుంది. మిగతా జట్లు మెరుగైన ఫామ్, రన్ రేట్‌తో దూసుకుపోతుండటంతో, ఈ సీజన్‌లో కోల్‌కతా ప్లేఆఫ్స్‌కు చేరడం దాదాపు అసాధ్యమనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. సమిష్టి ప్రదర్శన లేక జట్టు లీగ్ దశలోనే నిష్క్రమించే ప్రమాదంలో ఉన్నప్పటికీ, సునీల్ నరైన్ సాధించిన ఈ మైలురాయి మాత్రం కేకేఆర్ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినది. ఒకే జట్టును నమ్ముకుని, సుదీర్ఘ కాలం పాటు ఆ ఫ్రాంచైజీకి వెన్నుముకగా నిలవడం సామాన్యమైన విషయం కాదు. కోల్‌కతా అభిమానుల గుండెల్లో నరైన్ ఎప్పటికీ ఒక అజేయమైన 'మిస్టరీ కింగ్'గానే నిలిచిపోతాడు.

## ఐపీఎల్‌లో ట్రెండింగ్‌లో నోట్ సంబరాలు

మొన్న రఘు శర్మ, నిన్న ఉర్విల్ పటేల్. ఈ ఐపీఎల్?లో నోట్ సంబరాలు చేసుకొని ట్రెండింగ్?లో నిలిచిన క్రికెటర్లు వీళ్లు. తాజాగా లఖ్?నవూ సూపర్ జెయింట్స్ బౌలర్ ఆకాశ్ మహారాజ్ సింగ్ కూడా అదే ట్రెండ్ ఫాలో అవుతూ మైదానంలో అలాంటి సెలబ్రేషన్నే చేసుకొని వైరల్? అయ్యాడు. అయితే ఐపీఎల్?లో ఇలా చిటీ రాసుకొచ్చి కెమెరాకు చూపిస్తూ సెలబ్రేషన్స్ చేసుకోవడంపై సౌతాఫ్రికా మాజీ క్రికెటర్ డెల్ స్టెయిన్ స్పందించాడు. ఐపీఎల్?లో ఈ రకమైన సెలబ్రేషన్స్?కు కాలం చెల్లిందని అభిప్రాయపడ్డాడు.తాజాగా ఎకానా స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్?తో జరిగిన మ్యాచ్?లో లఖ్?నవూ సూపర్ జెయింట్స్ యువ ఆటగాడు ఆకాశ్ మహారాజ్ సింగ్ అదరగొట్టాడు. మూడు వికెట్లు తీసి చెన్నై టాపార్డర్?ను కుప్పకూల్చాడు. అతడు వరుసగా గైక్వాడ్, శాంసన్, ఉర్విల్ పటేల్?ను పెవిలియన్?కు చేర్చాడు. తొలుత 3.4 ఓవర్ వద్ద గైక్వాడ్?ను క్యాచౌట్ చేయగానే తన జేబులో నుంచి ఓ కాగితం చీటీని బయటకు తీసి కెమెరాకు చూపించాడు. ఇది వైరల్?గా మారింది.

# రిషబ్ పంత్‌కు బీసీసీఐ బిగ్ షాక్!

సీఎస్కేతో జరిగిన కీలక మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ అద్భుత విజయాన్ని సాధించింది. లక్నో జట్టు గెలిచినా ఆ జట్టు కెప్టెన్ రిషబ్ పంత్ కు బీసీసీఐ బిగ్ షాక్ ఇచ్చింది. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు గానూ పంత్‌పై బీసీసీఐ క్రమశిక్షణా చర్యలు తీసుకుంది. లక్నోలోని ఎకానా స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ రిషబ్ పంత్ కు రూ.12 లక్షల జరిమానా విధించింది. ఐపీఎల్ ప్రవర్తన నియమావలిలోని ఆర్టికల్ 2.22 ప్రకారం కనీస ఓవర్ రేట్ నిబంధనలను పాటించడంలో విఫలమైనందుకు రిషబ్ పంత్‌ను దోషిగా తేల్చారు. లక్నో సూపర్ జెయింట్స్ జట్టుకు ఈ సీజన్లో ఇది మొదటి తప్పిదం కావడంతో కేవలం కెప్టెన్‌కు మాత్రమే రూ. 12 లక్షల జరిమానాతో సరిపెట్టారు. ఒకవేళ ఇదే తప్పు మళ్లీ పునరావృతమైతే జరిమానా మొత్తం పెరగడంతో పాటు జట్టులోని మిగిలిన సభ్యులకు కూడా మ్యాచ్ ఫీజులో కోత పడే అవకాశం ఉంటుంది. ఈ సీజన్ ముగియడానికి మరో 15 రోజులు మాత్రమే ఉండటంతో మ్యాచ్‌ల తీవ్రత దృష్ట్యా బౌలింగ్ సమయాన్ని నియంత్రించడం కెప్టెన్లకు పెద్ద సవాలుగా మారింది.ఈ మ్యాచ్‌లో లక్నో జట్టు 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించడంపై కెప్టెన్ రిషబ్ పంత్ సంతోషం వ్యక్తం చేశాడు. మ్యాచ్ అనంతరం జరిగిన ప్రెజెంటేషన్‌లో రిషబ్ పంత్ మాట్లాడుతూ.. ఈ విజయం జట్టు నైతిక స్థైర్యాన్ని ఎంతగానో పెంచిందని అన్నాడు. ఈ సీజన్ ఎలా ముగిసినా సరే, లక్నో జట్టుగా గర్వపడేలా ఆడటమే తమ లక్ష్యమని స్పష్టం చేశాడు. అలాగే జట్టులోని ఆటగాళ్లందరికీ స్పష్టమైన బాధ్యతలు అప్పగించడం వల్లే ఈ విజయం సాధ్యమైందని,




తీవ్రమైన ఒత్తిడి ఉండే ఇలాంటి టోర్నమెంట్లలో వ్యూహాలను చాలా సరళంగా ఉంచుకోవడం ముఖ్యమని పంత్ పేర్కొన్నాడు. ఇదే క్రమంలో లక్నో పేసర్ ఆకాష్ సింగ్ ప్రదర్శనను రిషబ్ పంత్ ప్రత్యేకంగా అభినందించాడు. ఆకాష్ సింగ్ ప్లాన్స్ మార్చకుండా క్రమశిక్షణతో బౌలింగ్ చేశాడని, అతని కష్టానికి తగిన ప్రతిఫలం దక్కిందని కొనియాడాడు. అలాగే టాక్టికల్ నిర్ణయాల్లో భాగంగా ఇద్దరు విదేశీ ఆటగాళ్లను ఓపెనర్లుగా పంపి, నికోలస్ పూరన్‌ను వన్ డౌన్‌లో (నంబర్ 3) బ్యాటింగ్‌కు పంపాలనే వ్యూహం కూడా తమకు బాగా కలిసివచ్చిందని రిషభ్ పంత్ వివరించాడు.